# 6. అల్ అన్ఆమ్ (పశువులు) సూరా

## పరిచయం

ఇది మక్కాలో అవతరించిన సూరా. ఈ సూరాలో పశువుల గురించి వచ్చిన ప్రస్తావన ఆధారంగా ఈ సూరాకు ఈ పేరు పెట్టడం జరిగింది. ఈ సూరా ముఖ్యంగా రెండు విషయాలను నొక్కి చెబుతుంది. అవి : ధార్మిక విశ్వాసం (ఈమాన్), ఇస్లామీయ మౌలిక సూత్రాలు.

ఈ మౌలిక సూత్రాలు ఇస్లామీయ విశ్వాసాలకు పునాదుల వంటివి. దేవుని విశ్వ సామ్రాజ్యాధిపత్యం, దైవవచనాల అవతరణ, మరణానంతరం మళ్ళీ జీవించబడడం, తీర్పుదినాన శిక్షా బహుమానాలు మొదలైనవి ఇందులో ఉన్నాయి. ఈ సూరా అల్లాహ్‌కు ఉన్న శక్తిసామర్థ్యాలను, ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన సృష్టించే శక్తిని విశదీకరిస్తూ, దేవుని విశ్వసామ్రాజ్యాధిపత్యానికి రుజువులు చూపించింది. అల్లాహ్ భూమ్యాకాశాల సృష్టికర్తగా ఈ సూరా స్పష్టం చేసింది. మానవాళిని మట్టి నుంచి సృష్టించాడనీ, ఒకే ఒక్క ప్రాణి నుంచి మానవాళిని పుట్టించాడనీ, ఆయన అన్నీ తెలిసినవాడనీ, అన్నీ గ్రహించేవాడనీ, మనం రహస్యంగా ఉంచిన వాటిని, బహిర్గతం చేసినవాటిని, మనం చేసే ప్రతి పనిని అన్నింటినీ ఎరిగినవాడని, మనకు కనబడని అగోచర విషయాల తాళాలు ఆయన వద్దనే ఉన్నాయని (అంటే మన గ్రహణ శక్తి, ఇంద్రియ జ్ఞానానికి అతీతమైన విషయాలన్నీ తెలిసినవాడనీ), ఆయన మనలను రాత్రులలో మృతుల మాదిరిగా చేస్తాడనీ, విత్తనాన్ని, టెంకను చీల్చి మొలకెత్తేలా చేసేది ఆయనేనని, నిర్జీవ పదార్థం నుంచి జీవిని, జీవి నుంచి నిర్జీవ పదార్థాన్ని తీసేది ఆయనేననీ, రాత్రిని విశ్రాంతి సమయంగా చేసింది ఆయనేననీ, మానవాళి ప్రయోజనం కొరకు సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, నక్షత్రాలను సృష్టించింది ఆయనేననీ, పందిళ్ళ మీద పాకే, పాకని చెట్లతో సహా రకరకాల తోటలను, మన ప్రయోజనం కొరకు పశువులను సృష్టించింది ఆయనేనని ఈ సూరా అల్లాహ్ గురించి విశదీకరిస్తుంది.

అల్లాహ్ ఒక్కడే అనీ, యూదులు క్రైస్తవులు ఆపాదించిన విషయాలకు ఆయన అతీతుడని ఈ సూరా స్పష్టం చేసింది. అల్లాహ్ విషయంలో అబద్ధాలు కల్పించవద్దని ఇరువర్గాలనూ హెచ్చరించడం జరిగింది. వాళ్ళు తమ సంతానాన్ని గుర్తించినంత తేలిగ్గా దివ్య ఖుర్ఆన్ అల్లాహ్ వచనం అన్న విషయాన్ని గుర్తిస్తున్నారనీ, కాని ఆత్మ వినాశనానికి పాల్పడిన వాళ్ళు ఈ నిజాన్ని నమ్మలేకపోతున్నారని ఈ సూరా వ్యాఖ్యానించింది. క్రైస్తవులకు సంబంధించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, విశ్వాన్ని సృష్టించిన అల్లాహ్‌కు అసలు భార్యే లేనప్పుడు కొడుకు ఎలా ఉంటాడని ప్రశ్నించింది.

సృష్టి వెనుక ఉద్దేశ్యాలు, లక్ష్యాలను, భూమిపై మన ఉనికి ఉద్దేశ్య లక్ష్యాలను ఈ సూరా చివర్లో ప్రస్తావించింది. అల్లాహ్ దృష్టిలో మానవాళికి ప్రత్యేకమైన హోదా ఉందని ఈ సూరా తెలిపింది. భూమిపై మనిషి ఉత్తమమైన విధంగా వ్యవహరించాలని ఉద్బోధిస్తుంది.

# 6. అల్ అన్ఆమ్ సూరా

سُورَةُ الأَنعَامِ

అవతరణ : మక్కా ఆయతులు : 165

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

**1** ప్రశంసలు, పొగడ్తలన్నీ భూమ్యాకాశాలను పుట్టించిన అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తాయి. మరి ఆయనే చీకట్లనూ, వెలుగునూ తయారుచేశాడు.[1] అయినప్పటికీ అవిశ్వాసులు (ఇతరులను) తమ ప్రభువుకు సమానులుగా నిలబెడుతున్నారు.[2]

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِیْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَجَعَلَ الظُّلُمٰتِ وَالنُّوْرَ ثُمَّ الَّذِیْنَ كَفَرُوْا بِرَبِّهِمْ یَعْدِلُوْنَ ①

**2** ఆయనే మిమ్మల్ని మట్టితో చేశాడు.[3] ఆపైన ఒక గడువును నిర్ధారించాడు.[4] మరో నిర్ణీత గడువు మాత్రం అల్లాహ్

هُوَ الَّذِیْ خَلَقَكُمْ مِّنْ طِیْنٍ ثُمَّ قَضٰۤی اَجَلًا ؕ وَاَجَلٌ مُّسَمًّی

1. చీకట్లంటే రాత్రి చీకటి అనీ, వెలుగు అంటే పగటి వెలుతురు అనీ దీని భావం. అవిశ్వాసపు అంధకారం మరియు విశ్వాస జ్యోతి అని కూడా దీనికి మరో అర్థం కావచ్చు. వెలుగు అన్న పదానికి వ్యతిరేకంగా చీకట్లు అనే బహువచనం ఉపయోగించటం గమనార్హం. ఎందుకంటే మానవజీవితంలో కారుచీకట్లు కమ్ముకోవటానికి కారణాలెన్నో ఉంటాయి. కాని వెలుగు లేక జ్యోతి అనేది ఎన్ని విధాలుగా ఉన్నప్పటికీ మొత్తమ్మీద అది ఒకే సమగ్రపదంగా ఉంటుంది (ఫత్‌హుల్ ఖదీర్). విశ్వాసం లేక సన్మార్గం ఒక్కటే అయి ఉంటుంది గాని అనేకం కావు అన్న భావంలో కూడా యిక్కడ ఏకవచనం ప్రయోగించబడి ఉండవచ్చు.
2. అంటే నిజదైవానికి ఇతరులను భాగస్వాములుగా కల్పించి, బహుదైవారాధనకు పాల్పడుతున్నారన్నమాట!
3. అంటే మానవజాతికి మూలపురుషుడైన హజ్రత్ ఆదం (అలైహిస్సలాం)ను దేవుడు మట్టితో చేశాడు. మరో అర్థం ఇది: మీరు తినే ఆహారపదార్థాలన్నీ మట్టి నుంచే ఉత్పత్తి అవుతాయి. ఈ ఆహారం ద్వారానే మీలో వీర్యకణాలు తయారవుతాయి. ఆ వీర్యాన్ని మీరు గర్భాశయంలోకి స్ఖలిస్తారు. ఆ వీర్యకణమే మాతృగర్భంలో మానవ నిర్మాణ ప్రక్రియకు నాంది పలుకుతుంది. ఈ విధంగా మీ సృష్టిలో మట్టి ముఖ్యపాత్రను పోషిస్తుంది.
4. అంటే మరణ సమయాన్ని వ్రాసిపెట్టాడు.

عِندَهُۥ ۖ ثُمَّ أَنتُمْ تَمْتَرُونَ ②

వద్దనే ఉంది.[5] అయినా మీరు సంశయానికి లోనై ఉన్నారు![6]

وَهُوَ ٱللَّهُ فِى ٱلسَّمَٰوَٰتِ وَفِى ٱلْأَرْضِ ۖ يَعْلَمُ سِرَّكُمْ وَجَهْرَكُمْ
وَيَعْلَمُ مَا تَكْسِبُونَ ③

**3** ఆకాశాలలోనూ, భూమిలోనూ నిజదైవం ఆయనే. మీరు దాచిపెట్టేదీ, పైకి వ్యక్తపరచేదీ – అంతా ఆయనకు తెలుసు. మీరు చేసే పనులన్నీ ఆయనకు ఎరుకే.[7]

وَمَا تَأْتِيهِم مِّنْ ءَايَةٍ مِّنْ ءَايَٰتِ رَبِّهِمْ إِلَّا كَانُوا۟
عَنْهَا مُعْرِضِينَ ④

**4** వారి వద్దకు వారి ప్రభువు సూచనలలో నుంచి ఏ సూచన వచ్చినా దానిపట్ల వారు విముఖతే చూపుతున్నారు.

فَقَدْ كَذَّبُوا۟ بِٱلْحَقِّ لَمَّا جَآءَهُمْ ۖ فَسَوْفَ يَأْتِيهِمْ أَنۢبَٰٓؤُا۟ مَا كَانُوا۟
بِهِۦ يَسْتَهْزِءُونَ ⑤

**5** తమ వద్దకు వచ్చిన ఈ సత్య గ్రంథాన్ని కూడా వారు అసత్యమని త్రోసిపుచ్చారు. కాబట్టి దేని పట్ల వారు పరిహాసమాడే వారో దానికి సంబంధించిన వార్తలు వారికి త్వరలోనే అందుతాయి.[8]

---

5. అంటే పరలోక దినమని అర్థం. అది ఎప్పుడు సంభవిస్తుందన్నది అల్లాహ్‌కు మాత్రమే తెలుసు.

6. అంటే ప్రళయదినం నెలకొనే విషయంలో అవిశ్వాసులు, బహుదైవారాధకులు తీవ్రమైన సంశయానికి లోనయ్యారు. తాము మరణించి మట్టిలో కలసిపోయిన తరువాత తమను తిరిగి బ్రతికించటం ఎలా సాధ్యమవుతుంది? అన్నది వారి సందేహం. మిమ్మల్ని తొలిసారి ఎలా పుట్టించటం జరిగిందో మలిసారి కూడా అలాగే బ్రతికించటం జరుగుతుందని అల్లాహ్ సెలవిచ్చాడు (యాసీన్ సూరా).

7. అల్లాహ్ తన ఔన్నత్యానికి తగిన విధంగా 'అర్ష్' అనే పీఠంపై ఆసీనుడై ఉన్నప్పటికీ, ఆయన తన పరిజ్ఞానం రీత్యా అన్నిచోట్లా ఉంటాడు. ఏ విషయం కూడా ఆయన జ్ఞానపరిధిని దాటి లేదు. ఇదీ అహ్లె సున్నత్ వారి, అనగా సలఫ్‌ల విశ్వాసం. కాని పెడత్రోవ పట్టిన కొన్ని వర్గాలు ఈ ఆయతును అర్థం చేసుకోవటంలో పొరబడ్డాయి. అల్లాహ్ అర్ష్ అనే ఆసనాన్ని అధీష్టించి లేడనీ, ఆయన అన్నిచోట్లా ఉంటాడని వారు వాదించటమే గాక, తమ వాదనకు ఆధారంగా ఈ ఆయతును ఉదాహరిస్తారు. ఈ విశ్వాసమూ సరైనది కాదు, ఈ ఉపమానం కూడా సరైనది కాదు. దీని సరైన భావం ఇది : భూమ్యాకాశాలలో ఏ శక్తిమంతుడు అల్లాహ్‌గా పిలువబడుతున్నాడో,

**6** ఏమిటీ, మేము వీళ్ళకు పూర్వం ఎన్ని సముదాయాలను నాశనం చేశామో వీరు చూడలేదా? ప్రపంచంలో మీకు ప్రసాదించని బలిమిని మేము ఆ సముదాయాల వారికి ప్రసాదించాము. వారి కోసం మేము ధారాపాతంగా వర్షాన్ని కురిపించాము. వారి కోసం క్రింది నుంచి కాలువల్ని ప్రవహింపజేశాము. కాని వారి పాపాల మూలంగా మేము వారిని తుద ముట్టించాము.[9] వారి తరువాత ఇతర సముదాయాలను ప్రభవింప జేశాము.[10]

اَلَمْ يَرَوْا كَمْ اَهْلَكْنَا مِنْ قَبْلِهِمْ مِّنْ قَرْنٍ مَّكَّنّٰهُمْ فِى الْاَرْضِ
مَا لَمْ نُمَكِّنْ لَّكُمْ وَاَرْسَلْنَا السَّمَآءَ عَلَيْهِمْ مِّدْرَارًا ۠ وَّجَعَلْنَا
الْاَنْهٰرَ تَجْرِىْ مِنْ تَحْتِهِمْ فَاَهْلَكْنٰهُمْ بِذُنُوْبِهِمْ وَاَنْشَاْنَا
مِنْۢ بَعْدِهِمْ قَرْنًا اٰخَرِيْنَ ﴿٦﴾

భూమ్యాకాశాలలో ఎవరి రాజ్యాధికారం నడుస్తున్నదో, భూమ్యాకాశాలలో ఎవరు సిసలైన ఆరాధ్యుడుగా భావించబడుతున్నాడో ఆ అల్లాహ్ మీరు దాచిపెట్టినదాన్నీ, బహిర్గతం చేసే దాన్నీ–సర్వాన్నీ ఎరిగినవాడు (ఫత్హుల్ ఖదీర్). ఈ ఆయతుకు మరిన్ని వ్యాఖ్యానాలు కూడా ఉన్నాయి. తఫ్సీరె తబ్రీ, తఫ్సీరె ఇబ్నె కసీర్ లాంటి గ్రంథాలలో ఇవి వివరంగా పొందుపరచబడి ఉన్నాయి.

8. అంటే వారు చూపిన వైముఖ్యానికి, ధిక్కార వైఖరికి జరిగే శాస్తి ఏమిటో తొందరగానే వారికి తెలిసిపోతుంది. మేము ఈ సత్యగ్రంథాన్ని పరిహసించకుండా, ధిక్కరించకుండా ఉంటే బావుండేదికదా! అని వారు అప్పుడు లోలోపలే బాధపడతారు.

9. దుర్మార్గాల, దురాగతాల కారణంగా మీకన్నా బలిష్టమైన జాతులను, ఆర్థికంగా మీకన్నా మెరుగైన స్థితిలో ఉన్నవారిని మేము తుదముట్టించినపుడు మీరెంత? మీ జోరెంత? ఈ వాక్యం ద్వారా బోధపడే మరో ముఖ్య విషయం ఏమిటంటే ఏదేని ఒక జాతి సిరిసంపదలతో తులతూగుతూ, వైజ్ఞానికంగా బడాయిని చాటుకుంటున్నంత మాత్రాన అది సాఫల్య మార్గంలో పురోగమిస్తున్నదని భ్రమపడకండి. ఈ కలిమి లేములు, కష్ట సుఖాలు ప్రజలను పరీక్షించే నిమిత్తం అల్లాహ్ కల్పిస్తాడు. ఈ ప్రపంచం వాస్తవానికి ఒక పరీక్షా స్థలం. ఈ ప్రాపంచిక జీవితం ఒక పరీక్షా గడువు. ఈ గడువు ముగిసేసరికి లెక్కలు ముందుకు వచ్చేస్తాయి. ప్రాపంచిక వైభవాలుగానీ, భోగభాగ్యాలుగానీ దైవశిక్ష నుంచి కాపాడటానికి ఆనాడు ఏ విధంగానూ ఉపకరించవు.

10. వెనుకటి సమాజాల వారిని పరీక్షించినట్లే వీళ్లను కూడా పరీక్షించటం ఈ ప్రభవనం ముఖ్యోద్దేశం.

**7** (ఓ ప్రవక్తా!) ఒకవేళ కాగితంపై లిఖించబడివున్న సందేశాన్నే మేము నీపై అవతరింపజేసినా, మరి వీళ్లు తమ స్వహస్తాలతో దానిని తాకినా, "ఇది స్పష్టమైన మాయాజాలం తప్ప మరేమీ కాదు" అనే అంటారు[11] అవిశ్వాసులు.

وَلَوْ نَزَّلْنَا عَلَيْكَ كِتٰبًا فِيْ قِرْطَاسٍ فَلَمَسُوْهُ بِاَيْدِيْهِمْ لَقَالَ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ۝٧

**8** "ఈయన వద్దకు ఒక దైవదూత ఎందుకు అవతరింపజేయబడలేదు?" అని వారు అంటున్నారు. మేమే గనక దూతను పంపి ఉంటే ఈ పాటికి వ్యవహారం ముగిసి ఉండేది. తర్వాత వీళ్ళకు కొద్దిపాటి గడువు కూడా ఇవ్వబడేది కాదు.[12]

وَقَالُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ مَلَكٌ ۗ وَلَوْ اَنْزَلْنَا مَلَكًا لَّقُضِيَ الْاَمْرُ ثُمَّ لَا يُنْظَرُوْنَ ۝٨

11. ఇది వారి వైరవైఖరికి, అహంకారానికి ప్రబల నిదర్శనం. స్పష్టమైన దైవగ్రంథం ముందుకు వచ్చిన మీదట కూడా వారు నిరాకరిస్తున్నారంటే, దాన్ని కనికట్టుగా భావిస్తున్నారంటే సత్యం పట్ల వారి శత్రుత్వం ఏ స్థాయికి చేరుకుందో ఊహించుకోవచ్చు! దివ్య ఖుర్‌ఆన్‌లోనే ఇతర చోట్ల కూడా ఇలాంటి ఉపమానాలు లభిస్తాయి:

ఉదాహరణకు : 1. ఒకవేళ మేము వారికొరకు ఏదైనా ఆకాశద్వారం తెరిచినా, వారు అందులోకి ఎక్కిపోతూ ఉన్నప్పుడు కూడా "మా కళ్లు మోసపోతున్నాయి. మాపై చేతబడి చేయబడింది" అనే అంటారు. (అల్ హిజ్ర్ - 14, 15).

2. ఒకవేళ ఆకాశం నుంచి తునకలు సైతం రాలిపడటం వారు చూసినా 'ఇవి దట్టమైన మేఘాలు మాత్రమే' అని వారంటారు. (అత్ తూర్ - 44).

అంటే ఏదో ఒక సాకు చెప్పి విషయాన్ని దాటవేసే ప్రయత్నం చేస్తారేగాని, దైవప్రణాళికను ఒప్పుకునేందుకు సిద్ధమవరు. మరి చూడబోతే విశ్వవ్యవస్థలో ఏది సంభవించినా, అది పరమ ప్రభువు అభీష్టం ప్రకారమే సంభవిస్తుంది.

12. మానవతకు మార్గదర్శకత్వం వహించటానికి విశ్వప్రభువు ఎంతమంది ప్రవక్తలను ఎన్నుకున్నా, మానవ సముదాయాలలో నుంచే ఎన్నుకున్నాడు. ఒక్కో జాతిలో ఆ జాతికి చెందిన వ్యక్తినే ఎంపికచేసి, అతని వద్దకు దైవసందేశం (వహీ) పంపబడేది. దైవప్రవక్త మానవమాత్రుడై ఉండటం అవశ్యం. ఎందుకంటే మానవమాత్రుడై ఉన్నవాడే దైవసందేశాన్ని అందించే బాధ్యతను సజావుగా నిర్వర్తించగల్గుతాడు. ఉదాహరణకు : దైవదూతనే గనక ప్రవక్తగా నియుక్తుణ్ణి చేసి పంపితే అతను మానవుల భాషలో మాట్లాడలేడు. మానవుల అవసరాల గురించి, వారి భావాలు, భావోద్రేకాల

9 ఒకవేళ మేము దూతను పంపినా, అతన్ని మనిషిగానే చేసి ఉండేవారము. అప్పుడు మేము గైకొన్న ఈ చర్య వల్ల వారు ప్రస్తుతం ఏ సందేహానికి లోనై ఉన్నారో మళ్లీ అదే సందేహానికి లోనయ్యే వారు.[13]

وَلَوْ جَعَلْنٰهُ مَلَكًا لَّجَعَلْنٰهُ رَجُلًا وَّلَلَبَسْنَا عَلَيْهِمْ مَّا يَلْبِسُوْنَ ﴿٩﴾

గురించి అతనికి బొత్తిగా తెలీకపోవటం వల్ల అతని సందేశం మానవ భావనలతో సమరసం చెందదు. మరలాంటప్పుడు దైవదూత దైవదౌత్యపు బాధ్యతను ఎలా విజయవంతంగా నిర్వర్తించగలడు? అందుకే అల్లాహ్ మానవుల్లో నుంచే దైవప్రవక్తలను ఎన్నుకుని మానవతకు మహోపకారం చేశాడు. అందుకే కాబోలు ఆ విషయాన్ని అల్లాహ్ దివ్య ఖుర్ఆన్‌లో 'ఉపకారం'గా పేర్కొన్నాడు : "అల్లాహ్ విశ్వాసులకు మహోపకారం చేశాడు. స్వయంగా వారినుండే – వారి మధ్య – ఒక ప్రవక్తను పంపాడు" (ఆలి ఇమ్రాన్–164). అయితే మానవమాత్రులు దైవప్రవక్తలుగా రావటం సత్యతిరస్కారులను ఆశ్చర్యంలో పడేసింది. ప్రవక్తలనేవారు దైవదూతల్లో నుంచి రావాలిగాని మనుషుల్లో నుంచి నియుక్తమవటమేమిటి? అన్నది వారి ప్రశ్న. ప్రవక్త పదవీ బాధ్యతలు (నబువ్వత్) మానవుడికి శోభించదన్నది వారి ఉద్దేశ్యం. నేటి బిద్అతీలు (ధర్మంలో కొత్తపుంతలు తొక్కే ప్రబుద్ధులు) కూడా ఒక రకంగా ఇలాగే ఆలోచిస్తున్నారు. ఆనాడు అవిశ్వాసులు ప్రవక్తల పదవిని (నబువ్వత్‌ను, రిసాలత్‌ను) మాత్రమే త్రోసిపుచ్చేవారుగాని వారు మానవమాత్రులన్న విషయాన్ని మాత్రం తృణీకరించేవారు కాదు. ఎందుకంటే వారి కుటుంబం గురించి, వంశపరంపర గురించీ వారికి ముందునుంచే బాగా తెలుసు. కాకపోతే ఆ ప్రవక్తలు అందజేసే సందేశాన్ని మాత్రం వారు ధిక్కరించేవారు.

కాని నేటి బిద్అతీలు ప్రవక్తల దైవదౌత్యాన్ని మాత్రం నిరాకరించరుగాని ప్రవక్తలు మానవమాత్రులు అన్న విషయాన్ని త్రోసిపుచ్చుతారు. ఒక మానవమాత్రుడు ప్రవక్త పదవిని (నబువ్వత్‌ను), దైవదౌత్యాన్ని (రిసాలత్‌ను) పొందటం అసంభవమన్నది వారి తలంపు. మొత్తమ్మీద ఈ ఆయతుద్వారా దేవుడు తేటతెల్లం చేయదలచిన విషయం ఏమిటంటే అవిశ్వాసుల కోర్కె కనుగుణంగా మేము మా దూతల్లో ఎవరినయినా ప్రవక్తగా చేసి పంపినట్లయితే లేదా ప్రవక్తను ధృవీకరించే నిమిత్తం వారివద్దకు మా దూతను పంపి ఉంటే అప్పటికీ వారు విశ్వసిస్తారన్న గ్యారంటీ ఏమీ లేదు. ఒకవేళ అదేగనక జరిగి ఉంటే వారి వినాశానికి అంతిమ ఘడియలు వచ్చి ఉండేవి.

13. ఒకవేళ మేము దైవదూతనే ప్రవక్తగా చేసి పంపాలని నిర్ణయించుకుని ఉంటే అతను

**10** (ఓ ప్రవక్తా!) నీకు పూర్వం కూడా చాలామంది ప్రవక్తలు పరిహసించ బడ్డారు. మరి ఆ పరిహాసమాడేవారిని, వారు పరిహసిస్తూ వచ్చిన ఆపదే చుట్టు ముట్టింది.

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَحَاقَ
بِالَّذِينَ سَخِرُوا مِنْهُمْ مَّا كَانُوا بِهِ يَسْتَهْزِءُونَ ﴿١٠﴾

**11** 'కాస్త భూమిలో సంచరించి, (సత్యాన్ని) ధిక్కరించేవారికి ఏ గతి పట్టిందో చూడండి' అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

قُلْ سِيرُوا فِي الْأَرْضِ ثُمَّ انْظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُكَذِّبِينَ ﴿١١﴾

**12** "ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న దంతా ఎవరిది?" అని వారిని అడుగు. వారికి చెప్పు: "సమస్తమూ అల్లాహ్‌దే." కనికరించటాన్ని అల్లాహ్ తన కోసం అవశ్యం చేసుకున్నాడు.[14] అల్లాహ్ ప్రళయదినాన మిమ్మల్నందరినీ సమీక రిస్తాడు. ఇందులో ఎలాంటి సందేహానికీ తావులేదు. కాని తమను తాము నష్టంలో పడవేసుకున్నవారు మాత్రం విశ్వసించరు.

قُلْ لِّمَنْ مَّا فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ قُلْ لِّلّٰهِ كَتَبَ عَلٰى
نَفْسِهِ الرَّحْمَةَ لَيَجْمَعَنَّكُمْ إِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَا رَيْبَ فِيهِ
الَّذِينَ خَسِرُوا أَنْفُسَهُمْ فَهُمْ لَا يُؤْمِنُونَ ﴿١٢﴾

సిసలయిన దైవదూత ఆకారంలో రాలేదు. సిసలైన రూపంలో గనక వస్తే మానవులు అతనికి దగ్గరయ్యే బదులు జడుసుకుని బహుదూరం పారిపోయేవారు. అందువల్ల ఆ దైవదూతను కూడా మానవాకారంలోనే పంపటం అనివార్యమయ్యేది. కాని అప్పుడైనా జరిగేదేమిటీ? ప్రజానాయకులు మళ్లీ మొదటికొస్తారు. ఇతను కూడా మనలాంటి మనిషిగానే ఉన్నాడుకదా! ఇతనికీ – మనకూ మధ్య తేడా ఏముందీ? అని పాయింటు తీస్తారు. అటువంటప్పుడు దైవదూతను పంపి కూడా ప్రయోజన మేమిటీ?

14. హదీసులో మహనీయ ముహమ్మద్ (సఅసం) చెప్పినట్లు, "అల్లాహ్ సృష్టితాలను పుట్టించినప్పుడు అర్ష్‌పై 'నిశ్చయంగా నా అనుగ్రహం నా ఆగ్రహంపై ఆధిపత్యం వహించి ఉంటుంది' అని లిఖించాడు" (సహీహ్ బుఖారీ : కితాబుత్తౌహీద్ వ బద్ఇయిల్ ఖల్ఖ్ ; సహీహ్ ముస్లిం : కితాబుత్తౌబా). అయితే ఈ అనుగ్రహం, ఈ దయాదాక్షిణ్యం ప్రళయదినాన కేవలం విశ్వాసులకు మాత్రమే ప్రత్యేకమై ఉంటుంది. అవిశ్వాసుల పాలిట మాత్రం అల్లాహ్ ఆగ్రహోదగ్రుడై ఉంటాడు.

وَلَهُ مَا سَكَنَ فِي الَّيْلِ وَالنَّهَارِ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿١٣﴾

**13** రాత్రిపూట, పగటివేళ విశ్రమిస్తూ ఉండేదంతా అల్లాహ్‌దే. ఆయన సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు.

قُلْ أَغَيْرَ اللَّهِ أَتَّخِذُ وَلِيًّا فَاطِرِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَهُوَ
يُطْعِمُ وَلَا يُطْعَمُ ۗ قُلْ إِنِّي أُمِرْتُ أَنْ أَكُونَ أَوَّلَ مَنْ
أَسْلَمَ ۖ وَلَا تَكُونَنَّ مِنَ الْمُشْرِكِينَ ﴿١٤﴾

**14** "ఆకాశాలను, భూమినీ సృష్టించినవాడు, అందరికీ తినిపించేవాడూ, ఎవరి నుండి కూడా ఆహారం పుచ్చుకోనివాడూ అయిన అల్లాహ్‌ను వదలి నేను వేరొకరిని ఆరాధ్యునిగా[15] చేసుకోవాలా?" అని ఓ ప్రవక్తా! వారిని అడుగు."అందరికంటే ముందు నేను ఇస్లాం స్వీకరించాలని నాకు ఆదేశించబడింది" అని నీవు వారికి తెలియజెయ్యి. "ఎట్టి పరిస్థితుల్లోనూ నీవు బహుదైవారాధకులలో చేరిపోకూడదు" (అని కూడా నాకు ఆదేశించబడిందని చెప్పు).

ఇహలోకంలో మాత్రం ఆయన కారుణ్యం సర్వసాధారణంగా అందరికీ వర్తిస్తుంది. ఆయన కారుణ్యాన్ని విశ్వాసులు – అవిశ్వాసులు, సజ్జనులు – దుర్జనులు, విధేయులు – అవిధేయులు అందరూ ఆస్వాదిస్తూ ఉంటారు. అవిధేయత కారణంగా అల్లాహ్ ఏ ఒక్కరి ఉపాధినీ నిలిపి ఉంచడు. అయితే దేవుని ఈ రకమైన కారుణ్యం ఇహలోకం వరకే. పరలోకంలో మాత్రం అలా జరగదు. ఎందుకంటే అది శిక్షా లేదా బహుమానాల స్థలం. అక్కడ అల్లాహ్ యొక్క న్యాయగుణం పరిపూర్ణంగా ప్రస్ఫుటమవుతుంది. తత్ఫలితంగా విశ్వాసులు ఆయన కటాక్షానికి అర్హులవుతారు. కాగా; అవిశ్వాసులు శాశ్వితమైన నరకానికి పాత్రులుగా నిలుస్తారు. అందుకే దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా సెలవీయబడింది – "నా కారుణ్యం అన్ని వస్తువులనూ ఆవరించి ఉంది. అయితే భయభక్తులతో మెలగేవారికీ, జకాత్ ఇచ్చేవారికీ, మా ఆయతులను విశ్వసించేవారికి నేను ఆ కారుణ్యాన్ని వ్రాస్తాను" (అల్ ఆరాఫ్ – 156).

15. అరబీ మూలంలో **'వలియ్యున్'** అనే పదం ఉంది. దీనికి సహాయకుడు, సంరక్షకుడు అన్న అర్థాలు వస్తాయి. కాని ఆయతు సందర్భం దృష్ట్యా వలియ్యున్ అనే పదాన్ని ఆరాధ్యదైవం అన్న అర్థంలో తీసుకోవలసి ఉంటుంది.

15 "నేనే గనక నా ప్రభువు ఆజ్ఞను శిరసా వహించకపోతే ఒకానొక మహాదినాన నాకు శిక్షపడుతుందని నేను భయపడుతున్నాను"[16] అని (కూడా) వారికి చెప్పు.

قُلْ إِنِّيٓ أَخَافُ إِنْ عَصَيْتُ رَبِّي عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٥﴾

16 ఆ రోజు ఎవరిపై నుంచి ఆ శిక్ష తొలగించబడుతుందో ఆ వ్యక్తిని అల్లాహ్ అపారంగా కరుణించినట్లే. అదే స్పష్టమైన విజయం.[17]

مَّن يُصْرَفْ عَنْهُ يَوْمَئِذٍ فَقَدْ رَحِمَهُۥ ۚ وَذَٰلِكَ الْفَوْزُ الْمُبِينُ ﴿١٦﴾

17 ఒకవేళ అల్లాహ్ నిన్ను ఏదన్నా బాధకు గురిచేస్తే, ఆయన తప్ప మరెవరూ దాన్ని దూరం చేయలేరు. ఒకవేళ ఆయన నీకు ఏదన్నా మేలు చేస్తే, ఆయన అన్నింటిపై అధికారం కలవాడు.[18]

وَإِن يَمْسَسْكَ اللَّهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهُۥٓ إِلَّا هُوَ ۖ وَإِن يَمْسَسْكَ بِخَيْرٍ فَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٧﴾

16. అంటే – నేను ప్రవక్త నైనప్పటికీ నేనే గనక దేవుని మాట వినకుండా ఆయన్ని వదలి ఇంకొకరిని నా ఆరాధ్య దైవంగా చేసుకున్నట్లయితే నేను కూడా ఆయన పట్టు నుంచి తప్పించుకోలేను.

17. నష్టం నుంచి దూరంగా ఉంటూ లాభం పొందటమే సిసలైన సాఫల్యం. కాగా; నరకాగ్ని నుంచి ఎవరయినా తనను కాపాడుకుని స్వర్గవనాలలోకి ప్రవేశిస్తే అతని కొరకు అంతకుమించిన సాఫల్యం ఇంకేముంటుందీ? ఆ విషయమే దివ్య ఖుర్ఆన్‌లో వేరొకచోట ఈ విధంగా చెప్పబడింది: "ఎవడు నరకాగ్ని నుంచి తప్పించబడి స్వర్గంలో ప్రవేశం కల్పించబడ్డాడో అతడు విజయం పొందాడు" (ఆలి ఇమ్రాన్ – 185).

18. అంటే లాభనష్టాలను చేకూర్చగల శక్తి అల్లాహ్‌కు మాత్రమే ఉంది. విశ్వమండలంలో తిరుగులేని అధికారం గలవాడు ఆయన మాత్రమే. ఆయన నిర్ణయాధికారాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ఈ విషయమే ఒక హదీసులోని ప్రార్థనలో ఇలా వివరించబడింది : "ఓ అల్లాహ్! నీవు ఎవరికైనా ఇవ్వదలిస్తే ఎవరూ ఆపలేరు. నీవు ఎవరికయినా ఇవ్వకుండా ఆపుకుంటే అతనికి ఇప్పించే వారు కూడా ఎవరూ లేరు. ఏ స్థితిమంతునికీ అతని స్థోమత నీకు ప్రతిగా ఎలాంటి ప్రయోజనాన్నీ చేకూర్చజాలదు" (సహీహ్ బుఖారీ : కితాబుల్ ఏతిసామ్; ముస్లిం – కితాబుస్సలాత్ వల్ మసాజిద్). ప్రతి నమాజు తరువాత మహాప్రవక్త (సఅసం) ఈ దుఆ చేసేవారు.

**18** తన దాసులపై తిరుగులేని ఆధిపత్యం,[19] అధికారం గలవాడు ఆయనే. ఆయన అత్యంత వివేచనాపరుడు, అన్నీ తెలిసినవాడు.

وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهِ ۚ وَهُوَ الْحَكِيمُ الْخَبِيرُ ﴿١٨﴾

**19** "అందరికన్నా గొప్ప సాక్ష్యం ఎవరిది?" అని వారిని అడుగు. "నాకూ–మీకూ మధ్య సాక్షిగా అల్లాహ్ ఉన్నాడు.[20] ఈ ఖుర్ఆను ద్వారా నేను మిమ్మల్నీ, ఇది ఎవరెవరి వరకు చేరుతుందో వారందరినీ హెచ్చరించటానికిగాను[21] ఈ ఖుర్ఆన్ నా వద్దకు వహీ ద్వారా పంపబడింది" అని (ఓ ప్రవక్తా!) వారికి తెలియపరచు. అల్లాహ్‌తో పాటు మరి కొంతమంది దేవుళ్లు కూడా ఉన్నారని మీరు నిజంగా సాక్ష్యం ఇవ్వగలరా? "నేను మాత్రం అలాంటి సాక్ష్యం (ఇవ్వనుగాక) ఇవ్వను" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. "ఆయనే ఒకే ఒక్కడైన

قُلْ أَيُّ شَيْءٍ أَكْبَرُ شَهَادَةً ۖ قُلِ اللَّهُ ۖ شَهِيدٌ بَيْنِي وَبَيْنَكُمْ ۚ
وَأُوحِيَ إِلَيَّ هَٰذَا الْقُرْآنُ لِأُنذِرَكُم بِهِ وَمَن بَلَغَ ۚ أَئِنَّكُمْ
لَتَشْهَدُونَ أَنَّ مَعَ اللَّهِ آلِهَةً أُخْرَىٰ ۚ قُل لَّا أَشْهَدُ ۚ قُلْ إِنَّمَا
هُوَ إِلَٰهٌ وَاحِدٌ وَإِنَّنِي بَرِيءٌ مِّمَّا تُشْرِكُونَ ﴿١٩﴾

19. అంటే అందరి శిరస్సులు ఆయన ముందు వాలి ఉన్నాయి. మహామహులు, నిరంకుశ చక్రవర్తులు, నియంతలు సైతం ఆయన ఎదుట అశక్తులై ఉన్నారు. ఆయన అన్నింటిపైనా తిరుగులేని అధికారం గలవాడు. సమస్త జగతి ఆయన ఆజ్ఞలకు కట్టుబడి ఉంది. ఆయన చేసే ప్రతి పనీ వివేకంతో కూడుకున్నది. ప్రతి చిన్న విషయం ఆయనకు తెలుసు. తన దయానుగ్రహాలకు ఎవరు అర్హులో మరెవరు అనర్హులో ఆయనకు బాగా తెలుసు.

20. తాను సాటిలేని దైవం, గొప్ప పరిపోషకుడన్న విషయానికి స్వయంగా అల్లాహ్‌యే సాక్షి. ఆయన్ని మించిన సాక్షి ఇంకెవడూ లేడు.

21. ఈ ఆయతుకు వ్యాఖ్యానంగా హజ్రత్ రబీ బిన్ అనస్ (రజి) ఇలా అంటున్నారు : "ఎవరెవరి వద్దకు ఈ ఖుర్ఆన్ చేరుతుందో వారు నిజంగా మహాప్రవక్త (సఅసం) అనుయాయులే అయితే దైవప్రవక్త (స) ప్రజలను అల్లాహ్ వైపుకు పిలిచినట్లే వారు కూడా ప్రజలను అల్లాహ్ వైపుకు పిలవాలి. ఏ విధంగా దైవప్రవక్త (స) జనులను

ఆరాధ్య దేవుడు. మీరు దైవానికి కల్పించే షిర్క్ (భాగస్వామ్యం)తో నాకెలాంటి సంబంధం లేదు" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పెయ్యి.

الَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَعْرِفُونَهُ كَمَا يَعْرِفُونَ أَبْنَاءَهُمُ ۘ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ فَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٢٠﴾

**20** ఎవరికయితే మేము గ్రంథాన్ని వొసగి ఉన్నామో వారు తమ కన్న కొడుకులను గుర్తుపట్టినట్లే ప్రవక్తను గుర్తుపడతారు. అయితే తమను తాము నష్టంలో పడవేసుకున్నవారు మాత్రం విశ్వసించరు.[22]

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِآيَاتِهِ ۗ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ﴿٢١﴾

**21** అల్లాహ్‌పై అబద్ధపు నిందలు మోపే వాడికంటే లేదా అల్లాహ్ ఆయతులను అసత్యాలని త్రోసిపుచ్చే వాడికంటే ఎక్కువ దుర్మార్గుడెవడుంటాడు?[23] ఇలాంటి దుర్మార్గులకు ఎన్నటికీ సాఫల్యం ప్రాప్తించదు.[24]

హెచ్చరించారో అదేవిధంగా వారు కూడా ప్రజలను హెచ్చరించాలి (ఇది వారి విద్యుక్త ధర్మం)" (ఇబ్నె కసీర్).

22. అరబీలో **'యారిఫూనహు'** అని ఉంది. అంటే వారు అతన్ని గుర్తుపడతారని భావం. ఈ గుర్తుపట్టడం అన్నది అంతిమ దైవప్రవక్త (స) నేపథ్యంలో చెప్పబడింది. గ్రంథవహులు తమ కన్నకొడుకులను గుర్తుపట్టినట్లే ఆయన్ని గుర్తుపడతారు. ఎందుకంటే వారి గ్రంథాలలో ఆయన (స) గుణగణాలు విశదీకరించబడ్డాయి. ఈ గుణగణాల దృష్ట్యా వారు ఈ అంతిమ దైవప్రవక్త రాకకోసం ఎదురు చూశారు కూడా. అందుచేత ఇప్పుడు వారు విశ్వసించకపోవటం అన్నది వారిని తీవ్రమయిన నష్టానికి లోను చేస్తుంది. ఎందుకంటే వారు గ్రంథజ్ఞానం ఉండికూడా సత్యవాక్కును తృణీకరిస్తున్నారు.

23. అల్లాహ్ పేరుతో అబద్ధాలు చెప్పి తనను తాను ప్రవక్తగా ప్రకటించుకునేవాడు ఎంత పెద్ద దుర్మార్గుడో, దైవవాక్కులను, దైవప్రవక్తను ఉద్దేశపూర్వకంగా త్రోసిపుచ్చేవాడు కూడా అంతేపెద్ద దుర్మార్గుడు. తమను తాము ప్రవక్తలుగా బూటకపు ప్రకటనలు చేసుకోవటం ఘోర అపరాధం అన్న సంగతి దీనిద్వారా విదితమవుతున్నప్పటికీ ఎంతోమంది ఇలాంటి అబద్ధాగ్రేసరులు అన్ని కాలాలలోనూ పుట్టుకువచ్చారు. ఇలాంటి

**22** మేము వారందరినీ సమీకరించే రోజున, "మీరు ఆరాధ్య దైవాలుగా చేసుకున్న మీ భాగస్వాములు ఏరి?" అని ముష్రిక్కులను మేము అడిగే సందర్భం కూడా జ్ఞాపకం చేసుకోదగినదే.

وَيَوْمَ نَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ نَقُولُ لِلَّذِينَ أَشْرَكُوا أَيْنَ شُرَكَاؤُكُمُ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٢٢﴾

**23** అప్పుడు వారు, "మా ప్రభువైన అల్లాహ్ సాక్షి! మేము ముష్రిక్కులము కానేకాము"[25] అని పలకటం తప్ప వారి షిర్కుకు మరే ఫలితమూ ఉండదు.

ثُمَّ لَمْ تَكُن فِتْنَتُهُمْ إِلَّا أَن قَالُوا وَاللَّهِ رَبِّنَا مَا كُنَّا مُشْرِكِينَ ﴿٢٣﴾

---

అబద్ధాల అయ్యలు 30 మంది వరకూ ఉంటారనీ, వారిలో ప్రతి ఒక్కడూ తనను ప్రవక్తగా ప్రకటించుకుంటాడని మహనీయ ముహమ్మద్ (స) భవిష్యవాణి చెప్పారు. గత శతాబ్దిలో ఖాదియాన్ అనే గ్రామంలో కూడా ఒక అబద్ధాగ్రేసరుడు తలెత్తి తన్ను ప్రవక్తగా ప్రకటించుకున్నాడు. అతని అనుయాయుల్లో కొంతమంది నేడు అతన్ని ఒక ప్రవక్తగా, 'మసీహ్ మౌవూద్'గా నమ్ముతున్నారు. కొద్దిమంది ఒక అసత్యవాదిని సత్యవంతుడుగా నమ్మటం అతని సత్యసంధతకు తార్కాణం కాజాలదు. సత్యం కోసం ఖుర్ఆన్ హదీసుల సుస్పష్టమైన నిదర్శనాలు కావాలి.

24. వీరిద్దరూ దుర్మార్గులే అయినప్పుడు ఇద్దరూ (1. దైవం పేరుతో అబద్ధాలు చెప్పేవాడు. 2. సత్యాన్ని త్రోసిపుచ్చేవాడు) సాఫల్య భాగ్యానికి ఎలా నోచుకుంటారు? సన్మార్గానికి బదులు పెడదారులు తీసే ప్రబుద్ధులకు ఈ పరిణామం కనువిప్పు కావాలి.

25. 'తాము ముష్రిక్కులము కాము' అని సంజాయిషీ యిచ్చుకుని ఏదో ఒక విధంగా వారు ఈ గండం నుంచి గట్టెక్కాలని చూస్తారు. దీనికి భావార్థం చెబుతూ ఇమామ్ ఇబ్నె జరీర్ ఇలా వివరించారు : "మేము వాళ్ళను ప్రశ్నల కొలిమిలో పడవేసినప్పుడు, ఇహలోకంలో షిర్క్‌కు ఒడిగట్టినవాళ్లు దిక్కుతోచని స్థితికి లోనవుతారు. మేము ముష్రిక్కులము కానేకాము అని సంజాయిషీ ఇవ్వటం వినా వారికి మార్గాంతరం ఉండదు.

అక్కడ మనుషుల కాళ్లూ చేతులు సాక్ష్యం ఇస్తాయి కదా! వారి నోటికి తాళం వేయబడుతుంది కదా!! మరలాంటప్పుడు వారు సాకులు ఎలా చెబుతారు? అన్న సందేహం ఈ సందర్భంగా కలగవచ్చు. దీనికి హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారి సమాధానం ఇది : "ఏక దైవోపాసకులైన ముస్లింలు స్వర్గంలో ప్రవేశిస్తూ ఉండటం చూసి ముష్రిక్కులు ఉండబట్టలేక పరస్పరం సంప్రతించుకుంటారు. తాము అసలు షిర్క్ (బహుదైవారాధన) చేయనేలేదని నమ్మబలుకుతారు. అప్పుడు అల్లాహ్ వారి నోళ్ళకు తాళం వేస్తాడు. వారు చేసిన కర్మలను గురించి వారి కాళ్లూ చేతులు సాక్ష్యం

**24** చూడు! వారు తమ గురించి తాము ఎలా అబద్ధం చెప్పుకుంటారో. వారు కల్పించుకుంటూ ఉండినవన్నీ వారినుండి మటుమాయమై పోతాయి.[26]

انْظُرْ كَيْفَ كَذَبُوا عَلَىٰ أَنْفُسِهِمْ وَضَلَّ عَنْهُمْ
مَا كَانُوا يَفْتَرُونَ ﴿٢٤﴾

**25** వారిలో కొంతమంది నీ వైపు చెవి యొగ్గి ఉంటారు.[27] మేము వారి హృదయాలపై తెర వేసి ఉంచాము. అందువల్ల వారు దానిని అర్థం చేసుకోలేరు. వారి చెవులలో చెవుడును ఉంచాము.[28] (ఈ కారణంగా) వారు నిదర్శనాలన్నింటినీ చూసినప్పటికీ వాటిని విశ్వసించరు. ఆఖరికి వారు నీ వద్దకు వచ్చినపుడు అనవసరంగా నీతో వాదనకు దిగుతారు. అవిశ్వాసులు "ఇవి పూర్వీకుల నుంచీ చెలామణీలో ఉన్న కట్టుకథలు తప్ప మరేమీ కావు" అని అంటారు.[29]

وَمِنْهُمْ مَنْ يَسْتَمِعُ إِلَيْكَ وَجَعَلْنَا عَلَىٰ قُلُوبِهِمْ أَكِنَّةً أَنْ
يَفْقَهُوهُ وَفِي آذَانِهِمْ وَقْرًا وَإِنْ يَرَوْا كُلَّ آيَةٍ لَا يُؤْمِنُوا
بِهَا حَتَّىٰ إِذَا جَاءُوكَ يُجَادِلُونَكَ يَقُولُ الَّذِينَ كَفَرُوا إِنْ
هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٢٥﴾

ఇవ్వమొదలెడతాయి. ఆ క్షణం నుంచి వారు అల్లాహ్ ముందు ఏ విషయాన్నీ దాచిపెట్టలేరు" (ఇబ్నె కసీర్).

26. వారు పలికిన ఈ పచ్చి అబద్ధం వారికేవిధంగానూ పనికిరాదు. మానవుడు ప్రపంచంలో ఇలాంటి కీలక ఘట్టాలలో అబద్ధం పలికి గండం నుంచి గట్టెక్కినట్టు తలపోస్తాడు. కాని పరలోకంలో అతని పప్పులుడకవు. అల్లాహ్‌ను వదలి వారు పూజించే మిథ్యా దేవుళ్లు కూడా ఆ సమయంలో వారినుంచి మాయమైపోతారు. తాము ఎన్నో ఆశలుపెట్టుకున్న చిల్లరదేవుళ్లు కీలక సమయంలో, వారికి మొండి చేయి చూపిస్తారు. అంటే వారి బండారం కాస్తా బయటపడిపోతుంది. అయితే చేతులు కాలాక ఆకులు పట్టుకుని ప్రయోజనం ఉండదు కదా!

27. ఈ ముష్రిక్కులు దైవప్రవక్త (స) వద్దకు వచ్చి, చెవి యొగ్గి ఖుర్ఆన్‌ను వినడానికయితే వింటారుగాని ఆ వినటం వారికెలాంటి లాభాన్నీ కలిగించదు. ఎందుకంటే సన్మార్గం పొందాలన్నది వారి ఆశయం కాదు. మనిషి మంచిని ఆశించినపుడే అది అతనికి ప్రాప్తిస్తుంది.

28. వారిలో తిష్ఠవేసిన అవిశ్వాస జాడ్యం మూలంగా మేము వారి హృదయాలపై తెరవేసి ఉంచాము. ఇంకా వారి చెవులు మొద్దుబారేలా చేశాము. అందువల్ల వారి హృదయాలు సత్యాన్ని ఆస్వాదించలేవు. వారి చెవులకు సత్యవాణి సోకదు.

وَهُمْ يَنْهَوْنَ عَنْهُ وَيَنْـَٔوْنَ عَنْهُ ۖ وَإِن يُهْلِكُونَ
إِلَّآ أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ﴿٢٦﴾

**26** వాళ్లు దాన్నుంచి ఇతరులను ఆపటమే గాకుండా, స్వయంగా వాళ్లు కూడా దానికి దూరంగా ఉంటున్నారు.[30] వాస్తవానికి వారు తమను మాత్రమే నాశనం చేసుకుంటున్నారు. కాని వారికి ఆ స్పృహే లేదు.[31]

وَلَوْ تَرَىٰٓ إِذْ وُقِفُوا۟ عَلَى ٱلنَّارِ فَقَالُوا۟ يَٰلَيْتَنَا نُرَدُّ وَلَا نُكَذِّبَ
بِـَٔايَٰتِ رَبِّنَا وَنَكُونَ مِنَ ٱلْمُؤْمِنِينَ ﴿٢٧﴾

**27** నరకం దగ్గర వారు నిలబెట్టబడినప్పుడు నీవు వారిని చూస్తే (ఎంత బావుండు!)[32] – "అయ్యో! మేము మళ్లీ తిరిగి పంపబడితే బావుండునే! అదేగనక జరిగితే మేము మా ప్రభువు సూచనలను తిరస్కరించము. ఇంకా మేము విశ్వాసులలో చేరిపోతాము!" అని (ఆ సమయంలో) వారు పలుకుతారు.[33]

29. మార్గవిహీనత, మార్గభ్రష్టతల ఊబిలో వారెంతగా కూరుకుపోయారంటే, వారి కళ్లకు ఇప్పుడు ఎంత పెద్ద మహిమను చూపినా విశ్వాస భాగ్యానికి వారు నోచుకోలేరు. వారి వైరభావం, పిడివాదం పరాకాష్ఠకు చేరింది. అందుకే వారు దివ్య ఖుర్ఆన్‌ను నిరాధారమైన పాతకాలపు కథలని చెప్పి విషయాన్ని దాటవేస్తున్నారు.

30. సామాన్య ప్రజలు విశ్వసించకుండా ఉండాలన్న ఉద్దేశంతో వారిని దైవప్రవక్తకు, ఖుర్ఆన్‌కు దగ్గర కాకుండా అవరోధాలు సృష్టిస్తారు. వాళ్లు సయితం సత్యసందేశానికి దూరంగా ఉంటారు.

31. వాళ్లు ప్రజలను అడ్డుకోవటం వల్లగానీ, వారు సయితం సత్యసందేశానికి దూరంగా మసలు కోవటం వల్ల గానీ మా కొచ్చిన నష్టం ఏమీలేదు. అలాగే మా ప్రవక్త (సఅసం)కు కూడా వారివల్ల ఎలాంటి నష్టం కలగదు. ఎటొచ్చీ ఇలాంటి విచ్ఛిన్నకర కార్యకలాపాల ద్వారా వాళ్ళే తమ వినాశానికి మార్గం సుగమం చేసుకుంటున్నారు.

32. అంటే ఓ ప్రవక్తా! ఆ దృశ్యం ఎంతో భయానకంగా ఉంటుంది.

33. కాని వారికి మరో అవకాశం ఇవ్వబడదు. అవిశ్వాసుల ఈ ఆకాంక్ష దివ్య ఖుర్ఆన్‌లో పలుచోట్ల ప్రస్తావనకు వచ్చింది. ఉదాహరణకు :

1. "మా ప్రభూ! మమ్మల్ని ఈ నరకం నుంచి బయటకు తీయి. మళ్లీ మేము గనక నీ అవిధేయతకు పాల్పడితే ముమ్మాటికీ దుర్మార్గులమవుతాము" అనంటారు. దానికి అల్లాహ్, "ఇందులోనే అవమానకరమైన స్థితిలో పడి ఉండండి. నాతో మాట్లాడకండి" అని అంటాడు (మోమినూన్–107, 108).

بَلْ بَدَا لَهُمْ مَّا كَانُوْا يُخْفُوْنَ مِنْ قَبْلُ ۚ وَلَوْ رُدُّوْا لَعَادُوْا
لِمَا نُهُوْا عَنْهُ وَاِنَّهُمْ لَكٰذِبُوْنَ ﴿۲۸﴾

**28** అసలు విషయం అది కాదు. వారు అంతకుముందు దేన్నయితే కప్పిపుచ్చే వారో అది వారిముందు బహిర్గతం అయింది.[34] ఒకవేళ వారు తిరిగి పంపబడినప్పటికీ, తమకు వారించబడిన పనులన్నీ మళ్లీ చేస్తారు. ముమ్మాటికీ వాళ్లు అబద్ధాలకోరులు.[35]

وَقَالُوْٓا اِنْ هِىَ اِلَّا حَيَاتُنَا الدُّنْيَا وَمَا نَحْنُ
بِمَبْعُوْثِيْنَ ﴿۲۹﴾

**29** "ఈ ప్రాపంచిక జీవితమే అసలు జీవితం. మళ్లీ మనం బ్రతికించబడటం అనేది కల్ల"[36] అని వారు చెబుతున్నారు.

وَلَوْ تَرٰٓى اِذْ وُقِفُوْا عَلٰى رَبِّهِمْ ۗ قَالَ اَلَيْسَ هٰذَا بِالْحَقِّ

**30** వారు తమ ప్రభువు ఎదుట నిలబెట్ట బడిన దృశ్యాన్ని నీవు చూస్తే (బావుండేది). "ఇది నిజం కాదా?!" అని అల్లాహ్

2. "మా ప్రభూ! మేము కళ్ళారా చూశాము. బాగా విన్నాము. ఇక మమ్మల్ని మళ్లీ ప్రపంచంలోకి పంపించు. ఇకనుంచి మంచి పనులు చేస్తాము. ఇప్పుడు మాకు నమ్మకం కలిగింది" (అస్ సజ్దా - 12).

34. 'బహిర్గతం అవటం' అనేది అనేక విధాలుగా జరగవచ్చు. 1. ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వారు తమలో అణచిపెట్టుకొని ఉన్న సత్యతిరస్కారం, శత్రుత్వం బట్టబయలవుతుంది. అంటే వారు తిరస్కరిస్తూ ఉన్నదే వారిముందుకు వచ్చేస్తుంది. 2. దివ్య ఖుర్ఆన్ సత్యమనీ, దైవప్రవక్త (స) చెప్పేది అంతా నిజమని వారి మనస్సాక్షి చెబుతూ ఉన్నప్పటికీ పరిస్థితుల ప్రభావానికి లోనై వారు దాన్ని అణచిపెట్టేవారు. అది కాస్తా ఆ రోజు బహిర్గతం అవుతుంది. లేదా కపటులు విశ్వాసుల ముందు ఆడే కపట నాటకాలు అక్కడ అందరిముందూ బయల్పడతాయి (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

35. తిరిగి ప్రపంచంలోకి రావాలని వారు కోరుకుంటున్నది విశ్వసించటానికి కాదు. కేవలం నరకాగ్ని యాతన నుండి తప్పించుకోవటానికి వారు నాటకమాడుతున్నారు. వారి అభ్యర్థనను మన్నించి ఒకవేళ వారిని మరోసారి ప్రపంచంలోకి పంపినా, వారి కథ మళ్లీ మొదటికే వస్తుంది.

36. వారు మరణానంతర జీవితాన్ని పబ్లిగ్గా ధిక్కరిస్తున్నారు. ప్రతి అవిశ్వాసీ సాధారణంగా మరణానంతర జీవితాన్ని త్రోసిపుచ్చుతాడు. అతనిలోని కరడుగట్టిన తిరస్కార వైఖరికి, ఈ వాస్తవ ధిక్కరణే ప్రధాన కారణం. పరలోక భీతి గనక మనిషి మనసులో వేళ్లూనుకుంటే సత్యాన్ని ఆస్వాదించేందుకు అతడు తహతహలాడుతాడు.

قَالُوا بَلَىٰ وَرَبِّنَا ۚ قَالَ فَذُوقُوا الْعَذَابَ بِمَا
كُنتُمْ تَكْفُرُونَ ﴿٣٠﴾

అడుగుతాడు. దానికి వారు "ఎందుకు నిజం కాదు? మా ప్రభువు సాక్షిగా (ఇది నిజమే)!" అని అంటారు. "మరయితే మీ తిరస్కారానికి బదులుగా శిక్షను చవి చూడండి"[37] అని అల్లాహ్ సెలవిస్తాడు.

قَدْ خَسِرَ الَّذِينَ كَذَّبُوا بِلِقَاءِ اللَّهِ ۖ حَتَّىٰ إِذَا جَاءَتْهُمُ
السَّاعَةُ بَغْتَةً قَالُوا يَا حَسْرَتَنَا عَلَىٰ مَا فَرَّطْنَا فِيهَا وَهُمْ
يَحْمِلُونَ أَوْزَارَهُمْ عَلَىٰ ظُهُورِهِمْ ۚ أَلَا سَاءَ مَا يَزِرُونَ ﴿٣١﴾

**31** అల్లాహ్‌ను కలుసుకోవలసి ఉందనే విషయాన్ని ధిక్కరించినవారు నిశ్చయంగా నష్టానికి గురయ్యారు. ఆఖరికి ఆ నిర్ధారిత సమయం అకస్మాత్తుగా వచ్చిపడినప్పుడు, "అయ్యో! ఈ విషయాన్ని మేము ఎంత నిర్లక్ష్యం చేశాం!" అని బాధపడతారు. వాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందంటే, వారు తమ బరువులను తమ వీపులపై మోస్తూ ఉంటారు. తెలుసుకోండి! వారు మోసే బరువు చాలా చెడ్డది.[38]

وَمَا الْحَيَاةُ الدُّنْيَا إِلَّا لَعِبٌ وَلَهْوٌ ۖ وَلَلدَّارُ الْآخِرَةُ خَيْرٌ لِّلَّذِينَ
يَتَّقُونَ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٣٢﴾

**32** ప్రాపంచిక జీవితం ఆట, తమాషా తప్ప మరేమీ కాదు. అయితే భయభక్తులు కలవారి కోసం పరలోక నిలయం ఎంతో మేలైనది. ఏమిటీ, మీరు బొత్తిగా బుద్ధిని ఉపయోగించరా?

37. పరలోక దృశ్యాన్ని తమ కళ్లతో చూసుకున్న నాడు వారి కళ్లు నిజంగా తెరుచు కుంటాయి. పరలోక జీవితం సత్యబద్ధమైనది అని అంగీకరిస్తారు. కాని అక్కడ ఒప్పుకుని ఏం లాభం? "ఇప్పుడు మీరు మీ తిరస్కార వైఖరికి బదులుగా శిక్షను అనుభవించండి" అని సర్వోన్నత ప్రభువు తేల్చి చెప్పేస్తాడు.

38. విశ్వప్రభువు అయిన అల్లాహ్ ముందర హాజరుపరచబడే విషయాన్ని తేలిగ్గా కొట్టిపారేసినవారు ఎంతటి భారీనష్టాన్ని చవిచూస్తారో, వారు ఎదుర్కొనే ఓటమి ఎంత ఘోరంగా ఉంటుందో, తమ తప్పిదంపై వాళ్ళెలా సిగ్గుతో కుంచించుకుపోతారో, వారి వీపులపై ఉండే వారి పాపాలభారం వారిని ఎంతగా కృంగదీస్తుందో ఈ ఆయతు మన కళ్లకు కట్టినట్లు చిత్రీకరించింది. పరలోక ఉనికిని విశ్వసించి, దానికి కావలసిన సామగ్రిని సమకూర్చుకోవటంలో తాము చేసిన తప్పు ఎంతటి పరాభవానికి దారితీసిందో కూడా వారికి తెలిసివస్తుంది (ఫత్‌హుల్ ఖదీర్).

**33** (ఓ ప్రవక్తా!) వాళ్లు అనే మాటలు నిన్ను దుఃఖానికి గురిచేస్తున్నాయన్న సంగతి మాకు బాగా తెలుసు. వారు ధిక్కరిస్తున్నది నిన్ను కాదు, నిజానికి ఈ దుర్మార్గులు అల్లాహ్ ఆయతులను తిరస్కరిస్తున్నారు.[39]

قَدْ نَعْلَمُ إِنَّهُ لَيَحْزُنُكَ الَّذِي يَقُولُونَ فَإِنَّهُمْ لَا يُكَذِّبُونَكَ وَلَٰكِنَّ الظَّالِمِينَ بِآيَاتِ اللَّهِ يَجْحَدُونَ ٣٣

**34** నీకు పూర్వం కూడా చాలామంది ప్రవక్తలు ధిక్కరించబడ్డారు. అయితే వారు (ప్రజల) ధిక్కారవైఖరికి, తమకు పెట్టబడిన బాధలకు సహనం వహించారు. కడకు వారికి మా సహాయం అందింది.[40]

وَلَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِّن قَبْلِكَ فَصَبَرُوا عَلَىٰ مَا كُذِّبُوا وَأُوذُوا حَتَّىٰ أَتَاهُمْ نَصْرُنَا ۚ وَلَا مُبَدِّلَ لِكَلِمَاتِ اللَّهِ

39. అవిశ్వాసులు కల్పించే మాటలకు దైవప్రవక్త (సఅసం) మనసు చివుక్కుమనేది. నా జాతి ప్రజలు ఇలా అంటున్నారేమిటీ?! అని ఆయన బాధపడేవారు. ఆయన్ని ఓదార్చటానికి అల్లాహ్ ఇలా అంటున్నాడు : ఓ ప్రవక్తా! వాస్తవానికి వాళ్లు నిన్ను ధిక్కరించటం లేదు. నువ్వు సత్యవంతుడవనీ, నిజాయితీపరుడవని వాళ్లు ఒప్పుకుంటున్నారు. వాస్తవానికి వారు ధిక్కరిస్తున్నది అల్లాహ్ వాక్యాలను! ఈ విధంగా వాళ్లు మహా దుర్మార్గానికి ఒడిగడుతున్నారు.

తిర్మిజీ తదితర గ్రంథాల్లోని ఒక ఉల్లేఖనం ప్రకారం ఒకసారి అబూజహల్ దైవప్రవక్త (సఅసం) నుద్దేశించి, 'ఓ ముహమ్మద్ (స)! మేము నిన్ను అసత్యవాది అని అనటం లేదు. కాకపోతే నువ్వు తెచ్చిన సందేశాన్ని మేము త్రోసిపుచ్చుతున్నాం' అని అన్నాడు. అతను చెప్పిన ఈ మాటల నేపథ్యంలో ఈ ఆయతు అవతరించింది. తిర్మిజీలోని ఈ ఉల్లేఖనం ప్రామాణికత రీత్యా బలహీనమైనదే అయినప్పటికీ, ఇతర ప్రామాణిక ఉల్లేఖనాల ప్రకారం మక్కాలోని అవిశ్వాసులు దైవప్రవక్త (స)ను విశ్వసనీయమైన వ్యక్తిగా, నిజాయితీతత్పరత గలవానిగా నమ్మేవారు. అయినప్పటికీ వాళ్లు ఆయన (స) దైవదౌత్యాన్ని ఒప్పుకోలేదు. నేటికీ చాలా మంది మహానుభావులు మహాప్రవక్త (స) వారి గుణగణాలను, సత్ప్రవర్తనను, సత్యసంధతను గురించి తన్మయత్వంతో వర్ణిస్తారు. తేనెలొలికే పదజాలంతో ఉపన్యాసాలిస్తారు. కాని దైవప్రవక్త (స) అనుసరణ దగ్గరకొచ్చేసరికి నీళ్లు నములుతారు. ప్రవక్త (స) వారి పలుకులుండగా, ఫికహ్కు, ఇమాముల అభిప్రాయాలకు పెద్దపీట వేస్తారు. తాము పోషించే ఈ 'పాత్రకు' అర్థం ఏమిటో వాళ్లు స్వయంగా ఆలోచించాలి.

40. మహాప్రవక్త (సఅసం)ను ఓదార్చటానికి ఇవ్వబడే మరో ఉదాహరణ ఇది. ఇంతకు

وَلَقَدْ جَآءَكَ مِن نَّبَإِي الْمُرْسَلِينَ ﴿٣٤﴾

అల్లాహ్ వాక్కులను మార్చేవాడు ఎవడూ లేడు.[41] కొంతమంది ప్రవక్తలకు సంబంధించిన కొన్ని విషయాలు ఇప్పటికే నీ వద్దకు చేరాయి.[42]

وَإِن كَانَ كَبُرَ عَلَيْكَ إِعْرَاضُهُمْ فَإِنِ اسْتَطَعْتَ أَن تَبْتَغِيَ
نَفَقًا فِي الْأَرْضِ أَوْ سُلَّمًا فِي السَّمَآءِ فَتَأْتِيَهُم بِآيَةٍ وَلَوْ شَآءَ اللَّهُ
لَجَمَعَهُمْ عَلَى الْهُدَىٰ فَلَا تَكُونَنَّ مِنَ الْجَاهِلِينَ ﴿٣٥﴾

**35** ఒకవేళ వారి వైముఖ్యం (ఓ ముహమ్మద్! (స) నీకు సహించ రానిదిగా ఉంటే (నీవే దానికి ఏదైనా ఉపాయం ఆలోచించు). నీకే గనక శక్తి ఉంటే భూమిలో ఏదైనా సొరంగం లేదా ఆకాశంలో ఏదైనా నిచ్చెనను వెతికి వారి కోసం ఏదైనా మహిమ తేగలిగితే తెచ్చుకో.[43] అల్లాహ్‌యే గనక తలచుకుంటే వారందరినీ

ముందు కూడా ప్రజలు తమకాలం నాటి ప్రవక్తలను తిరస్కరించారు. కాబట్టి ఓ ముహమ్మద్ (స)! నీవు దిగులు చెందనవసరం లేదు. వాళ్ళ ఆగడాలను అత్యుత్తమ రీతిలో సహిస్తూ, సాహసంతో ముందుకు సాగిపో. గతంలో మేము మా ప్రవక్తలకు తోడ్పడినట్లే నీకూ తోడ్పడతాము. మేము వాగ్దాన భంగం చేసేవారం కాము. "నిశ్చయంగా మేము మా ప్రవక్తలకు, విశ్వాసులకు సహాయపడతాము" అని వాగ్దానం చేసి ఉన్నాము (అల్ మోమిన్ – 51). "నేనూ, నా ప్రవక్తలు మాత్రమే ఆధిక్యం వహిస్తాము" అని అల్లాహ్ వ్రాసిపెట్టాడు (ముజాదలహ్ – 21). ఇలాంటి ఆయతులు ఇంకా ఉన్నాయి. ఉదా : సాఫ్ఫాత్ సూరా 171, 172 ఆయతులు.

41. అంటే అల్లాహ్ వాగ్దానం నెరవేరి తీరుతుంది. నీవు (ముహమ్మద్!) అవిశ్వాసులపై తప్పక ఆధిపత్యం వహిస్తావు అని అల్లాహ్ ఓదార్చాడు. ఆఖరికి జరిగింది కూడా అదే.

42. దీనిద్వారా స్పష్టమయ్యేదేమిటంటే మొదట్లో ఆయా జాతులవారు తమ ప్రవక్తలను ధిక్కరించినా, కష్టాలకు గురిచేసినా, వారి బ్రతుకును దుర్భరం చేసినా, ఆఖరికి దైవసహాయం రానేవచ్చింది. ప్రాపంచిక విజయంతోపాటు, పరలోక సాఫల్యం కూడా ప్రవక్తలను, వారి అనుయాయులనే వరించింది.

43. అవిశ్వాసుల, ముష్రిక్కుల ధిక్కార వైఖరికి మహాప్రవక్త (స) మనసు సహజంగానే నొచ్చుకునేది. అయితే ఇదంతా దేవుని ప్రణాళిక ప్రకారమే జరుగుతోందనీ, దైవాజ్ఞ కానంతవరకూ ప్రవక్త వాళ్లను ఇస్లాం మార్గంపైకి తీసుకురాలేరని అల్లాహ్ ఈ ఆయతులో స్పష్టం చేశాడు. ఆఖరికి దైవప్రవక్త నేలను త్రవ్వి అందులో సొరంగం

సన్మార్గంపై సమీకరించి ఉండేవాడే. కనుక (ఓ ప్రవక్తా!) నువ్వు అవివేకుల్లో చేరిపోకు.[44]

إِنَّمَا يَسْتَجِيبُ الَّذِينَ يَسْمَعُونَ ۘ وَالْمَوْتَىٰ يَبْعَثُهُمُ اللَّهُ ثُمَّ
إِلَيْهِ يُرْجَعُونَ ﴿٣٦﴾

**36** వినేవారు మాత్రమే (సత్యాన్ని) స్వీకరిస్తారు.[45] ఇకపోతే మృతుల విషయం– అల్లాహ్ వారిని బ్రతికించి లేపుతాడు. తర్వాత వారంతా ఆయన వద్దకే మరలించబడతారు.

وَقَالُوا لَوْلَا نُزِّلَ عَلَيْهِ آيَةٌ مِّن رَّبِّهِ ۚ قُلْ إِنَّ اللَّهَ قَادِرٌ عَلَىٰ أَن
يُنَزِّلَ آيَةً وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٣٧﴾

**37** ఈయన ప్రభువు తరఫు నుంచి ఈయనపై ఏదైనా మహిమ ఎందుకు అవతరింపజేయబడలేదు? అని వారు అడుగుతున్నారు. "అల్లాహ్ (ముమ్మాటికీ) మహిమను అవతరింపజేసే శక్తి కలిగి ఉన్నాడు"[46] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. అయితే వారిలో అధికులకు తెలియదు.[47]

తయారు చేసి లేదా, ఆకాశానికి నిచ్చెన వేసి మహిమను తీసుకువచ్చినా వీళ్లు విశ్వసిస్తారన్న గ్యారంటీ ఏమీలేదు. ఇదంతా దేవుని వ్యూహం ప్రకారమే జరుగుతోంది. మానవమేధ ఇందలి మర్మాన్ని తెలుసుకోజాలదు. దేవుడు మనిషికి ఒకింత స్వేచ్ఛను ఇచ్చి అతన్ని పరీక్షిస్తున్నాడు. ఆయనే గనక కోరితే బలవంతంగా వారి మెడలు వంచి మరీ అందరినీ సన్మార్గంపైకి తెచ్చేవాడే. అదేగనక జరిగితే దేవుడు మనిషికి ఇచ్చిన స్వేచ్ఛకు, నిర్ణయాధికారానికి అర్థం ఉండేది కాదు. తనకు నచ్చిన దాన్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ కలిగి ఉండి కూడా మనిషి సన్మార్గాన్ని మనస్ఫూర్తిగా స్వీకరించాలన్నదే దేవుని అభిమతం.

44. అంటే, ఓ ప్రవక్తా! నీవు వారి అవిశ్వాసంపై ఎక్కువ విచారపడకు. ఆ వ్యవహారాన్ని దైవానికే వదలిపెట్టు. అందులోని యుక్తినీ, పరమార్థాన్ని దేవుడే బాగా ఎరుగు.

45. ఈ అవిశ్వాసుల పరిస్థితి మృతుల వంటిది. వారు వినలేరు. కనలేరు. ఆలోచించి అర్థంచేసుకునే శక్తి వారికుండదు. తమకున్న తెలివితేటల్ని ఉపయోగించి, యోచన చేసే ప్రయత్నం వారు చేయటం లేదు. అందువల్ల వారు కూడా శవాలవంటి వారే.

46. అంటే వారు విశ్వసించటం తప్ప మరో మార్గం లేని సూచనను లేక మహిమను దేవుడు అవతరింపజేయటం అన్నది ఆయనకు ఏమాత్రం కష్టతరం కాదు.

**38** భూమిలో సంచరించే ఎన్ని రకాల జంతువులైనా, తమ రెండు రెక్కల సహాయంతో ఎగిరే పక్షులైనా – అన్నీ మీలాంటి సముదాయాలే.[48] మేము గ్రంథంలో నమోదు చేయకుండా దేన్నీ వదలిపెట్టలేదు.[49] ఆపైన అందరూ తమ ప్రభువు వైపుకు సమీకరించబడేవారే.[50]

وَمَا مِنْ دَآبَّةٍ فِي الْأَرْضِ وَلَا طٰٓئِرٍ يَّطِيْرُ بِجَنَاحَيْهِ إِلَّآ أُمَمٌ أَمْثَالُكُمْ ۚ مَا فَرَّطْنَا فِي الْكِتٰبِ مِنْ شَيْءٍ ثُمَّ إِلٰى رَبِّهِمْ يُحْشَرُوْنَ ﴿٣٨﴾

ఉదాహరణకు : దైవదూతను తెచ్చి వారి కళ్లముందు ప్రత్యక్షపరచటం, పర్వతాన్ని పైకి ఎత్తటం సంభవమే. దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) కాలంలో ఇలాంటి మహిమలు సంభవించాయి కూడా. ఇలాంటి అద్భుతాల ద్వారా మనుషుల మనసులను ఆకట్టుకుని వారందరినీ ఒకే త్రాటిపై నడిపించగల శక్తి అల్లాహ్‌కు ఉంది. అయితే ఇలాంటి చమత్కారాలు జరిగిననాడు మనిషిని పరీక్షించటంలో అర్థమే ఉండదు. ఒకవేళ చమత్కారాలు చూపబడిన తరువాత కూడా వారు విశ్వసించడానికి నిరాకరిస్తే వారిపై దైవాగ్రహం విరుచుకుపడుతుంది. వెంటనే వారు ప్రపంచంలోనే కఠినంగా శిక్షించబడతారు. కాబట్టి మహిమలు, చమత్కారాలు చూపకుండా ఉండటంలోనే మానవాళి శ్రేయం ఇమిడి ఉందని దీనిద్వారా అవగతం అవుతోంది. ప్రతి పని వెనుకా దేవుని యుక్తి, పరమార్థం తప్పక ఉంటుంది.

47. అంటే వారు దైవాజ్ఞలలోని మర్మాన్నీ, యుక్తినీ పూర్తిగా బేరీజు వేయలేరు.

48. అంటే మిమ్మల్ని పుట్టించిన విధంగానే దేవుడు పశుపక్షాదులను కూడా పుట్టించాడు. మీకు ఆహారాన్ని ప్రసాదించినట్లు వాటికి కూడా ప్రసాదిస్తున్నాడు. దేవుడు నిర్ధారించిన వ్యవస్థకు మీరు కట్టుబడి ఉన్నట్లే అవి కూడా కట్టుబడి ఉన్నాయి.

49. ఇక్కడ 'గ్రంథం' అంటే లౌహె మహ్‌ఫూజ్ (సురక్షిత ఫలకం) అనీ అర్థం కావచ్చు లేక దివ్య ఖుర్ఆన్ అన్నదీ దాని అర్థం కావచ్చు. జీవన విధానానికి (దీన్‌కు) సంబంధించి ప్రతి విషయం సంక్షిప్తంగానో, సవివరంగానో అందులో నమోదై ఉంది. ఉదాహరణకు : "(ఓ ప్రవక్తా!) మేము ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము. అది ప్రతి విషయాన్నీ స్పష్టంగా వివరిస్తుంది" (అన్ నహ్ల్ – 89) అన్న వచనం గమనార్హం. అయితే ఈ ఆయతు నేపథ్యంలో మొదటి అర్థమే సందర్భానికి చేరువలో ఉంది.

50. అంటే ప్రస్తావించబడిన సమూహాలన్నీ ఒకచోట సమీకరించబడతాయి. చనిపోయిన మానవులను సజీవులుగా చేసి లెక్క తీసుకున్నట్లే పశుపక్షాదులు, తదితర జీవరాసులను కూడా బ్రతికించి వాటినుంచి కూడా లెక్క తీసుకోవటం జరుగుతుందని పండితులు అభిప్రాయపడుతున్నారు. ఒక హదీసులో మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

**39** ఎవరయితే మా ఆయతులను ధిక్కరిస్తు న్నారో వారు చీకట్లలో తచ్చాడుతున్న చెవిటివారు, మూగవారు. అల్లాహ్ తాను కోరిన వారిని పెడదారి పట్టిస్తాడు. అలాగే ఆయన తాను కోరిన వారిని రుజుమార్గంపై నడిపిస్తాడు.[51]

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا صُمٌّ وَبُكْمٌ فِي الظُّلُمَاتِ مَن يَشَإِ اللَّهُ
يُضْلِلْهُ وَمَن يَشَأْ يَجْعَلْهُ عَلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٣٩﴾

**40** (ఓ ప్రవక్తా!) వాళ్ళను అడుగు : "చూడండి! అల్లాహ్ తరఫునుంచి మీపై ఏదయినా ఆపద వచ్చిపడితే లేక మీపైన ప్రళయమే వస్తే అప్పుడు మీరు అల్లాహ్‌ను తప్ప వేరొకరెవరినయినా మొరపెట్టుకుం టారా? మీరు సత్యవంతులే అయితే (నిజం) చెప్పండి."

قُلْ أَرَأَيْتَكُمْ إِنْ أَتَاكُمْ عَذَابُ اللَّهِ أَوْ أَتَتْكُمُ السَّاعَةُ أَغَيْرَ اللَّهِ
تَدْعُونَ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٤٠﴾

ప్రవచించినట్లు, "కొమ్ములుగల ఒక మేక కొమ్ములు లేని మేకను పొడిచి ఉంటే ప్రళయదినాన కొమ్ములుగల మేకకు కూడా ప్రతీకారం చేయటం జరుగుతుంది" (సహీహ్ ముస్లిం: హదీసు నెంబరు – 1997). ఇక్కడ "సమీకరణ" (హష్ర్) అనే పదాన్ని కొంతమంది విద్వాంసులు 'మరణం' అన్న అర్థంలో తీసుకున్నారు. అంటే అందరూ మరణించ వలసినవారే. ఇక్కడ 'సమీకరణ' అనే పదం అవిశ్వాసులకు, బహు దైవారాధకులకు మాత్రమే వర్తిస్తుందని మరి కొంతమంది వ్యాఖ్యానించారు. వీరి దృష్టిలో మేకకు ప్రతీకారం చేయబడుతుంది అన్న హదీసు కేవలం ఉపమానంగా మాత్రమే పేర్కొనబడింది. ప్రళయదినం నాటి లెక్కల ప్రాధాన్యతను నొక్కిచెప్పటం అసలు దీని ఉద్దేశం. లేదా పశువులలో బాధించిన – బాధించబడిన వాటిని మాత్రమే తిరిగిలేపి బాధితునికి బాధించిన దానినుండి పరిహారం ఇప్పించి తర్వాత ఆ రెండింటి ఉనికి లేకుండా చేయటం జరుగుతుందన్న భావంలో ఇది వచ్చి ఉండవచ్చు (ఫత్‌హుల్ ఖదీర్). మరికొన్ని హదీసుల ద్వారా కూడా ఈ వాదనకు సమర్థన లభిస్తోంది.

51. దైవ వాక్కులను త్రోసిపుచ్చేవారు సత్యాన్ని తమ చెవులతో వినరు. సత్యాన్ని తమ నోటితో పలకరు. కాబట్టి వారు చెవిటివారితో, మూగవారితో సమానం. అదీగాక వాళ్ళు అవిశ్వాసం అనే అంధకారంలో చిక్కుకుని ఉన్నారు. అందుచేత తమను చక్కదిద్దుకునే దారి ఏదీ వారికి కానరాదు. వారి పంచేంద్రియాలు చచ్చుబడి పోయాయి. అందువల్ల వారు బాగుపడే అవకాశాలను జారవిడుస్తున్నారు.

بَلْ إِيَّاهُ تَدْعُونَ فَيَكْشِفُ مَا تَدْعُونَ إِلَيْهِ إِنْ شَاءَ وَتَنْسَوْنَ مَا تُشْرِكُونَ ﴿٤١﴾

**41** “లేదు. (ఆ క్షణంలో) మీరు కేవలం ఆయన్నే వేడుకుంటారు. దేనికోసం మీరు వేడుకున్నారో ఆ ఆపదను ఆయన మీ నుండి తొలగించదలచుకుంటే తొలగిస్తాడు. అలాంటి సమయాలలో మీరు మాత్రం (అల్లాహ్‌కు) సహవర్తులుగా నిలబెట్టిన వారందరినీ మరచిపోతారు.”[52]

وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ مِنْ قَبْلِكَ فَأَخَذْنَاهُمْ بِالْبَأْسَاءِ وَالضَّرَّاءِ لَعَلَّهُمْ يَتَضَرَّعُونَ ﴿٤٢﴾

**42** నీకు పూర్వం ఎన్నో సమాజాల వద్దకు కూడా మేము ప్రవక్తలను పంపాము. ఆయా సమాజాలవారు అణకువను వ్యక్తపరచాలన్న ఉద్దేశంతో మేము వాళ్ళను దారిద్ర్యానికి, అనారోగ్య బాధలకు గురిచేసి పట్టుకున్నాము.

యదార్థానికి సమస్త అధికారాలు దేవుని హస్తగతమై ఉన్నాయి. ఆయన తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు. తాను కోరిన వారిని అపమార్గాన వదిలివేస్తాడు. అయితే ఆయన నిర్ణయం ఇట్టే అకారణంగా – అల్లాటప్పాగా – జరగదు. ప్రతిదీ న్యాయబద్ధంగా జరుగుతుంది. మార్గవిహీనతపై పాతుకుపోయిన మూర్ఖులను మాత్రమే ఆయన వదలిపెడతాడు. మార్గవిహీనత అనే రొంపి నుండి బయటపడి రుజుమార్గంలో రాగోరిన వారికి ఆయన తప్పకుండా సహాయపడతాడు. (మరిన్ని వివరాల కోసం అల్ బఖరా సూరాలోని 26వ ఆయతుకు వివరణను చూడండి).

52. ఈ రకమయిన ప్రశ్నలు దివ్య ఖుర్ఆన్‌లో అనేకచోట్ల వేయబడ్డాయి. (ఉదాహరణకు: అల్ బఖరా సూరాలోని 165వ ఆయతుకు వివరణ చూడండి.) దీన్నిబట్టి స్పష్టమయ్యేదేమిటంటే మనిషి మనసులో తౌహీద్ (ఏక దైవోపాసన) అనేది నాటుకుని ఉంది. అయితే మనిషి పరిసరాలకు, సావాసానికి ప్రభావితుడవటం వల్లనో, కుటుంబ ఒత్తిడి వల్లనో అంతరాత్మ ప్రబోధాన్ని అణచివేసి బహుదైవోపాసనా భావాల వెల్లువలో కొట్టుకుపోతుంటాడు. చిల్లర దేవుళ్ల ముందు తలవంచటమే గాకుండా, వాటి పేరు మీద మొక్కుకుంటాడు. కాని భయంకరమైన ఆపదలు నలువైపుల నుండీ చుట్టుముట్టినప్పుడు అతనిలోని అంతరాత్మ ఒక్కసారిగా మేల్కొంటుంది. ఆ ఘడియలో అతను పూజించే చిట్టిపొట్టి దేముళ్ళందరినీ మరచిపోయి నిజదైవాన్ని పిలుస్తాడు. మానవ నైజం వాంఛించే ఈ ‘ప్రకృతి ధర్మం’ (తౌహీద్) పైనే అతడు సదా నిలకడగా ఉంటే ఎంత బావుండు!

**43** మా తరఫున వారిపైకి శిక్ష వచ్చినప్పటికీ వారు అణకువను ఎందుకు ప్రదర్శించలేదు? పైగా వారి హృదయాలు కఠినమైపోయాయి. షైతాన్ వారి దృష్టిలో వారు చేసే పనులన్నీ మంచివే అని భ్రమపడేలా చేశాడు.[53]

فَلَوْلَا إِذْ جَاءَهُمْ بَأْسُنَا تَضَرَّعُوا وَلَٰكِنْ قَسَتْ قُلُوبُهُمْ وَزَيَّنَ
لَهُمُ الشَّيْطَانُ مَا كَانُوا يَعْمَلُونَ ﴿٤٣﴾

**44** తరువాత వారికి బోధించిన విషయాలను వారు విస్మరించినప్పుడు, మేము వారి కోసం అన్ని వస్తువుల ద్వారాలూ తెరిచాము. తమకు ప్రాప్తించిన వస్తువులపై వారు మిడిసిపడుతుండగా, అకస్మాత్తుగా మేము వారిని పట్టుకున్నాము. అప్పుడు, వారు పూర్తిగా నిరాశ చెందారు.

فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ فَتَحْنَا عَلَيْهِمْ أَبْوَابَ كُلِّ شَيْءٍ
حَتَّىٰ إِذَا فَرِحُوا بِمَا أُوتُوا أَخَذْنَاهُمْ بَغْتَةً فَإِذَا هُمْ
مُبْلِسُونَ ﴿٤٤﴾

**45** ఈ విధంగా, దుర్మార్గాలకు పాల్పడిన వారి వేరు త్రెంపబడింది. సమస్త లోకాల ప్రభువైన అల్లాహ్‌కే కృతజ్ఞతలు.[54]

فَقُطِعَ دَابِرُ الْقَوْمِ الَّذِينَ ظَلَمُوا ۚ وَالْحَمْدُ لِلَّهِ
رَبِّ الْعَالَمِينَ ﴿٤٥﴾

ఈ ఆయతు మొదట్లో 'అరఐతకుమ్' అనే పదం ఉపయోగించబడింది. ఇందులో 'కుమ్' అనేది సంబోధన నిమిత్తం వచ్చి చేరిన ప్రత్యయం. అసలు పదం 'అరఐత' మాత్రమే. 'నీవు చూశావా' అని దాని శాబ్దిక అర్థం. అయితే ఇక్కడ ఇది 'అఖ్‌బిరూనీ' (నాకు చెప్పు, తెలుపు) అన్న భావంలో ఉపయోగించబడింది.

53. జాతులు నైతికంగా అత్యంత హీనస్థితికి దిగజారిపోయి వాటి మనసులకు తుప్పు పట్టినప్పుడు దేవుని తరఫున వచ్చే హెచ్చరికలు కూడా వాటికి కనువిప్పు కలిగించలేవు. హృదయాలకు పట్టిన తుప్పు మూలంగా వారికి విషయం అర్థం కాదు. అందువల్ల వారు క్షమాభిక్ష కోరుతూ దైవసన్నిధిలో చేతులెత్తరు. దిద్దుబాటు వైపుకు వారు రానేరారు. వారి మనసులలో పశ్చాత్తాప భావం కలగదు. పైగా వారు తమ తప్పుడు పనులను సమర్థించుకోవటానికి అందమైన ఉపమానాలు ఇస్తారు. వాటి చుట్టూ సుందర వలయాన్ని అల్లటానికి ప్రయత్నిస్తారు. ఇలా చేసి తమ కర్తవ్యం నెరవేరినట్లు మనసులకు సర్దిచెప్పుకుంటూ ఉంటారు. షైతాన్ వారి పనులు వారికి ఎంతో మంచివిగా అనిపించేలా చేస్తారన్న మాటలోని అంతరార్థం ఇదే.

54. దైవప్రసాదితాలను అనుభవిస్తూ, దైవాన్నే విస్మరించిన జాతుల స్థితిగతులను అల్లాహ్

قُلْ أَرَءَيْتُمْ إِنْ أَخَذَ اللَّهُ سَمْعَكُمْ وَأَبْصَارَكُمْ وَخَتَمَ عَلَىٰ قُلُوبِكُم مَّنْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ يَأْتِيكُم بِهِ ۗ انظُرْ كَيْفَ نُصَرِّفُ الْآيَاتِ ثُمَّ هُمْ يَصْدِفُونَ ﴿٤٦﴾

**46** (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: "అల్లాహ్‌యే గనక మీ వినికిడిని, మీ చూపును పూర్తిగా తీసేసుకుని, మీ హృదయాలకు ముద్రవేస్తే, అల్లాహ్ తప్ప వాటిని మీకు తిరిగి ప్రసాదించగల మరో ఆరాధ్యుడు ఎవడున్నాడు చెప్పండి?!" మేమెన్ని విధాలుగా మా సూచనలను వారికి విశదీకరిస్తున్నామో చూడు! అయినా వారు ముఖం త్రిప్పుకుంటు న్నారు.[55]

ఈ ఆయతులో అపురూపంగా వర్ణించాడు – అలాంటి తలబిరుసులను మేము తాత్కాలికంగా కటాక్షిస్తాము. వారికోసం భోగభాగ్యాల ద్వారాలు తెరుస్తాము. వారు ఆ విలాస వస్తువులలో మునిగిపోయి, తమకు ప్రాప్తించిన కలిమిపై మిడిసిపడుతున్న సమయంలో అకస్మాత్తుగా మేము వారిని పట్టుకుని, లెక్క అడుగుతాము. ఏ ఆస్తిపాస్తుల్ని చూసుకుని వారు మురిసిపోయేవారో వాటిని జప్తు చేసుకుంటాము అని అల్లాహ్ హెచ్చరిస్తున్నాడు. ఈ విషయమే ఒక హదీసులో మహనీయ ముహమ్మద్ (స) ద్వారా ఇలా వివరించబడింది : "అవిధేయులుగా ప్రవర్తిస్తున్నప్పటికీ అల్లాహ్ ఎవరినయినా వారి అభీష్టానికనుగుణంగా అనుగ్రహిస్తుంటే, దాన్ని 'ఇస్తిద్‌రాజ్'గా (అంటే ఆయన వదులు ఇస్తున్నట్లుగా) భావించండి. తరువాత ఆయన (సఅసం) దివ్య ఖుర్ఆన్‌లోని ఈ ఆయతునే పఠించారు (ముస్నదె అహ్మద్ : సంపుటి – 4, పేజీ – 145).

దివ్య ఖుర్ఆన్‌లోని ఈ ఆయతు ద్వారానూ, ప్రవక్త (స) వారి ఈ ప్రవచనం ద్వారానూ బోధపడేదేమంటే, ప్రాపంచిక జీవితంలో వ్యక్తులుగానీ, జాతులుగానీ ఇలా సిరిసంపదలతో తులతూగుతుంటే వారు దైవప్రసన్నతను చూరగొన్నవారని భావించ నక్కరలేదు. చాలామంది ఈ విధంగా అనుకోవటమేగాక, అలాంటివారిని 'దేవుని సజ్జనదాసులు'గా కూడా వర్ణిస్తుంటారు. ఎందుకంటే దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్, "సజ్జనులైన మా దాసులే భూమికి వారసులవుతారు" అని చెప్పాడని డొంకతిరుగుడు ఫిలాసఫీ చెబుతారు. ఈ అభిప్రాయం తప్పు. అలా అనుకుంటే నేడు ప్రపంచంలో మార్గవిహీనతకు లోనై ఉన్న ఎన్నో జాతులు భౌతికంగా కీర్తి శిఖరాల అంబరాలను చుంబిస్తున్నాయి. నిజానికి ఇది వారికి సృష్టికర్త తరఫున ఇవ్వబడిన ఒక "అవకాశం మరియు పరీక్ష" మాత్రమేగానీ, దేవుని మెప్పుకు తార్కాణం కాదు. వాళ్ళ పాపాలు పండిన రోజు వాళ్ళ నిజస్వరూపం బయటపడుతుంది.

55. మనిషి శరీరావయవాల్లో ఎంతో కీలకమైనవి కళ్లు, చెవులు, హృదయం. అల్లాహ్‌యే గనక తలచుకుంటే తాను ప్రసాదించిన ఈ వస్తువులను వారి నుంచి జప్తు చేసుకో

**47** “చూడండి! ఒకవేళ మీపై అకస్మాత్తుగా గానీ, బహిరంగంగాగానీ అల్లాహ్ యొక్క శిక్ష వచ్చిపడితే దుర్మార్గులు తప్ప ఎవరు నాశనం చేయబడతారు?”[56] అని వారిని అడుగు.

قُلْ اَرَءَيْتَكُمْ اِنْ اَتٰىكُمْ عَذَابُ اللّٰهِ بَغْتَةً اَوْ جَهْرَةً هَلْ يُهْلَكُ اِلَّا الْقَوْمُ الظّٰلِمُوْنَ ﴿٤٧﴾

**48** మేము ప్రవక్తలను పంపేది, వారు శుభవార్త అందజేయటానికి, హెచ్చరించటానికి మాత్రమే.[57] కాబట్టి ఎవరు విశ్వసించి, తమ ప్రవర్తనను సరిదిద్దుకుంటారో వారికెలాంటి భయంగానీ, దుఃఖంగానీ ఉండదు.[58]

وَمَا نُرْسِلُ الْمُرْسَلِيْنَ اِلَّا مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۚ فَمَنْ اٰمَنَ وَاَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٤٨﴾

గలడు. అంటే వారిని చెవిటివారుగా చేయగలడు. కంటిచూపును పోగొట్టగలడు. గ్రాహ్యశక్తిని నిర్వీర్యం చేయగలడు. సాధారణంగా అవిశ్వాసులు ఈ అవయవాలు కలిగి ఉండి కూడా వాటిని సత్యం కోసం ఉపయోగించలేకుండా ఉంటారు. ఆ దేవుడు స్వయంగా ఎవరినయినా రక్షించదలిస్తే తప్ప, ఆయన పట్టునుంచి ఎవరూ ఎవరినీ విడిపించలేరు. ఈ విధంగా దేవుడు పెక్కు ఉపమానాల ద్వారా – కొన్నిసార్లు హెచ్చరికల ద్వారా, కొన్ని సార్లు శుభవార్తల ద్వారా – విషయాన్ని విడమరచి చెబుతూ ఉంటాడు.

56. అరబీలో **‘బగ్తతన్’** (అకస్మాత్తుగా రావటం), **‘జహ్రతన్’** (బహిరంగంగా రావటం) అనే రెండు పదాలు ఉపయోగించబడ్డాయి. అకస్మాత్తుగా ఆపద రావటమంటే రాత్రిపూట రావటమనీ, బహిరంగంగా రావటమంటే పగటిపూట రావటమనీ భావం. అందుకే సూరె యూనుస్‌లోని 50వ ఆయతులో ‘బగ్తతన్’, ‘జహ్రతన్’ అని గాకుండా ‘బయాతన్ అవ్ నహారన్’ అని చెప్పబడింది. అంటే రాత్రిపూట లేక పగటిపూట రావటమన్నమాట. అకస్మాత్తుగా వచ్చే ఆపద అంటే, ఎటువంటి ముందస్తు సూచనలు లేకుండా ఒక్కసారిగా విరుచుకుపడే ఆపద అనీ, దీనికి భిన్నంగా బహిరంగంగా వచ్చే ఆపద అంటే ముందస్తు సూచనలతో వచ్చే ఆపద అని కూడా భావం చెబుతారు. ఏమయినప్పటికీ ఈ ఆపదలు దుర్మార్గులపై, దైవాజ్ఞల్ని ధిక్కరించిన వారిపై, పాపాత్ములపై వచ్చిపడతాయి. వారిని సమూలంగా నాశనం చేసేస్తాయి.

57. దైవప్రవక్తలు దైవానికి విధేయత చూపి, మంచిపనులు చేసేవారికి అనుగ్రహభరితమైన స్వర్గం లభిస్తుందన్న శుభవార్తను వినిపిస్తారు. దైవాజ్ఞల్ని ధిక్కరించి, భూమిలో విర్రవీగే వారికి దేవుడు సిద్ధంచేసి ఉంచిన వ్యధాభరితమైన నరక శిక్ష గురించి భయపెడతారు.

**49** అయితే మా ఆయతులను అబద్ధాలని కొట్టిపారేసేవారికి, వారి అవిధేయత కారణంగా శిక్ష అంటుకుంటుంది.[59]

وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا يَمَسُّهُمُ الْعَذَابُ بِمَا كَانُوْا
يَفْسُقُوْنَ ﴿٤٩﴾

**50** ఓ ప్రవక్తా! వారికి చెప్పేయి: "నా వద్ద అల్లాహ్ ఖజానాలున్నాయని నేను మీతో అనటం లేదు. నా వద్ద అగోచర జ్ఞానం కూడా లేదు. నేను దైవదూతనని కూడా మీతో అనటం లేదు. నాపై అవతరింపజేయబడే 'వహీ'ని మాత్రమే నేను అనుసరిస్తున్నాను."[60] (ఓ ప్రవక్తా!)

قُلْ لَّآ اَقُوْلُ لَكُمْ عِنْدِيْ خَزَآئِنُ اللّٰهِ وَلَآ اَعْلَمُ الْغَيْبَ
وَلَآ اَقُوْلُ لَكُمْ اِنِّيْ مَلَكٌ ۚ اِنْ اَتَّبِعُ اِلَّا مَا يُوْحٰٓى اِلَيَّ ۚ قُلْ

58. అంటే పరలోకంలో ఎదురయ్యే స్థితిగతుల గురించి వారు అదే పనిగా భీతి చెందనవసరం లేదు. అలాగే వారు ప్రపంచంలో తమ వెనుక వదలి వచ్చిన వాటిని గురించిగాని, ప్రపంచంలో అనుభవించలేకపోయిన సౌఖ్యాల గురించి గాని బాధపడవలసిన పని ఉండదు. ఎందుకంటే ఉభయలోకాలలోనూ వారి వ్యవహారాలను చక్కదిద్దేవాడు, వారి సంరక్షకుడు, ఆ రెంటికీ యజమాని అయిన అల్లాహ్‌యే.

59. వారి శిక్షకు ప్రధాన కారణం వారి ధిక్కారి వైఖరే. అల్లాహ్ ఆజ్ఞల ముందు తలవంచడానికి నిరాకరించటం వల్లనూ, ఆయన నిషేధించిన అధర్మ కార్యాలకు నిర్భయంగా ఒడిగట్టడం వల్లనూ వారు దేవుని కోపానికి గురయ్యారు.

60. దేవుని అంతిమ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఎంతో నిర్ద్వంద్వంగా ఇలా చెప్పటంలోని ఆంతర్యం ఏమిటో కాస్త ఆలోచించండి! ఆయన (స) చెప్పదలచిందేమిటంటే, సమస్త అధికారాలు దైవాధీనమై ఉన్నాయి. దేవుని అనుమతి, ఆజ్ఞ లేకుండా నేను మీకు ఏ విషయమూ చెప్పలేను. ఆయన ఆదేశం కానంతవరకూ మీముందు ఏ అద్భుతాన్నీ చేయలేను. భవిష్యత్తులో జరగబోయేదేమిటో మీకు ఎరుకపరచడానికి నావద్ద అగోచర విషయాల జ్ఞానం లేదు. మానవాతీత శక్తుల్ని మీముందు ప్రదర్శించడానికి నేను దైవదూత (ఫరిష్తా)ను కూడా కాను. నేను కేవలం నాపై అవతరించే 'వహీ' (అల్లాహ్ వాణి)ని ఖచ్చితంగా అనుసరించే ప్రవక్తను మాత్రమే. 'వహీ' అన్నప్పుడు ఖుర్ఆన్‌తోపాటు హదీసు కూడా అందులోకి వచ్చేస్తుంది. "నాకు ఖుర్ఆన్‌తో పాటు దానివంటిదే మరొకటి కూడా ఇవ్వబడింది" అని ఆయన (స) ఒక హదీసులో చెప్పారు. ఆ దానివంటిదే మరో అంశం 'హదీసు'. అంటే మహాప్రవక్త (స) వారి ప్రబోధనలు మరియు ఆయన విధానం.

هَلْ يَسْتَوِي الْأَعْمٰى وَالْبَصِيْرُ أَفَلَا تَتَفَكَّرُوْنَ ۝٥٠

వారిని అడుగు:“గ్రుడ్డివాడు, కళ్ళున్నవాడూ – ఇద్దరూ సమానులేనా?[61] మీరు ఈ మాత్రం ఆలోచించరా?”

وَأَنْذِرْ بِهِ الَّذِيْنَ يَخَافُوْنَ أَنْ يُحْشَرُوْا إِلٰى رَبِّهِمْ لَيْسَ لَهُمْ مِّنْ دُوْنِهِ وَلِيٌّ وَّلَا شَفِيْعٌ لَّعَلَّهُمْ يَتَّقُوْنَ ۝٥١

**51** స్వయంగా తమ ప్రభువు తప్ప, తమను ఆదుకునేవారుగానీ, తమకోసం సిఫారసు చేసేవారుగాని ఉండని స్థితిలో తమ ప్రభువు దగ్గరికి హాజరు కావలసి ఉంటుందని భయపడే వారికి (ఓ ప్రవక్తా!) ఇందుమూలంగా హెచ్చరించు, దీనిద్వారా వారు భయభక్తుల వైఖరిని అవలం బించవచ్చు.[62]

وَلَا تَطْرُدِ الَّذِيْنَ يَدْعُوْنَ رَبَّهُمْ بِالْغَدٰوةِ وَالْعَشِيِّ يُرِيْدُوْنَ وَجْهَهٗ مَا عَلَيْكَ مِنْ حِسَابِهِمْ مِّنْ شَيْءٍ وَّ

**52** ఉదయం, సాయంత్రం తమ ప్రభువును ప్రార్థిస్తూ, కేవలం ఆయన ప్రసన్నతను పొందాలనుకునే వారిని నీ దగ్గరి నుండి తొలగి పొమ్మనకు. నువ్వు (వారిని తొలగి పొమ్మనటానికి) నీపై వారి లెక్క ఏ మాత్రం లేదు. అలాగే నీలెక్క

61. ఏ విధంగా గుడ్డివాడూ – కళ్లున్నవాడు సమానులు కాలేరో అదేవిధంగా దారితప్పిన వాడు – రుజుమార్గం పొందినవాడు సమానులు కాలేరు. అలాగే విశ్వాసి – అవిశ్వాసి కూడా సమానులు కాలేరు.

62. మనసులో దైవభీతి, పరలోక భీతి ఉన్నవారే హెచ్చరికలను ఖాతరు చేస్తారు. మరణానంతర జీవితంపై అసలు విశ్వాసమే లేనివారికి భయబోధ చేసి ప్రయోజనం ఏమిటి? ఎంత నచ్చజెప్పినా వారు తమ అవిశ్వాసంపైనే పాతుకుపోయి ఉంటారు. తమ పూర్వీకులు, తమ పూజ్యదైవాలు పరలోకంలో తమ కోసం సిఫారసు చేస్తారని గుడ్డిగా నమ్మే గ్రంథవహులకు, బహుదైవారాధకులకు, అవిశ్వాసులకు కూడా ఈ ఆయతులో చురక అంటించబడింది. నరకాగ్నికి అర్హులుగా ఖరారుచేయబడిన ప్రబుద్ధుల్ని ఆదుకునే వాడుగానీ, వారి గురించి సిఫారసు చేసేవాడు గాని ఆనాడు ఎవడూ ఉండడు. అయితే విశ్వాసుల కోసం దేవుని సజ్జనదాసులు దేవుని అనుమతితో సిఫారసు చేయటం సంభవమే. అంటే అవిశ్వాసుల, బహుదైవారాధకుల కోసం సిఫారసు చేసేందుకు అనుమతి లభించదు. పాపాలు చేసిన విశ్వాసులు – వారు గనక ఏకదైవోపాసకులై ఉంటే – వారికోసం సిఫారసు ఆమోదయోగ్యమవుతుంది.

కూడా వారిపై ఎంతమాత్రం లేదు. అయినప్పటికీ ఒకవేళ నువ్వు వాళ్లను తొలగిపొమ్మన్నావంటే దౌర్జన్యపరులలో చేరిపోతావు.[63]

مَا مِنْ حِسَابِكَ عَلَيْهِمْ مِّنْ شَيْءٍ فَتَطْرُدَهُمْ فَتَكُونَ مِنَ الظّٰلِمِيْنَ ﴿٥٢﴾

**53** "మా అందరిలోకీ అల్లాహ్ అనుగ్రహించినది వీళ్లనేనా!" అని వారు పలికేందుకుగాను మేము వారిలో కొందరిని మరికొందరి ద్వారా పరీక్షించాము.[64] కృతజ్ఞతా భావంతో మెలిగే వారిని అల్లాహ్ ఎరుగడా ఏమిటీ?![65]

وَكَذٰلِكَ فَتَنَّا بَعْضَهُمْ بِبَعْضٍ لِّيَقُوْلُوْٓا اَهٰٓؤُلَآءِ مَنَّ اللّٰهُ عَلَيْهِمْ مِّنْۢ بَيْنِنَا ؕ اَلَيْسَ اللّٰهُ بِاَعْلَمَ بِالشّٰكِرِيْنَ ﴿٥٣﴾

63. నిరాధార జీవులు, నిరుపేదలైన ముస్లింలు ఎంతో వినమ్రతతో, చిత్తశుద్ధితో రేయింబవళ్లు తమ ప్రభువును ప్రార్థిస్తున్నారు. అయితే వారు పొద్దస్తమానం దైవప్రవక్త (స) చుట్టూ గుమిగూడి ఉండటం మక్కాలోని ముష్రిక్కులకు సహించరానిదిగా ఉండేది. "ఓ ముహమ్మద్ (స)! నీ చుట్టూ గుమిగూడి ఉండే ఈ దరిద్రులను నువ్వు కాస్త దూరం జరిపితే మేము నీతో కలసి సంభాషించడానికి వీలుంటుంది" అని ఈ శ్రీమంతులు, సర్దారులు కోరేవారు. ఈ నేపథ్యంలో అల్లాహ్ తన ప్రవక్తను అప్రమత్తం చేస్తున్నాడు : ఓ ప్రవక్తా! ఈ 'గొప్పోళ్ళ' కోసం, నిన్ను అమితంగా అభిమానించే పేద సహచరులను దూరం చేసుకోకు. ఒకవేళ నువ్వు గనక అలా చేశావంటే అది నీ హోదాకు ఏమాత్రం శోభించదు. పైగా అదొక అన్యాయంతో కూడిన చర్య. కనుక నువ్వు అన్యాయపరుల సరసన నిలబడకు అని అల్లాహ్ హెచ్చరించాడు.

సభ్య సమాజ సభ్యులకు ఈ వచనంలో గొప్ప హితోపదేశం ఉంది. సమాజంలో ఆస్తి అంతస్థులు లేని వారిని చిన్నచూపు చూడటం, వారికి ఆమడదూరాన మసలు కోవటం, వారు ఒక దారిగుండా వస్తుంటే తాము మరో దారిగుండా వెళ్ళిపోవటం, వారితో తెగత్రెంపులు చేసుకోవటం వివేకం, విజ్ఞత కాదు. ఇలాంటి చేష్టలకు అజ్ఞానులు మాత్రమే పాల్పడతారు. విశ్వాసులు ఎన్నడూ ఇలా చేయరు. విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు. వారు పేదవారైనా, నిరాశ్రయులైనా ఒండొకరి పట్ల నిష్కల్మషమైన ప్రేమాభిమానాలు కలిగి ఉంటారు.

64. తొలికాలంలో నిరుపేదలు, బానిసలు, దళితులే ఎక్కువమంది ఇస్లాం స్వీకరించారు. ఈ విషయం సమాజంలోని శ్రీమంతులకు, అయ్యవార్లకు మింగుడు పడలేదు. తమ అధీనంలో ఉన్న ఇలాంటి పేద ముస్లింలను చూసి వారు వేళాకోళం చేసేవారు. పగలబడి నవ్వేవారు. వారిని వేధించి వికటాట్టహాసం చేసేవారు. "ఏమిటీ,

وَإِذَا جَاءَكَ الَّذِينَ يُؤْمِنُونَ بِآيَاتِنَا فَقُلْ سَلَامٌ عَلَيْكُمْ كَتَبَ
رَبُّكُمْ عَلَىٰ نَفْسِهِ الرَّحْمَةَ أَنَّهُ مَنْ عَمِلَ مِنْكُمْ سُوءًا بِجَهَالَةٍ
ثُمَّ تَابَ مِنْ بَعْدِهِ وَأَصْلَحَ فَأَنَّهُ غَفُورٌ رَحِيمٌ ﴿٥٤﴾

**54** (ఓ ప్రవక్తా!) మా ఆయతులను విశ్వసించేవారు నీ వద్దకు వచ్చినప్పుడు, "మీపై సలామ్! (శాంతి కలుగుగాక!)[66] దయ చూపటాన్ని మీ ప్రభువు తన కోసం విధిగా లిఖించుకున్నాడు.[67] మీలో ఎవరయినా అజ్ఞానం వల్ల ఏదన్నా చెడు పని చేసి, తరువాత పశ్చాత్తాపం చెంది, దిద్దుబాటుకు ప్రయత్నిస్తే అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా దయజూపేవాడు"[68] అని చెప్పు.

దైవకటాక్షానికి అర్హులుగా కనిపించింది ఈ చిల్లర మనుషులేనా?" అని ఎగతాళి చేసేవారు. ఈమాన్ (విశ్వాసం) మరియు దీన్ (ఇస్లాం ధర్మం) నిజంగా దేవుని మహోపకారమై ఉంటే అది అందరికన్నా ముందు తమపై అవతరించాల్సింది అన్నది ఈ అయ్యవార్ల అభిమతం. దివ్య ఖుర్ఆన్లో మరోచోట కూడా వారు ఈ విధంగా పలికినట్లు చెప్పబడింది : "నిజంగా ఇది మంచి విషయమే అయితే దీన్ని విశ్వసించే విషయంలో వీళ్లు మాకంటే ముందుకు పోగలిగేవారు కాదు" (అల్ అహ్ఖాఫ్–11). అంటే ఈ బడుగు జనులకంటే ముందు తామే ముస్లింలయ్యేవారమన్నది వారి ఉద్దేశం.

65. అల్లాహ్ బాహ్యంలోని తళుకుబెళుకులను, ఆర్భాటం అట్టహాసాన్ని, ఠీవీ దర్పాన్ని చూడడు. మనిషిలోని కృతజ్ఞతా భావాన్ని, అణకువను మాత్రమే చూస్తాడు. గుండెల్లో గూడుకట్టుకుని ఉన్న భావాలను ఆయన బాగా ఎరిగినవాడు. ఎవరి మనసులో నిష్కల్మషమైన కృతజ్ఞతా భావం ఉందో, మరెవరు కపట నాటకమాడుతున్నారో ఆయనకు పూర్తిగా తెలుసు. అందుకే ఆయన కృతజ్ఞతాభావం నిండిన త్యాగధనులకు విశ్వాస భాగ్యాన్ని ప్రసాదించాడు. హదీసులో పేర్కొనబడినట్లు : "అల్లాహ్ మీ రంగును, రూపురేఖలను చూడడు. ఆయనైతే మీ మనసులను, మీ కర్మలను చూస్తాడు" (సహీహ్ ముస్లిం : కితాబుల్ బిర్ర్).

66. అంటే, వారికి 'సలామ్' చేసి లేదా వారి సలామ్కు ప్రతిసలామ్ చేసి వారియెడల మర్యాదగా వ్యవహరించు.

67. అంటే, దేవుని పట్ల కృతజ్ఞతా భావంతో ఉండే దాసులను కరుణించాలని అల్లాహ్ నిశ్చయించుకున్నాడు అన్న శుభవార్తను విశ్వాసులకు వినిపించు. హదీసులో సెలవీయబడినట్లు; అల్లాహ్ విశ్వమండలాన్ని సృష్టించిన తర్వాత అర్ష్ అనే తన

وَكَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ وَلِتَسْتَبِيْنَ سَبِيْلُ الْمُجْرِمِيْنَ ﴿٥٥﴾

**55** ఈ విధంగా మేము, అపరాధులు ఎంచుకున్న మార్గం ఎలాంటిదో విదిత మయ్యేందుకుగాను ఆయతులను విడమరచి చెబుతుంటాము.

قُلْ اِنِّيْ نُهِيْتُ اَنْ اَعْبُدَ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ؕ قُلْ لَّاۤ اَتَّبِعُ اَهْوَآءَكُمْ ۙ قَدْ ضَلَلْتُ اِذًا وَّمَاۤ اَنَا مِنَ الْمُهْتَدِيْنَ ﴿٥٦﴾

**56** (ఓ ప్రవక్తా!) “అల్లాహ్‌ను వదలి మీరు పిలిచే ఇతరులకు దాస్యం చేయటం నాకు నిషేధించబడింది” అని వారికి చెప్పేయి. “నేను మీ కోర్కెలను అనుసరించను. ఒకవేళ నేనలా చేసినట్లయితే మార్గ విహీనతకు లోనై పోతాను. సన్మార్గాన నడిచే వారిలో ఉండను”[69] అని (కూడా) వారికి చెప్పు.

قُلْ اِنِّيْ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَكَذَّبْتُمْ بِهٖ ؕ مَا عِنْدِيْ مَا

**57** ఇంకా ఇలా చెప్పు : “నా వద్ద నా ప్రభువు తరఫున ఒక ప్రమాణం ఉంది.[70] మీరేమో దాన్ని అసత్యమని త్రోసిపుచ్చు

ఆసనంపై ఇలా లిఖించాడు : “నా కారుణ్యం, నా ఆగ్రహాన్ని మించి ఉంటుంది” (సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం).

68. ఈ వాక్యంలో కూడా విశ్వాసులకు శుభవార్త ఉంది. ఎందుకంటే అవివేకం వల్ల ఏదన్నా అపరాధానికి ఒడిగట్టినప్పుడు లేదా మానవ సహజమైన దౌర్బల్యం మూలంగా తమ వల్ల ఏదన్నా తప్పు జరిగిపోయినప్పుడు వెంటనే తప్పును తెలుసుకుని పశ్చాత్తాప భావంతో కుమిలిపోవటం, తప్పును సరిదిద్దుకోవటం విశ్వాసుల లక్షణం. అంతేగాని వారు తమ తప్పుడు పనిని సరైనదిగా సమర్థించుకోవడానికి పిడివాదం చేయటం, ఎదుటివారిని బుకాయించటం వంటివి చేయరు. తమ తప్పుల నుంచి పలాయనం చిత్తగించే ప్రయత్నం కూడా చేయరు.

69. అంటే – మీలాగానే నేను కూడా అల్లాహ్ దాస్యాన్ని కాదని, మీ అడుగులకు మడుగులొత్తుతూ, దైవేతరుల దాస్యాన్ని మొదలెడితే నేను కూడా మార్గభ్రష్టుణ్ణి అయిపోవటం ఖాయం. దీని భావమేమిటంటే దైవేతరుల దాస్యం అన్నిటికన్నా పెద్ద అపమార్గం. కాని దురదృష్టవశాత్తూ ఈ అపమార్గం సర్వసామాన్యమైపోయి ఉంది. ముస్లింలలో సయితం పెక్కుమంది ఈ అపమార్గానికి లోనై ఉన్నారు – అల్లాహ్ వారికి సన్మార్గం చూపుగాక!

تَسْتَعْجِلُونَ بِهِ إِنِ الْحُكْمُ إِلَّا لِلَّهِ يَقُصُّ الْحَقَّ وَهُوَ خَيْرُ الْفَاصِلِينَ ﴿٥٧﴾

తున్నారు. దేనికోసం మీరు తొందర పెడుతున్నారో అది నా దగ్గరలేదు. నిర్ణయాధికారం అల్లాహ్‌కు తప్ప మరెవరికీ లేదు.[71] ఆయన సత్యాన్ని తెలియపరుస్తాడు.[72] అందరికన్నా ఉత్తమమైన తీర్పరి ఆయనే."

قُل لَّوْ أَنَّ عِندِي مَا تَسْتَعْجِلُونَ بِهِ لَقُضِيَ الْأَمْرُ بَيْنِي وَبَيْنَكُمْ وَاللَّهُ أَعْلَمُ بِالظَّالِمِينَ ﴿٥٨﴾

**58** "మీరు తొందరపెట్టే ఆ వస్తువే గనక నా దగ్గర ఉండి ఉంటే మీకూ – నాకూ మధ్య ఈ పాటికి వ్యవహారం తేలిపోయి ఉండేది.[73] దుర్మార్గుల గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

70. ఇక్కడ 'ప్రమాణం' (బయ్యినతున్) అంటే భావం 'వహీ' ద్వారా దైవప్రవక్త (సఅసం)పై అవతరించిన షరీయతు – ఇస్లామీయ షరీయతు. అందులో ఏకదైవారాధన కీలకమైనది. "అల్లాహ్ మీ రూపురేఖలను చూడడు, మీ సిరిసంపదలను చూడడు. ఆయన కేవలం మీ హృదయాలను, మీ ఆచరణలను మాత్రమే చూస్తాడు." (సహీహ్ ముస్లిం, ముస్నదె అహ్మద్).

71. సమస్త విశ్వవ్యవస్థకు అల్లాహ్‌యే సార్వభౌమాధికారి. వ్యవహారాలన్నీ ఆయన చేతిలోనే ఉన్నాయి. శీఘ్రంగా దైవశిక్ష మీపై అవతరించాలనీ, దాన్నిబట్టే నేను సత్యవంతుడనో కానో ఖరారవుతుందని మీరు డిమాండు చేస్తున్నారు కదూ! ఈ నిర్ణయాధికారం కూడా దైవాధీనమై ఉంది. ఆయనే గనక తలచుకుంటే మీ మనోరథాన్ని ఈడేరుస్తూ మీపై తొందరగానే శిక్షను అవతరింపజేసి మిమ్మల్ని అప్రమత్తుల్ని చేయగలడు. లేదా తన ప్రణాళికను అనుసరించి మీకు గడువును కూడా ఇవ్వగలడు. ఇందులో నా నిర్ణయానికి ఎలాంటి ప్రమేయం లేదు అన్న విషయాన్ని దేవుడు తన ప్రవక్త (స) ద్వారా విశదపరచాడు.

72. మూలంలో **'యఖుస్సు'** అని ఉంది. ఇది 'ఖససున్' నుంచి వచ్చిన పదం. కనుక యఖుస్సు అంటే సత్య విషయాలు తెలుపుతాడు అని అర్థం. అయితే 'యఖుస్సు' అనేది 'ఖస్స అసరహూ' నుంచి కూడా కావచ్చు. ఖస్స అసరహూ అంటే అనుసరించటం, వెనుక నడవటం. దాని ప్రకారం పై ఆయతులో 'యఖుస్సుల్ హఖ్ఖ' అంటే అల్లాహ్ సత్యబద్ధంగా తీర్పులు చెబుతాడని భావం (ఫత్‌హుల్ ఖదీర్).

73. ప్రవక్త (స) గారి మాటల్లోని అంతరార్థం ఏమిటంటే; తాను కోరినంతనే దేవుడు

**59** అగోచరాల తాళం చెవులు, (ఖజా నాలు) అల్లాహ్ వద్దనే ఉన్నాయి. అల్లాహ్‌కు తప్ప ఇతరులెవరికీ వాటి గురించి తెలీదు. భూమిలోనూ, సముద్రా లలోనూ ఉన్న వస్తువులన్నింటి గురించి ఆయనకు తెలుసు. రాలే ఆకు కూడా ఆయనకు తెలీకుండా ఉండదు. నేలలోని చీకటి పొరలలో పడే ఏ గింజ అయినా – పచ్చిది, ఎండినది ఏది పడినా – స్పష్టమైన గ్రంథంలో నమోదై ఉంది.[74]

وَعِندَهُۥ مَفَاتِحُ ٱلْغَيْبِ لَا يَعْلَمُهَآ إِلَّا هُوَ وَيَعْلَمُ مَا فِى ٱلْبَرِّ وَٱلْبَحْرِ وَمَا
تَسْقُطُ مِن وَرَقَةٍ إِلَّا يَعْلَمُهَا وَلَا حَبَّةٍ فِى ظُلُمَٰتِ ٱلْأَرْضِ وَلَا رَطْبٍ
وَلَا يَابِسٍ إِلَّا فِى كِتَٰبٍ مُّبِينٍ ﴿٥٩﴾

శిక్షను అవతరింపజేస్తే లేక శిక్షించే అధికారం తనకు ఇచ్చేస్తే, మీరు హడావిడి చేస్తున్న ఆ శిక్ష ఎప్పుడో మీ కథను కంచికి చేర్చి ఉండేది. కాని ఈ వ్యవహారమంతా దేవుని చేతుల్లో ఉంది. అంతా ఆయన నిర్ధారించిన ప్రణాళిక ప్రకారం జరుగుతోంది. కాబట్టి నేను ఎప్పుడంటే అప్పుడు ఆ శిక్షను అవతరింపజేయమని దైవాన్ని అభ్యర్థించ లేను. అలాంటి శిక్షను నా తరఫున విధించే అధికారం కూడా నాకు లేదు.

**గమనిక :** హదీసు ప్రకారం ఒకానొక సందర్భంలో దైవాజ్ఞపై పర్వతాల దూత మహా ప్రవక్త (స) సన్నిధికి వచ్చి, "తమరు సెలవిస్తే ఇక్కడి జనులందరినీ రెండు పర్వతాల మధ్య నుజ్జు నుజ్జు చేసేస్తాన"ని అన్నాడు. దానికి దైవప్రవక్త (సఅసం), "వద్దొద్దు. వీళ్లు విశ్వసించకపోయినా వీళ్ళ తరువాతి తరం వారిలోనయినా దేవుడు తనను ఆరాధించేవారిని, తనకు సాటి కల్పించకుండా ఉండేవారిని పుట్టిస్తాడన్న ఆశ నాకుంది" అని అన్నారు (సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం). స్థూలదృష్టితో చూస్తే ఈ హదీసు దివ్య ఖుర్ఆన్‌లోని ఈ ఆయతుకు వ్యాఘాతంగా కనిపిస్తుంది. కాని ఇక్కడ గమనించవలసిన ముఖ్య విషయమేమిటంటే, ఈ ఆయతులో "శిక్ష అవతరింప జెయ్యమని కోరినంతనే శిక్ష అవతరించదు" అని చెప్పబడింది. అయితే హదీసులో– దైవప్రవక్త (స) శిక్షను కోరక పోయినప్పటికీ ఆ తెగవారి దురుసుతనానికి ఆగ్రహించి వారిపై శిక్షను అవతరింపజెయ్యాలని సంకల్పించాడు. కాని తన పట్ల ఎంతో అవమాన కరంగా ప్రవర్తించిన బనూ సఖీఫ్‌ను శిక్షించడానికి దైవప్రవక్త (స) సుముఖతను వ్యక్తం చేయలేదు. పైగా తాయఫ్ వాసులైన ఆ తెగవారి శ్రేయాన్ని అభిలషించారు. దైవప్రవక్తలు మానవుల శ్రేయోభిలాషులు, మహోపకారులు అయి ఉంటారన్న దానికి ఇదొక మచ్చుతునక.

74. **'కితాబున్ ముబీన్'** (స్పష్టమయిన గ్రంథం) అంటే 'లౌహె మహ్‌ఫూజ్' అని భావం. అగోచరాల జ్ఞాని అల్లాహ్ మాత్రమేననీ, సమస్త ఖజానాల, నిధుల తాళం చెవులు

**60** ఆయనే రాత్రిపూట (ఒకింత) మీ ఆత్మలను స్వాధీనం చేసుకుంటాడు.[75] పగటిపూట మీరు చేసేదంతా ఆయనకు తెలుసు. మళ్లీ ఆయన నిర్ధారిత సమయాన్ని పూర్తిచేయడానికి[76] మిమ్మల్ని అందులో మేల్కొలుపుతున్నాడు.[77] ఆ తర్వాత మీరంతా ఆయన వైపుకే మరలి పోవలసి ఉన్నది.[78] ఆ తరువాత మీరు చేస్తూ ఉండిన కర్మలన్నింటినీ ఆయన మీకు తెలుపుతాడు.

وَهُوَ الَّذِي يَتَوَفَّاكُم بِاللَّيْلِ وَيَعْلَمُ مَا جَرَحْتُم بِالنَّهَارِ ثُمَّ يَبْعَثُكُمْ فِيهِ لِيُقْضَىٰ أَجَلٌ مُّسَمًّى ۖ ثُمَّ إِلَيْهِ مَرْجِعُكُمْ ثُمَّ يُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٦٠﴾

ఆయన అధీనంలోనే ఉన్నాయని ఈ వచనం ద్వారా అవగతమవుతున్నది. అందువల్ల సత్య తిరస్కారులపై, ముష్రిక్కులపై శిక్ష ఎప్పుడు అవతరిస్తుంది? అన్న విషయం కూడా ఆయనకు మాత్రమే తెలుసు. ఆయన సమయోచితంగా ఆ నిర్ణయం గైకొంటాడు. అగోచరాల (రహస్య విషయాల) తాళం చెవులు అయిదు రకాలుగా ఉంటాయని హదీసు ద్వారా కూడా మనకు తెలుస్తోంది: 1. ప్రళయం ఎప్పుడు వస్తుంది? 2. వర్షం ఎప్పుడు, ఎక్కడ కురుస్తుంది? 3. మాతృగర్భంలో పెరిగే శిశువు స్థితిగతులు 4. రేపు సంభవించబోయే సంఘటనలు ఏమిటి? 5. మృత్యువు ఎప్పుడు, ఎక్కడ వస్తుంది? ఈ అయిదు విషయాల జ్ఞానం అల్లాహ్‌కు తప్ప వేరితరులకు లేదు (సహీహ్ బుఖారీ : అల్ అన్ఆమ్ సూరా వ్యాఖ్యానం).

75. ఈ ఆయతులో 'నిద్ర'ను 'మృత్యువు' (వఫాత్)గా అభివర్ణించటం గమనార్హం. అందుకే నిద్రను 'వఫాతె అస్గర్' (చిన్న తరహా మరణం) గానూ, మృత్యువును 'వఫాతె అక్బర్' (పెద్ద తరహా మరణం) గానూ వ్యవహరిస్తారు. వఫాత్‌కు సంబంధించిన మరింత వివరణ కోసం ఆలి ఇమ్రాన్ సూరా 55వ వచనానికి ఇవ్వబడిన వ్యాఖ్యానాన్ని చూడండి.

76. అంటే దైనందిన కార్యకలాపాలు పూర్తిచేసుకోవటానికి మనిషిని చిన్నపాటి మరణావస్థ నుంచి మేల్కొలిపి 'జీవితాన్ని' ప్రసాదిస్తాడు. ఈ జీవన్మరణాలు మనిషిని 'మృత్యువు' కబళించే వరకూ అనుదినం వస్తూనే ఉంటాయి. మరణానంతర జీవితంపై సంశయంలో పడి ఉన్న ప్రబుద్ధులకు ఈ ఆయతు ఒక గుణపాఠం వంటిది.

77. అంటే పగటిపూట – తెల్లవారగానే – మీ ఆత్మలను మీకు తిరిగి అప్పగిస్తున్నాడు.

78. అంటే – ప్రళయదినం వచ్చినప్పుడు చచ్చిన వారంతా మళ్లీ బ్రతికి దేవుని సమక్షంలో హాజరుకావలసి ఉంది.

**61** ఆయన తన దాసులపై తిరుగులేని ఆధిపత్యం గలవాడు. ఆయన మీపై కావలి వాళ్ళను పంపుతాడు. చివరకు మీలో ఎవరికయినా మరణ ఘడియ సమీపిస్తే, మేము పంపిన దూతలు అతని ఆత్మను స్వాధీనం చేసుకుంటారు. (ఈ విధి నిర్వహణలో) వారెలాంటి నిర్లక్ష్యం చేయరు.[79]

وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهِ وَيُرْسِلُ عَلَيْكُمْ حَفَظَةً حَتَّىٰ إِذَا جَاءَ أَحَدَكُمُ الْمَوْتُ تَوَفَّتْهُ رُسُلُنَا وَهُمْ لَا يُفَرِّطُونَ ﴿٦١﴾

**62** ఆపైన అందరూ తమ అసలు యజమాని అయిన అల్లాహ్ సన్నిధికి తీసుకురాబడతారు.[80] బాగా వినండి! నిర్ణయాధికారం అల్లాహ్‌దే. ఆయన బహువేగంగా లెక్క తీసుకుంటాడు.

ثُمَّ رُدُّوا إِلَى اللَّهِ مَوْلَاهُمُ الْحَقِّ أَلَا لَهُ الْحُكْمُ وَهُوَ أَسْرَعُ الْحَاسِبِينَ ﴿٦٢﴾

79. తమకు కేటాయించబడిన బాధ్యతను నిర్వర్తించటంలో దైవదూతలు ఏమాత్రం అలసత్వానికి, మరుపుకు లోనవరు. ప్రాణం తీసుకునే దూత తన విధిని ఖచ్చితంగా నిర్వహిస్తాడు. చనిపోయే వ్యక్తి గనక సజ్జనుడు అయివుంటే అతని ఆత్మను (ప్రాణాన్ని) "ఇల్లియ్యీన్"కు, దుష్టుడు అయివుంటే అతని ఆత్మను "సిజ్జీన్"కు పంపుతాడు.

80. అల్లాహ్ సన్నిధికి "తేబడేది" ఎవరు? అంటే ప్రాణం తీసుకుని దైవసన్నిధికి వెళ్ళే దైవదూతలు అని కొందరు అభిప్రాయపడ్డారు. మానవులంతా ఇందులోకి వస్తారని మరికొంతమంది విద్వాంసులు భావిస్తున్నారు. దీని భావమేమిటంటే పునరుత్థాన దినాన అందరూ ప్రళయదిన అధినేత అయిన అల్లాహ్ సమక్షంలో హాజరుపరచ బడతారు. అందరి వ్యవహారాన్ని ఆయన తేలుస్తాడు. ప్రాణం తీసుకునే దైవదూత గురించి ప్రస్తావించినప్పుడు బహువచనం ప్రయోగించబడింది. అంటే – ప్రాణం తీసుకునే దైవదూత ఒకరికన్నా ఎక్కువమంది ఉంటారని ఆయతును బట్టి బోధపడుతోంది. ఈ నేపథ్యంలో కొంతమంది వ్యాఖ్యాతలు ఏమంటారంటే, ప్రాణం తీసుకునే విషయం అల్లాహ్‌కు కూడా వర్తిస్తుంది. ఉదాహరణకు దివ్య ఖుర్ఆన్‌లోని ఈ ఆయతులో ఇలా ఉంది – "జనుల మరణ సమయంలో అల్లాహ్ వారి ఆత్మలను కైవసం చేసుకుంటాడు" (జుమర్ – 42).

కాగా; ప్రాణం తీసుకునే దైవదూత వైపుకు కూడా ఇది సూచించబడింది. ఉదాహరణకు ఖుర్ఆన్‌లోనే వేరొకచోట ఇలా అనబడింది : వారికి ఇలా చెప్పు: "మీకోసం నిర్ధారించబడిన మృత్యుదూత మీ ఆత్మలను స్వాధీనం చేసుకుంటాడు. ఆ తరువాత మీరు మీ ప్రభువు వైపుకు మరలించబడతారు" (అస్ సజ్‌దహ్ – 11).

**63** (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: “భూసముద్రాలపై అలుముకున్న చీకట్లలో నుండి మిమ్మల్ని రక్షించేవాడెవడు? ‘ఆయన గనక మమ్మల్ని ఈ ఆపదనుంచి రక్షిస్తే మేము తప్పకుండా కృతజ్ఞులమై ఉంటామ’ని కదు దీనంగా, లోలోపలే మీరు ఎవరిని వేడుకుంటారు?”

قُلْ مَنْ يُّنَجِّيْكُمْ مِّنْ ظُلُمٰتِ الْبَرِّ وَالْبَحْرِ تَدْعُوْنَهٗ تَضَرُّعًا وَّخُفْيَةً ۚ لَئِنْ اَنْجٰىنَا مِنْ هٰذِهٖ لَنَكُوْنَنَّ مِنَ الشّٰكِرِيْنَ ﴿٦٣﴾

**64** “ఈ విపత్తు నుండీ, అన్ని రకాల దుఃఖాల నుండీ మీకు విముక్తి నొసగేవాడు అల్లాహ్‌యే. అయినాసరే మీరు (మేలును మరిచిపోయి) షిర్కుకు ఒడిగడతారు!” అని చెప్పు.

قُلِ اللّٰهُ يُنَجِّيْكُمْ مِّنْهَا وَمِنْ كُلِّ كَرْبٍ ثُمَّ اَنْتُمْ تُشْرِكُوْنَ ﴿٦٤﴾

**65** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : “మీ పై నుండి గానీ,[81] మీ పాదాల క్రింది నుంచి గానీ[82] మీపైకి శిక్షను తెచ్చే, లేదా మిమ్మల్ని

قُلْ هُوَ الْقَادِرُ عَلٰٓى اَنْ يَّبْعَثَ عَلَيْكُمْ عَذَابًا مِّنْ فَوْقِكُمْ

అనేకమంది దైవదూతలకు కూడా ఇది అన్వయించబడింది. నిసా సూరాలోని 97వ వచనం, అల్ అన్ఆమ్ సూరాలోని 93వ వచనం ఈ విషయాన్ని సమర్థిస్తున్నాయి. వాస్తవానికి సర్వాధికారాలు కలవాడు, సమస్త కార్యాల నిర్వహణకు మూలం అల్లాహ్‌యే. ఇక పెక్కుమంది దైవదూతల సంగతేమిటి? అని అంటారేమో! వారంతా మలకుల్ మౌత్ (మృత్యుదూత)కు సహాయకులు. వారు నరాల ద్వారా, బృహద్ధమని నాళాల ద్వారా ఆత్మలు స్వాధీనం చేసుకుంటారు.

ఇకపోతే; మృత్యుదూత. అతడు ఆఖరిలో ప్రాణాలు తీసుకుని ఊర్ధ్వలోకాల వైపుకు సాగిపోతాడు (తఫ్సీర్ రూహుల్ మఆనీ: సంపుటి – 5, పేజీ – 125).

హాఫిజ్ ఇబ్నె కసీర్, ఇమామ్ షౌకానీ మరియు అధిక సంఖ్యాక విద్వాంసులు ‘మృత్యుదూత’ మాత్రం ఒక్కడే ఉంటాడనీ, సజ్దా సూరాలోని 11వ ఆయతు దీనికి ప్రబల తార్కాణమని అంటున్నారు. ముస్నదె అహ్మద్ (4వ సంపుటి, 287వ పుట) లోని హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) హదీసు ద్వారా కూడా దీనికి సమర్థన లభిస్తోంది. ఇకపోతే ‘మృత్యుదూతలు’ అని బహువచన పదం ఉపయోగించటానికి కారణం – ఈ దూతలు అసలు మృత్యుదూతకు సహాయకులుగా ఉంటారన్నమాట! మరికొన్ని ఉల్లేఖనాల్లో మలకుల్ మౌత్ (మృత్యుదూత) పేరు ‘ఇజ్రాయీల్’ అని చెప్పబడింది (తఫ్సీర్ ఇబ్నె కసీర్ – అలిఫ్ లామ్ మీమ్ అస్సజ్దహ్). వాస్తవం అల్లాహ్‌కే తెలుసు.

أَوْ مِن تَحْتِ أَرْجُلِكُمْ أَوْ يَلْبِسَكُمْ شِيَعًا وَيُذِيقَ بَعْضَكُم
بَأْسَ بَعْضٍ ۗ انظُرْ كَيْفَ نُصَرِّفُ الْآيَاتِ لَعَلَّهُمْ يَفْقَهُونَ ٦٥

వర్గాలుగా విడగొట్టి ఒకరి తడాఖాను ఇంకొకరికి చూపించే[83] శక్తి కూడా ఆయనే కలిగి ఉన్నాడు." వారు వాస్తవాన్ని గ్రహించ గలందులకు ఏ విధంగా మేము సూచనలను పలు రీతులుగా వివరిస్తు న్నామో చూడు!

81. పైనుంచి శిక్ష రావటమంటే ఆకాశం నుంచి కురిసే అతివృష్టి, పెనుగాలులు, వడగళ్ళవాన, రాళ్లవర్షం మొదలగునవి. అలాగే నియంతలైన పరిపాలకులు, దుర్మార్గులైన అధికారుల ద్వారా జరిగే దౌర్జన్యం కూడా కావచ్చు.

82. పాదాల క్రింద నుంచి శిక్ష రావటమంటే అర్థం వరదలు, ఉప్పెనలు వచ్చి ధనప్రాణ నష్టం సంభవించటం, భూకంపాలు రావటం, నేలలో కూరుకుపోవటం ఇత్యాదివి. అలాగే తమ చేతిక్రింద ఉండే దిగువ స్థాయి నౌకర్ల, బానిసల, పాలేర్ల చేత మనిషి సతాయించబడటం, వాళ్ల అవినీతి మూలంగా మనిషి ఆర్జించినదంతా పోగొట్టుకుని రోడ్డున పడటం కూడా ఇందులోకి రావచ్చు.

83. దేవుడు ఏ జాతినయినా హెచ్చరించదలచినప్పుడు ఆయన పంపే శిక్షలు (ఆపదలు) రకరకాలుగా ఉంటాయి. ఆ జాతి ప్రజల వ్యవహారాల్లో స్పష్టత లేకుండా పోతుంది. తత్ఫలితంగా ప్రజలు సంశయానికి, సందిగ్ధానికి లోనై వర్గాలుగా, తెగలుగా, ముఠాలుగా చీలిపోతారు. ఒక వర్గం ఇంకో వర్గాన్ని తూలనాడటం మొదలెడుతుంది. ఒకరింకొకరి ద్వారా వేధించబడుతుంటారు. హదీసులో ఇలా ఉంది: తాను మూడు విషయాల కోసం అల్లాహ్‌ను ప్రార్థించానని మహాప్రవక్త (సఅసం) చెప్పారు : 1. నా అనుచర సమాజం ముంపుకు గురై నాశనం చేయబడకూడదు. 2. సర్వత్రా కరువు కాటకాలు ఏర్పడి అంతమవకూడదు. 3. వారు పరస్పరం తగవులకు, కుమ్ములాటలకు లోను కాకూడదు. ఈ మూడు వేడుకోళ్ళలో అల్లాహ్ మొదటి రెండింటిని ఆమోదించాడు. మూడవ వేడుకోలు చేయటంపై దేవుడు తనను వారించాడని ఆయన (స) తెలిపారు (సహీహ్ ముస్లిం – 2216). అంటే ముహమ్మద్ (సఅసం) అనుచర సమాజంలో విభేదాలు ఉంటాయనీ, వారిలో చీలిక వస్తుందని, దానికి కారణం దేవుని అవిధేయులుగా మారి ఖుర్ఆన్ హదీసుల పట్ల ప్రజలు వైముఖ్య ధోరణి కనబరచటమే అవుతుందని అల్లాహ్‌కు తెలుసు. చెప్పొచ్చేదేమంటే జాతుల నీతీనడవడికలలో పొడసూపే పరిణామాలుగానీ, వారిపైకి నిరంతరం వచ్చిపడే ఆపదలు గానీ దైవసంప్రదాయం ప్రకారం సంభవిస్తూ ఉంటాయి. ఈ ఆనవాయితీలో మార్పు రావటం సాధ్యపడదు. "నీవు అల్లాహ్ సంప్రదాయంలో మార్పును

**66** వాస్తవానికి అది సత్యమైనా, నీ జాతి దాన్ని అసత్యమని తిరస్కరిస్తోంది.[84] “మీపై నేను కాపరిగా నియమించ బడలేదు”[85] అని (ప్రవక్తా!) వారికి చెప్పు.

وَكَذَّبَ بِهِ قَوْمُكَ وَهُوَ الْحَقُّ قُلْ لَسْتُ عَلَيْكُمْ بِوَكِيلٍ ﴿٦٦﴾

**67** ప్రతి ఒక్క వార్తకు (అనగా అది జరగటానికి) ఒక సమయం నిర్ధారితమై ఉంది. త్వరలోనే మీకు తెలిసిపోతుంది.

لِكُلِّ نَبَإٍ مُسْتَقَرٌّ وَسَوْفَ تَعْلَمُونَ ﴿٦٧﴾

**68** (ఓ ప్రవక్తా!) మా ఆయతులలో లోపాలు వెతికేవారిని నీవు చూసినప్పుడు, వారు (దీనిని వదలి) ఇతర విషయాలపై మాట్లాడనంత వరకూ వారి మధ్య ఉండకు. ఒకవేళ షైతాను నిన్ను మరుపుకు గురిచేస్తే, జ్ఞాపకం వచ్చిన మీదట ఆ దుర్మార్గుల మధ్యన కూర్చోకు.[86]

وَإِذَا رَأَيْتَ الَّذِينَ يَخُوضُونَ فِي آيَاتِنَا فَأَعْرِضْ عَنْهُمْ حَتَّىٰ
يَخُوضُوا فِي حَدِيثٍ غَيْرِهِ وَإِمَّا يُنْسِيَنَّكَ الشَّيْطَانُ فَلَا تَقْعُدْ
بَعْدَ الذِّكْرَىٰ مَعَ الْقَوْمِ الظَّالِمِينَ ﴿٦٨﴾

---

ఎంతమాత్రం కానలేవు. అల్లాహ్ సంప్రదాయం తన నిర్ణీత లక్ష్యం నుంచి తొలగిపోవటాన్ని కూడా నీవు చూడవు” (ఫాతిర్ – 43).

84. ఆ సత్యమైనది ఏది? అది ఖుర్ఆనూ కావచ్చు లేదా దేవుడు అవతరింపజేస్తానంటున్న శిక్ష కూడా కావచ్చు (ఫత్హుల్ ఖదీర్).

85. అంటే ఆరు నూరైనాసరే ‘మిమ్మల్ని నా దారికి తెచ్చితీర్తాను’ అని నేను అనటం లేదు. దైవసందేశాన్ని అందజేయటం వరకే నా బాధ్యత. “ఇది మీ ప్రభువు తరఫున వచ్చిన సత్యం. కాబట్టి ఇష్టమున్న వారు దీన్ని అవలంబించవచ్చు. ఇష్టం లేని వారు తిరస్కరించవచ్చు” (అల్ కహఫ్ – 29).

86. ఈ ఆజ్ఞ దైవప్రవక్త (సఅసం)కు ఇవ్వబడినప్పటికీ, ముస్లిం సమాజంలోని సభ్యులం దరికీ ఇది వర్తిస్తుంది. దైవవాక్కులను, దైవప్రవక్త (స) ప్రవచనాలను పరిహసించే, అభ్యంతరాలు వెలిబుచ్చే సభలు, సమావేశాలు ఎక్కడ జరిగినా ముస్లింలు వాటిని బహిష్కరించాలి. అల్లాహ్ ఈ ఆజ్ఞను ఖుర్ఆన్‌లో ఇతర చోట్ల కూడా ఇచ్చాడు. అన్ నిసా సూరాలోని 140వ వచనంలో కూడా ఈ ప్రస్తావన వచ్చింది. ధర్మంలో కొత్త పుంతలు తొక్కుతున్న ప్రబుద్ధులు కొందరు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) పలుకులకు వక్రభాష్యం చెప్పి, తమ “కొత్త పుంతలను” సమర్థించుకో జూస్తున్నారు. ఈ మహానుభావుల పెడసరి వ్యాఖ్యల్ని ఖండించి, సత్యాన్ని నిర్దిష్టంగా,

**69** వారి లెక్కల బాధ్యత ఏదీ దైవభీతి పరులపై లేదు.[87] అయితే వారికి హితబోధ చేయటం మాత్రం మానుకోరాదు. ఎందు కంటే బహుశా వారు కూడా దైవభీతి పరులు కావచ్చు.[88]

وَمَا عَلَى الَّذِينَ يَتَّقُونَ مِنْ حِسَابِهِم مِّن شَيْءٍ وَلَٰكِن ذِكْرَىٰ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴿٦٩﴾

**70** (ప్రవక్తా!) ఎవరు తమ ధర్మాన్ని ఆటగా, వినోదంగా చేసుకున్నారో, ఎవరినయితే ప్రాపంచిక జీవితం మోసపుచ్చిందో వారికి దూరంగా ఉండు. అయితే ఈ ఖుర్ఆను ద్వారా వారికి ఉపదేశం మాత్రం చేస్తూ ఉండు. ఏ వ్యక్తీ తన చేష్టల మూలంగా ఇరుక్కుపోయే[89] పరిస్థితి రాకుండా ఉండటానికి, అల్లాహ్ తప్ప వేరెవరూ సహాయం చేయని, సిఫారసు చేసేవాడెవడూ ఉండని దురవస్థ దాపురించకుండా ఉండటానికి, ప్రపంచ మంతటినీ పరిహారంగా ఇచ్చి బయట పడాలని తహతహలాడినా అది

وَذَرِ الَّذِينَ اتَّخَذُوا دِينَهُمْ لَعِبًا وَلَهْوًا وَغَرَّتْهُمُ الْحَيَاةُ الدُّنْيَا ۚ وَذَكِّرْ بِهِ أَن تُبْسَلَ نَفْسٌ بِمَا كَسَبَتْ لَيْسَ لَهَا مِن دُونِ اللَّهِ وَلِيٌّ وَلَا شَفِيعٌ وَإِن تَعْدِلْ كُلَّ عَدْلٍ

సూటిగా చెప్పే సంకల్పంతో అలాంటి సమావేశాలకు హాజరు కావచ్చుగాని ఇతరత్రా ఉద్దేశాలతో హాజరైతే అది పాపాన్ని మూటకట్టుకోవటంతో సమానమే.

87. ఇక్కడ వారి లెక్కల బాధ్యత అంటే దేవుని ఆయతులను ఎగతాళి చేస్తూ, వాటిపై అభ్యంతరాలను లేవనెత్తే వారి లెక్క అని భావం. ఇలాంటి సమావేశాల నుంచి వాకౌట్ చేసిన వారిని ఎన్నడూ నిలదీసి అడగటం జరగదు. ఎగతాళి చేసిన వారు మాత్రమే దాని గురించి ప్రశ్నించబడతారు. ఆ పాపభారం కూడా ఎగతాళి చేసిన వారిమీదే పడుతుంది. సజ్జనులు మాత్రం సురక్షితంగా ఉంటారు.

88. సజ్జనులు అలాంటి కుత్సితుల సమావేశాల నుంచి నిష్క్రమించటంతోనే ఆగిపోకుండా మంచిని పెంపొందించే, చెడులను నిర్మూలించే ప్రయత్నాలను కూడా ముమ్మరం చేస్తారు. నిరంతరం వారు చేసే ఈ సకారాత్మక కృషి ఫలితంగా దుర్మార్గులు తమ చెడు నడతను మార్చుకున్నా మార్చుకోవచ్చు.

89. అరబీలో **'తుబ్సల'** అని అనబడింది. దీనికి అసలు అర్థం 'ఆపబడటం' అని.

لَا يُؤْخَذْ مِنْهَا ۗ أُولَٰئِكَ الَّذِينَ أُبْسِلُوا بِمَا كَسَبُوا ۖ لَهُمْ
شَرَابٌ مِّنْ حَمِيمٍ وَعَذَابٌ أَلِيمٌ بِمَا كَانُوا يَكْفُرُونَ ۝٧٠

అతన్నుంచి స్వీకరించబడని[90] (గడ్డు) స్థితి ఏర్పడకుండా ఉండటానికి గాను (నీవు వారికి బోధపరుస్తూ ఉండాలి సుమా!). తమ చేష్టల మూలంగా (అటువంటి పరిస్థితిలో) చిక్కుకునేవారు వీరే. తమ తిరస్కారవైఖరి కారణంగా వారికి సలసలా కాగే నీరు త్రాగేందుకు ఇవ్వబడుతుంది. ఇంకా వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

قُلْ أَنَدْعُو مِن دُونِ اللَّهِ مَا لَا يَنفَعُنَا وَلَا يَضُرُّنَا وَنُرَدُّ عَلَىٰ
أَعْقَابِنَا بَعْدَ إِذْ هَدَانَا اللَّهُ كَالَّذِي اسْتَهْوَتْهُ الشَّيَاطِينُ

**71** (ఓ ప్రవక్తా!) వారిని అడుగు : ఏమిటీ, మేము అల్లాహ్‌ను వదలి మాకు లాభంగానీ, నష్టంగానీ చేకూర్చలేని వారిని మొరపెట్టుకోవాలా? అల్లాహ్ మాకు సన్మార్గం చూపిన తరువాత షైతానులు ఒక వ్యక్తిని అడవిలో మార్గవిహీనుణ్ణి చేయగా, అతని సహవాసులు కొందరు

అయితే ఇక్కడ ఈ పదానికి 1. అప్పగించబడటం, 2. అవమానించబడటం, 3. నిలదీయబడటం, 4. ప్రతిఫలం ఇవ్వబడటం అనే అర్థాలు చెప్పబడ్డాయి. ఇవన్నీ దాదాపు ఒకే భావాన్ని కలిగి ఉన్నాయని ఇమామ్ ఇబ్నె కసీర్ అంటున్నారు. అంటే ఒక మనిషి తాను ఆర్జించిన దాని ఫలితంగా వినాశానికి గురిచేయబడకుండా ఉండటానికి, లేదా పరాభవం పాలు కాకుండా ఉండటానికి, నిలదీయబడకుండా, చిక్కుబడకుండా ఉండటానికి గాను అతనికి ఖుర్ఆన్ ద్వారా ముందుగానే ఉపదేశించాలి. హెచ్చరించాలి. ఈ భావంలోనే (ఉర్దూ) అనువాదకులు "ఇరుక్కుపోయే పరిస్థితి రాకుండా ఉండటానికి" అని వ్రాశారు.

90. ఇహలోకంలో సాధారణంగా మనిషి ఎవరయినా తన మిత్రుని సహాయంతోనో, లేక ఒకరి సిఫారసుపైనో లేక నష్టపరిహారం చెల్లించటం వల్లనో గండం నుంచి గట్టెక్కుతాడు. కాని పరలోకంలో ఈ మూడు సాధనాలు పనికిరావు. అక్కడ సత్య తిరస్కారులను ఆదుకునే సంరక్షకుడు ఎవడూ ఉండడు. దైవాగ్రహం నుంచి కాపాడే సిఫారసు కూడా అతనికి దొరకదు. నష్టపరిహారం చెల్లించడానికి ఎవరి దగ్గరా ఏమీ ఉండదు. ఒకవేళ ఉన్నా అది స్వీకారయోగ్య మవదు. ఈ విషయం దివ్య ఖుర్ఆన్‌లో అనేకచోట్ల పునరావృతం అయింది.

فِي الْأَرْضِ حَيْرَانَ لَهُ أَصْحَابٌ يَدْعُونَهُ إِلَى الْهُدَى ائْتِنَا
قُلْ إِنَّ هُدَى اللَّهِ هُوَ الْهُدَىٰ وَأُمِرْنَا لِنُسْلِمَ لِرَبِّ الْعَالَمِينَ ٧١

ఉండి, "మా వద్దకు రా!"[91] అని అతన్ని సన్మార్గం వైపుకు పిలుస్తున్నప్పటికీ, దిక్కులు చూస్తూ ఉండిపోయే వాని మాదిరిగా – మేము సన్మార్గం నుండి వెనుతిరిగి పోవాలా? వారితో ఇలా అను: "యదార్థానికి అల్లాహ్ చూపిన మార్గమే సన్మార్గం.[92] మేము సర్వలోక ప్రభువుకు పూర్తిగా విధేయులు కావాలని మాకు ఆజ్ఞాపించబడింది.

91. విశ్వసించిన తరువాత అవిశ్వాసులుగా మారిపోయినవారి, ఏకదైవోపాసకులుగా ఉండి మళ్లీ బహుదైవారాధకులుగా మారిపోయినవారి ఉపమానం ఎటువంటిదో ఈ ఆయతులో వివరించబడింది. అతని ఉపమానం సన్మార్గాన నడిచే తన సహవాసుల బృందంలో నుంచి తప్పిపోయిన వ్యక్తి లాంటిది. తప్పిపోయిన ఆ వ్యక్తి అడవిలో దారీ తెన్నూ కానరాకుండా ఉన్నాడు. "ఇదిగో! మేము సాగిపోతున్న ధర్మపథంలోకి రా!" అని అతని మిత్రబృందం కేకేసి పిలుస్తున్నా, అతను ఆ పిలుపును వినే స్థితిలో లేడు లేదా పైశాచిక శక్తులు, జిన్నాతులు పన్నిన పద్మవ్యూహంలో దారుణంగా చిక్కుకుపోయిన కారణంగా సన్మార్గం వైపుకు మరలిరాలేని నికృష్టస్థితి అతనిది.

92. దీని భావం ఏమిటంటే అవిశ్వాసానికి ఒడిగట్టిన వారు, దైవానికి సహవర్తులుగా ఇతరులను నిలబెట్టి మార్గవిహీనతకు లోనైనవారు దారితప్పిన బాటసారి లాంటివారు. అల్లాహ్ వారికి సన్మార్గం చూపితే తప్ప వారు రుజుమార్గం వైపుకు మరలివచ్చే అవకాశం ఉండదు. అల్లాహ్ సద్బుద్ధిని ప్రసాదించినవారు తప్పక మరలివస్తారు. సద్బుద్ధినొసగటం, సన్మార్గానికి తిరిగి రప్పించటం నిస్సందేహంగా దేవుని పని. దివ్య ఖుర్ఆన్‌లో వేరొకచోట సెలవీయబడినట్లు – "నీవు వారిని సన్మార్గానికి తేవాలని కోరుకున్నంత మాత్రాన సరిపోదు. అల్లాహ్ వారికి సన్మార్గం చూపడు. అలాంటి వారిని ఆదుకునేవారు కూడా ఎవరూ ఉండరు" (అన్ నహ్ల్ – 37). అయితే మనిషి సన్మార్గం పొందటమైనా, అపమార్గానికి లోనవటమైనా – అది దేవుడు నిర్ధారించిన నియమాల ప్రకారమే జరుగుతుంది. అకారణంగా ఆయన ఎవరినీ అపమార్గానికి లోను చేయడు. అలాగే అపమార్గంపై పాతుకుపోయి సన్మార్గం పట్ల బొత్తిగా శ్రద్ధచూపని వారికి కూడా ఆయన సద్బుద్ధిని వొసగడు. సత్యాన్ని ఆస్వాదించి, తమ దుష్ప్రవర్తనను మార్చుకోదలచిన వారికి అల్లాహ్ తప్పకుండా సహాయపడతాడు.

**72** (ఇంకా ఇలా ఆదేశించబడింది:) "నమాజును నెలకొల్పండి, ఆయనకు భయపడండి,[93] ఆఖరికి మీరంతా ఆయన వద్దకే సమీకరించబడతారు."

وَاَنْ اَقِيْمُوا الصَّلٰوةَ وَاتَّقُوْهُ ۚ وَهُوَ الَّذِيْٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ﴿٧٢﴾

**73** ఆయనే ఆకాశాలనూ, భూమినీ సత్యబద్ధంగా సృష్టించాడు.[94] ఏ రోజున ఆయన "అయిపో"[95] అని ఆజ్ఞాపిస్తాడో అప్పుడు అది అయిపోతుంది. ఆయన మాట సత్యమైనది, ప్రభావపూరితమైనది. శంఖం[96] ఊదబడే రోజున, అధికార మంతా ఆయనదే అవుతుంది. ఆయన నిగూఢమైన విషయాలను, బహిర్గతమై వున్న విషయాలనూ ఎరిగిన వాడు. ఆయనే వివేక సంపన్నుడు, సర్వమూ తెలిసినవాడు.

وَهُوَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ؕ وَيَوْمَ يَقُوْلُ كُنْ فَيَكُوْنُ ؕ قَوْلُهُ الْحَقُّ ؕ وَلَهُ الْمُلْكُ يَوْمَ يُنْفَخُ فِي الصُّوْرِ ؕ عٰلِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ ؕ وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ﴿٧٣﴾

93. మనిషి దేవుని అస్థిత్వం ముందు బేషరతుగా తలవంచి, అతనికి విధేయునిగా ఉంటానని ఒప్పుకున్న తరువాత, అతనిపై విధించబడే అంశాలలో అత్యంత ముఖ్యమైనది 'నమాజ్.' దీన్నిబట్టి ఇస్లాంలో నమాజ్‌కు గల ప్రాముఖ్యం ఎటువంటిదో విదితమవుతున్నది. ఆ తరువాత 'తఖ్వా' (దైవభక్తి) ప్రస్తావన వచ్చింది. మనిషిలో దైవభక్తి, దైవభీతి, అణకువ, వినమ్రత లేనంతవరకూ అతడు నమాజ్ విధిని సక్రమంగా నెరవేర్చలేడు. "నిస్సందేహంగా నమాజు కష్టతరమైన పనే. కాని అల్లాహ్ పట్ల భక్తి, భయము గలవారికి అది ఎంతమాత్రం కష్టం కాదు" అన్న ఖుర్ఆన్ సూక్తి ఈ సందర్భంగా గమనించదగినది (అల్ బఖర – 45).

94. 'ప్రయోజనార్థం పుట్టించాడు' అన్న అర్థం కూడా వస్తుంది. అంటే ఆయన భూమ్యాకాశాలను నిరర్థకంగా, ఉత్తుత్తిగా నిర్మించలేదు. ఒక నిర్ణీత లక్ష్యంతో ఆయన ఈ విశ్వవ్యవస్థకు రూపకల్పన చేశాడు. సర్వాన్నీ సృష్టించినటువంటి ఆ ఏకైక దేవుణ్ణి మానవులు సదా స్మరించాలనీ, ఆయన యెడల కృతజ్ఞులై ఉండాలన్నదే ఆ లక్ష్యం.

95. మూలంలో **'యౌమ'** (يَوْمَ) అనే పదం వచ్చింది. అందులో అంత్యాక్షరమైన 'మీమ్' మీద నసబ్ లేక జబర్ (—) ఉండటం గమనార్హం. అరబీ భాషలో సాధారణంగా కర్మణీ పదాల అంత్యాక్షరాలు మన్‌సూబ్‌గా (నసబ్ లేక జబర్‌ను కలిగి) ఉంటాయి.

**74** ఇబ్రాహీము తన తండ్రి ఆజరుతో,[97] "ఏమిటీ, నీవు విగ్రహాలను ఆరాధ్య దైవాలుగా చేసుకుంటున్నావా? నువ్వూ, నీ జాతివారూ నిస్సందేహంగా స్పష్టమైన అపమార్గానికి గురై ఉన్నారని నాకనిపిస్తోంది" అని పలికిన సందర్భం కూడా స్మరించుకోదగినదే.

وَإِذْ قَالَ إِبْرَٰهِيمُ لِأَبِيهِ ءَازَرَ أَتَتَّخِذُ أَصْنَامًا ءَالِهَةً ۖ إِنِّىٓ أَرَىٰكَ وَقَوْمَكَ فِى ضَلَٰلٍ مُّبِينٍ ﴿٧٤﴾

ఇక్కడ కూడా 'యౌమ' ఒక కర్మణి పదం. దీనికి ముందు 'ఉజ్కుర్' (గుర్తు చేసుకో) లేక 'ఇత్తఖు' (భయపడు) అనే పదాలు మార్జితంగా ఉన్నట్లు భావించవలసి ఉంటుంది. మొత్తానికి దాని భావం ఏమవుతుందంటే, ఆ రోజును అంటే ప్రళయదినాన్ని గుర్తు చేసుకోండి, దానికి భయపడండి. ఎందుకంటే ఆ రోజున అల్లాహ్ 'అయిపో' అని ఆజ్ఞాపించినంతనే ఆయన తలచినదల్లా అయిపోతుంది. లెక్కల తనిఖీ కూడా అత్యంత సులువుగా, తొందరగా జరిగిపోతుందన్న సంకేతం కూడా దీని ద్వారా మనకు అందుతోంది. అంటే విశ్వసించిన వారి లెక్కలు చాలా తొందరగా తెమలుతాయి. కాని ఇతరుల పాలిట మాత్రం అది సుదీర్ఘమైన దినంగా, వెయ్యేండ్లకు లేక యాభైవేల ఏండ్లకు సమానంగా ఉంటుంది.

96. అరబీలో **'సూర్'** అని ఉంది. అది శంఖం కావచ్చు లేక కొమ్ములాంటిది, విజిల్ లాంటిది కూడా కావచ్చు. దాని గురించి హదీసులో ఈ విధంగా ఉంది : "దైవదూత ఇస్రాఫీల్ దాన్ని నోట్లో పెట్టుకుని, తలవంచుకుని దైవాజ్ఞ కోసం ఎదురు చూస్తున్నారు. దైవసంకేతం అందగానే ఆయన ఆ శంఖాన్ని ఊదుతారు" (ఇబ్నె కసీర్). "ఆ సూరు ఒక కొమ్ము అనీ, అందులోనే ఊదబడుతుంది" అనీ అబూ దావూద్, తిర్మిజీ (నెంబరు 4742, 3244)లలో ఉంది. కొంతమంది పండితుల ప్రకారం ఇది మూడుసార్లు ఊదబడుతుంది. మొదటిసారి ఊదినపుడు అందరూ స్పృహ కోల్పోతారు. దీన్ని 'నఫ్ఖతుస్సఅఖ్' అంటారు. రెండవసారి : అందరూ అంతమైపోతారు. దీన్ని 'నఫ్ఖతుల్ ఫనా' అని పిలుస్తారు. మూడవసారి : మానవులంతా మళ్లీ బ్రతికించ బడతారు. దీనిని 'నఫ్ఖతుల్ ఇన్షా' అంటారు. కొంతమంది విద్వాంసులైతే ఆఖరి రెండు మాత్రమే సరైనవని భావిస్తున్నారు.

97. దైవప్రవక్త ఇబ్రాహీము (అలైహిస్సలాం) తండ్రికి ఆజరు, తారిఖ్ అనే రెండు పేర్లున్నాయని చరిత్రకారులు అంటున్నారు. రెండవ పేరు బహుశా అతని బిరుదు అయి ఉండవచ్చు. ఆజరు ఆయన పినతండ్రి పేరని మరికొంతమంది భావిస్తున్నారు. కాని ఇది నిజం కాదు. ఎందుకంటే ఇబ్రాహీము తండ్రిని ఖుర్ఆను ఆజరుగా పిలిచింది. కనుక ఆజరు తండ్రి అన్నదే సరైనది.

وَكَذَٰلِكَ نُرِيٓ إِبۡرَٰهِيمَ مَلَكُوتَ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ وَلِيَكُونَ
مِنَ ٱلۡمُوقِنِينَ ٧٥

**75** ఈ విధంగానే మేము ఇబ్రాహీముకు భూమ్యాకాశాలలోని సృష్టితాలను[98] చూపించాము. అతనికి దృఢ నమ్మకం కలగాలన్న ఉద్దేశంతోనే అలా చేశాము.

فَلَمَّا جَنَّ عَلَيۡهِ ٱلَّيۡلُ رَءَا كَوۡكَبٗاۖ قَالَ هَٰذَا رَبِّيۖ فَلَمَّآ أَفَلَ
قَالَ لَآ أُحِبُّ ٱلۡأٓفِلِينَ ٧٦

**76** అతనిపై రాత్రి చీకటి అలుముకున్నప్పుడు, అతను ఒక నక్షత్రాన్ని చూసి "ఇతనే నా ప్రభువు" అన్నాడు. కాని అది అస్తమించగానే, "అస్తమించే వాటిని నేను అభిమానించను"[99] అని చెప్పాడు.

فَلَمَّا رَءَا ٱلۡقَمَرَ بَازِغٗا قَالَ هَٰذَا رَبِّيۖ فَلَمَّآ أَفَلَ قَالَ لَئِن
لَّمۡ يَهۡدِنِي رَبِّي لَأَكُونَنَّ مِنَ ٱلۡقَوۡمِ ٱلضَّآلِّينَ ٧٧

**77** మరి అతను ప్రకాశిస్తున్న చంద్రుణ్ణి చూసి "ఇతను నా ప్రభువు" అన్నాడు. కాని అది కూడా అస్తమించటంతో "ఒకవేళ నా ప్రభువు గనక నాకు మార్గదర్శకత్వం వహించకపోతే నేను మార్గ విహీన జనుల్లో చేరిపోతాను" అని పలికాడు.

فَلَمَّا رَءَا ٱلشَّمۡسَ بَازِغَةٗ قَالَ هَٰذَا رَبِّي هَٰذَآ أَكۡبَرُۖ فَلَمَّآ أَفَلَتۡ

**78** ఆ తరువాత సూర్యుణ్ణి[100] ప్రకాశిస్తుండగా చూసి, "ఇతనే నా ప్రభువు. ఇతను అందరికన్నా పెద్దవాడు" అని పలికాడు.

98. ఆయతులో **'మలకూత్'** అని ఉంది. అంటే సృష్టితాలని అర్థం. పైన అనువాదంలో ఈ అర్థమే తీసుకోబడింది. లేక ఇక్కడ దాని భావం 'రుబూబియత్' (అల్లాహ్ యొక్క పోషకత్వం) మరియు 'ఉలూహియత్' (ఆరాధనా హక్కు) కావచ్చు. అంటే మేము ఇబ్రాహీమ్‌కు ఈ విషయాలు చూపించాము, ఈ విషయాల జ్ఞానంలో అతనికి దృఢత్వాన్ని ప్రసాదించాము. లేక అర్ష్ (దైవ సింహాసనం) నుంచి భూమి క్రింది లోకాల వరకు ఇబ్రాహీమ్‌కు సర్వం చూపెట్టాము అన్న భావంలో కూడా ఈ పదం ఉపయోగించబడి ఉండవచ్చు (ఫత్‌హుల్ ఖదీర్).

99. అంటే గతించే, మార్పు చెందే దైవం నాకక్కరలేదు అన్నది ఇబ్రాహీం (అలైహి) ఉద్దేశం.

100. ఉదయించే సూర్యుడు అన్నింటికన్నా పెద్దగా ఉండటం చూసి, బహుశా అదే తన దైవం కావచ్చునని ఆయన (అలైహిస్సలాం) అనుకున్నారు. సూర్యుణ్ణి పూజించే వారు

| | |
|---|---|
| కాని అది కూడా అస్తమించేసరికి అతనిలా అన్నాడు: "ఓ నాజాతి వారలారా! మీరు (దైవానికి) కల్పించే భాగస్వామ్యాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు.[101] | قَالَ يٰقَوْمِ اِنِّيْ بَرِيْٓءٌ مِّمَّا تُشْرِكُوْنَ ﴿٧٨﴾ |

కూడా ఇక్కడే పొరబడ్డారు. ఆకాశాలలో కనిపించే నక్షత్రాలు, గ్రహాలన్నింటిలోకీ సూర్యుడు పెద్దదిగా కనిపిస్తూ ఉండటం వల్లనూ, అది వెలుతురును, వేడిమిని ఇస్తూ ఉన్నందువల్లనూ, మానవ మనుగడ కోసం దాని ఆవశ్యకత ఎంతో ఎక్కువగా ఉండటం వల్లనూ వారు సూర్యుణ్ణే తమ దైవంగా తలపోసి, పూజించటం మొదలెట్టారు. అయితే దైవప్రవక్త ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) సూర్యచంద్రులు అస్తమించటం గమనించి అస్తమించే వారికి దైవంగా పిలువబడే అర్హతలేదని ప్రకటించి, వాటి పూజారుల విశ్వాసాన్ని సున్నితంగా త్రోసిపుచ్చారు.

101. అంటే; మీరు నిజదైవాన్ని కాదని ఏ ఏ వస్తువులను భాగస్వామ్యంగా కల్పిస్తున్నారో, ఏ సూర్యచంద్రాదులను, మరే విగ్రహాలను, రాతిబొమ్మలను మీరు పూజిస్తున్నారో వాటితో నేను తెగత్రెంపులు చేసుకుంటున్నాను. వాటికెలాంటి విలువ లేదని ప్రకటిస్తున్నాను. ఎందుకంటే ఆ వస్తువుల్లో మార్పు వస్తుంది. అవి కొంతసేపు ప్రత్యక్షమవుతాయి. మరికొంత సేపు కనుమరుగైపోతాయి. కాబట్టి అవి సృష్టికర్తలు కావు. అవి ఇంకొకనిచే సృష్టించబడినవి మాత్రమే. అవి సృష్టికర్త నిర్ణయించిన పరిమితులలో ఉంటూ తమ విధిని నిర్ణయిస్తున్నాయే తప్ప, ఒకరిని ఆజ్ఞాపించే, శాసించే శక్తిని కలిగిలేవు. అవి స్వయంగా ఒక సృష్టికర్త ముందు తలఒగ్గి ఉన్నప్పుడు వేరొకరికి లాభంగానీ, నష్టంగానీ చేకూర్చే అధికారం వాటికెక్కడుంటుందీ?

ఆ కాలంనాటి చక్రవర్తి – నమ్రూద్ – తాను కన్న కలకు జ్యోతిష్కులు చెప్పిన వ్యాఖ్యానం దృష్ట్యా తన రాజ్యంలో జన్మించే మగపిల్లలను ఎక్కడికక్కడే చంపేయమని ఆజ్ఞాపించాడు. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) కూడా ఆ కాలంలోనే జన్మించారు. ఆయన నమ్రూద్ చక్రవర్తి నియమించిన భటుల వాతన పడకుండా ఉండేందుకు, ఆయన తల్లిదండ్రులు ఆయన్ని ఒక గుహలో రహస్యంగా పెంచారు. ఆ గుహలో ఉన్నప్పుడే ఆయన సూర్యచంద్రులను చూసి, ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారని ఒక కథ ప్రచారంలో ఉంది. కాని గుహలో ఉండగానే ఆయన ఇలా అన్నారనేది ప్రమాణబద్ధమైన విషయం కాదు. తన జాతి ప్రజలనుద్దేశించి మాట్లాడేటప్పుడు మాత్రమే ఆయన ఇలా అన్నారు. తన జాతివారు తన ఎదుట ఉండటం వల్లనే ఆయన "దేవునికి మీరు కల్పించే భాగస్వామ్యాలతో నేను విసుగెత్తిపోయాను" అని అనాల్సి వచ్చింది. మిథ్యా దైవాల వాస్తవికతను బట్టబయలు చేయటం నిజానికి ఈ తర్జన భర్జన అసలు ఉద్దేశం.

**79** నేను ఆకాశాలను, భూమిని సృష్టించిన వాని వైపుకు ఏకాగ్రతతో నా ముఖాన్ని త్రిప్పుకుంటున్నాను.[102] నేను షిర్క్ చేసేవారిలోని వాణ్ణి కాను.”

إِنِّي وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ حَنِيفًا ۖ وَمَا
أَنَا مِنَ الْمُشْرِكِينَ ﴿٧٩﴾

**80** అతని జాతి వారు అతనితో పిడివాదానికి దిగినప్పుడు,[103] అతనిలా అన్నాడు: “ఏమిటీ, మీరు అల్లాహ్ విషయంలో నాతో వాదులాడుతున్నారా? వాస్తవానికి ఆయన నాకు సన్మార్గం చూపించాడు. మీరు కల్పించే సహవర్తులకు నేను ఏమాత్రం భయపడను. అయితే నా ప్రభువు గనక తలిస్తే ఏమైనా జరగవచ్చు. నా ప్రభువు జ్ఞానం అన్నింటినీ ఆవరించి ఉంది. అయినా మీరు గ్రహించరా?”

وَحَاجَّهُ قَوْمُهُ ۚ قَالَ أَتُحَاجُّونِّي فِي اللَّهِ وَقَدْ هَدَانِ ۚ
وَلَا أَخَافُ مَا تُشْرِكُونَ بِهِ إِلَّا أَن يَشَاءَ رَبِّي شَيْئًا ۗ
وَسِعَ رَبِّي كُلَّ شَيْءٍ عِلْمًا ۗ أَفَلَا تَتَذَكَّرُونَ ﴿٨٠﴾

102. “ముఖం త్రిప్పుకుంటున్నాను” అన్న మాటల్నిబట్టి మనిషి తాను దేన్ని కోరుకుంటున్నాడో, మరి దేనిని అసహ్యించుకుంటున్నాడో స్పష్టంగా విదితమవుతుంది. అంటే సర్వలోక ప్రభువు, భూమ్యాకాశాల నిర్మాత అయిన అల్లాహ్‌ను మాత్రమే తాను పూజించదలిచాననీ ఈ విషయంలో ఎవరితోనూ, ఏ విధంగానూ రాజీపడే ప్రసక్తిలేదని ఆయన చెప్పదలిచారు.

103. దైవప్రవక్త ఇబ్రాహీము (అలైహిస్సలాం) ఇచ్చిన ఏకదైవారాధనా సందేశాన్ని విన్నప్పుడు, ఆయన జాతి ప్రజలకు దిమ్మ తిరిగినంత పనయింది. ఎందుకంటే ఆ సందేశం ఇంతకాలంగా వారు సేవిస్తూ వస్తున్న మిథ్యా దైవాలను నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. అందుకే వాళ్లంతా కలసి వాదులాటకు దిగారు. దీన్నిబట్టి తెలిసే ఒక ముఖ్య విషయం ఏమిటంటే ముష్రిక్కులు సయితం తమ షిర్క్‌కు అనుకూలంగా కొన్ని అస్త్రాలను ముందు నుంచే సిద్ధం చేసుకుని ఉంటారు. నేటి ముష్రిక్కులను మనం చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తమ బహు దైవోపాసనా సిద్ధాంతాలను సమర్థించుకోవటానికి, తమ అనుయాయులను ఊరడించటానికి వారు కొన్ని “ఆయుధాల”కు పదును పెట్టుకుంటారు. వాటిని వారు ‘నిదర్శనాలు’గా తలపోస్తారు. లేదా తమ మాయ మాటల ద్వారా ప్రజలను మోసగిస్తూ ఉంటారు.

**81** "అల్లాహ్ మీ వద్దకు ఏ నిదర్శనాన్నీ అవతరింప జేయనప్పటికీ మీరు అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించే విషయానికి భయపడటం లేదు. మరి అటువంటప్పుడు అల్లాహ్‌కు సహ వర్తులుగా మీరు నిలబెట్టే వాటికి నేనెలా భయపడతాను? కాబట్టి ఈ రెండు పక్షాలలో సురక్షిత స్థితికి అర్హులెవరో[104] మీకు తెలిస్తే కాస్త చెప్పండి."

وَكَيْفَ أَخَافُ مَا أَشْرَكْتُمْ وَلَا تَخَافُونَ أَنَّكُمْ أَشْرَكْتُم بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ عَلَيْكُمْ سُلْطَانًا ۚ فَأَيُّ الْفَرِيقَيْنِ أَحَقُّ بِالْأَمْنِ ۖ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٨١﴾

**82** విశ్వసించి, తమ విశ్వాసాన్ని దుర్మార్గం (షిర్కు)తో కలగాపులగం చేయ కుండా ఉండేవారే సురక్షితంగా ఉన్నవారు. సన్మార్గంపై ఉన్నవారు కూడా వారే.[105]

الَّذِينَ آمَنُوا وَلَمْ يَلْبِسُوا إِيمَانَهُم بِظُلْمٍ أُولَٰئِكَ لَهُمُ الْأَمْنُ وَهُم مُّهْتَدُونَ ﴿٨٢﴾

104. రెండు పక్షాలలో ఒకటి: విశ్వాసుల పక్షం. రెండవది: అవిశ్వాసుల పక్షం. విశ్వాసి దగ్గర దేవుని ఏకత్వానికి (తౌహీద్‌కు) సంబంధించిన స్పష్టమయిన ప్రమాణాలెన్నో ఉన్నాయి. కాని అవిశ్వాసి దగ్గర, ముష్రిక్కు దగ్గర దేవుని తరపున ఎలాంటి ఆధారమూ లేదు. మూఢనమ్మకాలు లేక వక్ర భాష్యాలు మాత్రమే వారి దగ్గర ఉన్నాయి. అందువల్ల శాంతికీ, సాఫల్యానికి అర్హులెవరో దీన్నిబట్టి ఊహించవచ్చు.

105. ఆయతులో **'జుల్మ్'** అనే పదం వాడబడింది. ఇక్కడ 'జుల్మ్' అంటే షిర్క్ అని అర్థం. అసలు 'జుల్మ్' అన్న పదానికి లోటు, తప్పు, పాపం, దుర్మార్గం, అన్యాయం అనే అర్థాలు ఉన్నాయి. ఈ ఆయతు అవతరించినప్పుడు దైవప్రవక్త (స) గారి సహచరులు, ఇక్కడ 'జుల్మ్' అన్న పదం శాబ్దిక అర్థంలో ఉపయోగించబడలేదని తెలియక చాలా ఆందోళన పడిపోయారు. వారు మహాప్రవక్త (స) సన్నిధికి వచ్చి, "మాలో అన్యాయానికి ఒడిగట్టకుండా ఎవరున్నారు? ప్రతి ఒక్కరి వల్లా ఎంతో కొంత అన్యాయం జరుగుతుంది. మరి మా 'ఈమాన్' కలుషితం అయిపోతుందా?" అని వారు సందేహపడ్డారు. అప్పుడాయన (సఅసం), "ఈ జుల్మ్ మీరు అనుకునే జుల్మ్ కాదు. ఇక్కడ జుల్మ్ అంటే భావం షిర్క్ (దైవత్వంలో కల్పించే భాగస్వామ్యం). నిశ్చయంగా 'షిర్క్' చాలా పెద్ద జుల్మ్ (అన్యాయం) అని హజ్రత్ లుఖ్మాన్ తన కుమారునికి ఉపదేశించారు కదా!" అని ఆయన (సఅసం) విశదీకరించారు (సహీహ్ బుఖారీ : తఫ్సీర్ సూరె అల్ అన్ఆమ్).

**83** ఇబ్రాహీము (అలైహిస్సలాం) తన జాతి వారిని ఎదుర్కొనటానికి గాను మేము అతనికి ఇచ్చిన మా 'నిదర్శనం'[106] ఇది! మేము తలచుకున్నవారి అంతస్తుల్ని పెంచుతాము. నిశ్చయంగా నీ ప్రభువు వివేకవంతుడు, గొప్ప పరిజ్ఞానం కలవాడు.

**84** ఇంకా మేము అతనికి ఇస్హాఖును, యాఖూబ్‌ను[107] ప్రసాదించాము. వారిలో ప్రతి ఒక్కరికీ మేము సన్మార్గం చూపించాము. అంతకు మునుపు మేము నూహ్‌కు సన్మార్గం చూపించి ఉన్నాము. ఇంకా అతని సంతతి[108]

وَتِلْكَ حُجَّتُنَآ ءَاتَيْنَٰهَآ إِبْرَٰهِيمَ عَلَىٰ قَوْمِهِۦ ۚ نَرْفَعُ دَرَجَٰتٍ
مَّن نَّشَآءُ ۗ إِنَّ رَبَّكَ حَكِيمٌ عَلِيمٌ ﴿٨٣﴾

وَوَهَبْنَا لَهُۥٓ إِسْحَٰقَ وَيَعْقُوبَ ۚ كُلًّا هَدَيْنَا ۚ وَنُوحًا هَدَيْنَا
مِن قَبْلُ ۖ وَمِن ذُرِّيَّتِهِۦ دَاوُۥدَ وَسُلَيْمَٰنَ وَأَيُّوبَ وَيُوسُفَ

106. అంటే దేవుని ఏకత్వానికి (తౌహీద్‌కు) సంబంధించి అల్లాహ్ తన ప్రవక్త (ఇబ్రాహీము)కు ఇచ్చిన ఆధారం ఎంత బలవత్తరంగా ఉందంటే ఆ జాతి ప్రజలు దాని ముందు ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. కొంతమంది పండితులు, ఇక్కడ నిదర్శనం (లేక ఆధారం) అంటే ఇంతకు ముందు ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్) తన జాతివారితో అన్న ఈ మాటేనని అభిప్రాయపడ్డారు : "అల్లాహ్ మీ వద్దకు ఏ నిదర్శనాన్నీ అవతరింపజేయనప్పటికీ వాటిని మీరు అల్లాహ్‌కు భాగస్వామ్యంగా కల్పించే విషయానికి భయపడటం లేదు. మరి అటువంటప్పుడు అల్లాహ్‌కు సహవర్తులుగా మీరు నిలబెట్టేవాటికి నేనెలా భయపడతాను? కాబట్టి ఈ రెండు పక్షాలలో సురక్షిత స్థితికి అర్హులెవరో నాకు చెప్పండి." తర్వాత ఇబ్రాహీమ్ ప్రవక్తగారి మాటను ధృవీకరిస్తూ అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "విశ్వసించి, తమ విశ్వాసాన్ని దుర్మార్గం (షిర్కు)తో కలగాపులగం చేయకుండా ఉండేవారే సురక్షితంగా ఉన్నవారు. సన్మార్గంపై ఉన్నవారు కూడా వారే." (అల్ అన్ఆమ్ సూరా 81, 82 ఆయతులు).

107. ఇబ్రాహీము దంపతులు వృద్ధులయ్యే వరకూ వారికి సంతానం కలుగలేదు. తమకింకా పిల్లలు పుట్టరేమో! అని వారనుకున్నారు. ఆ సమయంలో వారికి కొడుకుతో పాటు మనవడి శుభవార్త కూడా ఇవ్వబడింది. ఆ మనవడు యాఖూబు (అలైహిస్సలాం) అని అనబడింది. హూద్ సూరాలోని 72, 73 వచనాలలో ఈ శుభవార్త ఇవ్వబడింది. 'యాఖూబ్' అన్న పదం 'అఖబ్' నుంచి వచ్చింది. తర్వాత, వెనుక అని దాని అర్థం.

وَمُوسٰى وَهٰرُوْنَ وَكَذٰلِكَ نَجْزِي الْمُحْسِنِيْنَ ۝٨٤

వారిలోనుంచి దావూదు సులైమానులకు, అయ్యూబు యూసుఫులకు, మూసా హారూనులకు మేము సన్మార్గం చూపాము. సత్కార్యాలు చేసేవారికి మేము ఇలాగే ప్రతిఫలం ఇస్తూ ఉంటాము.

وَزَكَرِيَّا وَيَحْيٰى وَعِيْسٰى وَاِلْيَاسَ ؕ كُلٌّ مِّنَ الصّٰلِحِيْنَ ۝٨٥

**85** ఇంకా జకరియ్యా, యహ్యా, ఈసా,[109] ఇల్యాస్‌లకు కూడా (మేము సన్మార్గం చూపించాము.) వారంతా సద్వర్తనుల కోవకు చెందినవారే.

ఈ విధంగా యాఖూబ్ తర్వాత ఆయన సంతతి భవిష్యత్తులో శాఖోపశాఖలుగా విస్తరిస్తుందనీ, వర్ధిల్లుతుందన్న భావం ఆ పేరులోనే ఉంది.

108. "అతని సంతతి" (జుర్రియ్యతిహీ) అంటే ఎవరి సంతతి? నూహ్ సంతతి వారా? లేక ఇబ్రాహీము సంతతి వారా? వాక్యంలో నూహ్ (అలైహిస్సలాం) ప్రస్తావన దగ్గర్లో ఉండటం వల్ల ఇది నూహ్ సంతతికే వర్తిస్తుందని విద్వాంసులు వ్యాఖ్యానించారు. అంటే హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) సంతతికి చెందిన దావూదు, సులైమానులకు వర్తిస్తుందన్నమాట! మరికొంత మంది పండితులేమంటున్నారంటే; విషయం హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) నేపథ్యంలో చర్చించబడుతోంది గనక "అతని సంతతి" అనే మాట ఇబ్రాహీముకే చెందుతుంది. మరి అదే నిజమైతే లూత్ (అలైహిస్సలాం) ప్రస్తావన ఈ జాబితాలోకి రాకుండా ఉండాల్సిందే! అన్న సంశయం ఈ సందర్భంగా కలగవచ్చు. ఎందుకంటే హజ్రత్ లూత్ (అలైహి) ఇబ్రాహీము సంతతిలోని వారు కాదు. ఈయన ఇబ్రాహీం సోదరుడైన హారాన్ బిన్ ఆజర్ కుమారుడు. అంటే ఇబ్రాహీముకు భ్రాతృజుడు అవుతారు. హజ్రత్ ఇబ్రాహీము (అలైహి) హజ్రత్ లూత్ (అలైహి) గార్కి తండ్రి కారు. బాబాయి మాత్రమే. విషయ ఆధిక్యత మూలంగా ఈయన్ని కూడా ఇబ్రాహీము సంతతిలో భాగంగా పేర్కొనటం జరిగింది. ఇలాంటిదే మరో ఉదాహరణ కూడా ఖుర్ఆన్‌లో లభిస్తుంది. అదేమిటంటే హజ్రత్ ఇస్మాయీలు (అలైహిస్సలాం) గారిని హజ్రత్ యాఖూబు (అలైహిస్సలాం) సంతతికి తాతగా పేర్కొనటం జరిగింది. కాగా; ఆయన యాఖూబు సంతతికి పినతండ్రి అవుతారు (అల్ బఖర సూరా 133వ ఆయతును చూడండి).

109. హజ్రత్ ఈసా – అలైహిస్సలాం – (కు తండ్రి లేకపోయినప్పటికీ ఆయన) ప్రస్తావన హజ్రత్ నూహ్ లేక హజ్రత్ ఇబ్రాహీము సంతతిలో రావటాన్ని బట్టి కొడుకుల సంతానం మాదిరిగా, కూతురి సంతానం కూడా తన సంతానంగానే పరిగణించబడు

وَاِسْمٰعِيْلَ وَالْيَسَعَ وَيُوْنُسَ وَلُوْطًا ۗ وَكُلًّا فَضَّلْنَا
عَلَى الْعٰلَمِيْنَ ۝٨٦

**86** ఇంకా – ఇస్మాయీలుకు, యసఆకు, యూనుసు లూతులకు కూడా (మేము మార్గదర్శకత్వం వహించాము). వారిలో ప్రతి ఒక్కరికీ మేము లోకవాసులందరిపై శ్రేష్ఠతను అనుగ్రహించాము.

وَمِنْ اٰبَآئِهِمْ وَذُرِّيّٰتِهِمْ وَاِخْوَانِهِمْ ۚ وَاجْتَبَيْنٰهُمْ وَهَدَيْنٰهُمْ
اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝٨٧

**87** అంతేకాదు, వారి పితామహులలో (తాత ముత్తాతలలో), వారి సంతానంలో, వారి సహోదరులలో[110] కూడా కొందరిని (మేము కటాక్షించాము.) వారిని (మా సేవకోసం) ఎన్నుకున్నాము. వారిని రుజుమార్గం వైపుకు నడిపించాము.

తుందని అవగతం అవుతోంది. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన మనుమడైన హ॥జత్ హసన్ – రజి – ను (ఈయన ప్రవక్తగారి పుత్రికకు కలిగిన బిడ్డ అయినప్పటికీ) తన కుమారుడు అని అనటం గమనించదగిన విషయం. హ॥జత్ హసన్ (రజి) గురించి మహనీయ ముహమ్మద్ (స) ఇలా అన్నారు : "ముమ్మాటికీ నా (ఈ) కుమారుడు నాయకుడే. బహుశా అల్లాహ్ ఇతని ద్వారా ముస్లిములకు చెందిన రెండు పెద్ద వర్గాల మధ్య సంధి కుదుర్చవచ్చు" (సహీహ్ బుఖారీ : కితాబుస్సులహ్). వివరాలకు "తఫ్సీర్ ఇబ్నె కసీర్" చూడండి.

110. **'ఆబా'** అంటే పూర్వీకులు అని అర్థం. అంటే వంశవృక్షం యొక్క వేళ్లు. అంటే తండ్రులు, తాతలు, ముత్తాతలు అన్నమాట. 'జు॥రియ్యాత్' అంటే సంతతికి చెందినవారు. కొడుకులు, మనవళ్లు, మునిమనవళ్లు అన్నమాట! అల్లాహ్ వారి తాతముత్తాతలలో చాలామందిపై, అలాగే వారి సంతతిలో పెక్కుమందిపై, వారి అన్నదమ్ములలో కూడా అనేక మందిపై ప్రత్యేకంగా దయదలిచాడు. "వాళ్లను ఎన్నుకున్నాము" (ఇజ్తబైనా) అంటే వాళ్లను మాకు నచ్చిన దాసుల జాబితాలో చేర్చుకున్నాము అని భావం. అరబీలో 'జబైతుల్ మాఅ ఫిల్ హౌజి' అని అనటం కద్దు. అంటే 'నేను కొలనులో నీటిని సమీకరించాను' అని అర్థం. ఈ విధంగా 'ఇజ్తబైనా' అన్న దానికి నేను వారిని నా ప్రత్యేకదాసుల్లో కలుపుకున్నాను అన్న అర్థం కూడా వస్తుంది. అలాగే 'ఇజ్తబైనా' అన్న పదానికి 'ఇస్తిఫా' అన్న అర్థం కూడా రావచ్చు. ఇస్తిఫా అంటే ఎన్నుకోవటం. దీన్నుంచే 'ముస్తఫా' అనే పదం వచ్చింది. ముస్తఫా అంటే ఎన్నుకోబడినవాడని అర్థం (ఫత్హుల్ ఖదీర్).

ذٰلِكَ هُدَى اللّٰهِ يَهْدِيْ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۭ وَلَوْ
اَشْرَكُوْا لَحَبِطَ عَنْهُمْ مَّا كَانُوْا يَعْمَلُوْنَ ۝٨٨

**88** ఇదీ అల్లాహ్ మార్గదర్శకత్వం. ఆయన తన దాసులలో తాను కోరిన వారిని ఈ మార్గంపై నడిపింపజేస్తాడు. ఒకవేళ వీరు సైతం, దైవత్వంలో భాగస్వామ్యానికి (షిర్కుకు) ఒడిగట్టి ఉంటే, వారు చేసుకున్న కర్మలన్నీ కూడా వృథా అయిపోయేవి.[111]

اُولٰۗىِٕكَ الَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ ۚ فَاِنْ
يَّكْفُرْ بِهَا هٰٓؤُلَاۗءِ فَقَدْ وَكَّلْنَا بِهَا قَوْمًا لَّيْسُوْا
بِهَا بِكٰفِرِيْنَ ۝٨٩

**89** మేము గ్రంథాన్నీ, వివేకాన్నీ, ప్రవక్త పదవినీ ప్రసాదించినది వీరికే. ఒకవేళ వారు గనక దానిని తిరస్కరించే పక్షంలో,[112] దానిని తిరస్కరించకుండా ఉండే[113] చాలా మందిని మేము దానికోసం నియమించి ఉన్నాము.

اُولٰۗىِٕكَ الَّذِيْنَ هَدَى اللّٰهُ فَبِهُدٰىهُمُ اقْتَدِهْ ۭ

**90** అల్లాహ్ సన్మార్గం చూపించినటువంటివారు వీరే. కనుక (ఓ ప్రవక్తా!) నువ్వు కూడా వారి మార్గాన్నే అనుస

111. పద్దెనిమిది మంది ప్రవక్తల పేర్లు ప్రస్తావించిన తరువాత అల్లాహ్ వారిని ఇలా హెచ్చరించటం గమనార్హ విషయం. ఈ ప్రవక్తలు జగతిలో ఇతరులందరికన్నా ఉత్తములే అయినప్పటికీ, ఒకవేళ వాళ్ళు సయితం 'షిర్క్' అనే దుర్మార్గానికి గనక పాల్పడితే వాళ్ల సత్కార్యాలన్నీ నాశనమైపోయి ఉండేవి. వేరొక చోట తన అంతిమ దైవప్రవక్త (సఅసం)ను ఉద్దేశించి కూడా అల్లాహ్ ఈ మేరకు హెచ్చరించాడు : "(ఓ ప్రవక్తా!) ఒకవేళ నువ్వు కూడా షిర్కుకు పాల్పడ్డావంటే నీ కర్మలన్నీ వృథా అయిపోతాయి" (అజ్జుమర్ – 65). వాస్తవానికి ప్రవక్తల ద్వారా ఎన్నడూ షిర్కు జరగదు. వారు దేవుని పర్యవేక్షణలో ఉంటారు. అయితే షిర్క్ ఎంత ఘోరమైన పనో, దాని దుష్పరిణామాలు ఎంత భయంకరంగా ఉంటాయో అనుచర సమాజానికి ఎరుక పరచడానికి దేవుడు ఈ విధంగా సావధానపరుస్తున్నాడు.

112. తిరస్కరించేవారంటే అంతిమ దైవప్రవక్త (స) సందేశాన్ని త్రోసిపుచ్చే (మక్కా) అవిశ్వాసులు, ముష్రిక్కులు.

113. 'తిరస్కరించకుండా ఉండేవాళ్ళు' అంటే దైవమార్గంలో వలసపోయిన ముహాజిర్లు, అన్సారులు, ప్రళయదినం వరకూ పుట్టబోయే విశ్వాసులు అని భావం.

రించు.[114] “దీనికి గాను నేను మీనుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అడగటం లేదు.[115] ఇది సమస్త లోకవాసుల కోసం హితోప దేశం”[116] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

**91** “అల్లాహ్ ఏ మానవమాత్రునిపైనా ఎలాంటి విషయాన్నీ అవతరింపజేయ లేదు” అని పలికినప్పుడు ఈ (అవిశ్వాస) జనులు అల్లాహ్‌ను అర్థం చేసుకోవలసిన విధంగా అర్థం చేసుకోలేదు.[117] వారిని అడుగు: “మరి మూసా తెచ్చిన ఆ

قُلْ لَّآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا ۖ اِنْ هُوَ اِلَّا ذِكْرٰى لِلْعٰلَمِيْنَ ۝٩٠

وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖٓ اِذْ قَالُوْا مَآ اَنْزَلَ اللّٰهُ عَلٰى بَشَرٍ مِّنْ شَيْءٍ ۗ قُلْ مَنْ اَنْزَلَ الْكِتٰبَ الَّذِيْ جَآءَ بِهٖ مُوْسٰى نُوْرًا

114. ‘వారి మార్గాన్నే అనుసరించు’ అనంటే ఇంతకుముందు ఆయతులలో దేవుడు ప్రస్తావించిన ప్రవక్తలన్నమాట! వారంతా దేవుని ఏకత్వం (తౌహీద్) వైపుకే ప్రజలను పిలిచారు. కాబట్టి దేవుని ఏకత్వానికి సంబంధించినంతవరకు గతించిన ప్రవక్తల మార్గాన్ని అనుసరించవచ్చు. అలాగే గత ప్రవక్తలు అవలంబించిన షరీయతులో ఏదేని ఆజ్ఞ రద్దుకాకుండా ఉంటే దాన్ని కూడా అనుసరించవచ్చు (ఫత్‌హుల్ ఖదీర్). ఎందుకంటే ధార్మిక మూలాంశాలు ఏ షరీయతులోనయినా ఒకేవిధంగా ఉంటాయి. కాకపోతే వాటి పాక్షిక, సాపేక్షిక విషయాలు, పోకడలు మాత్రం విభిన్నంగా ఉంటాయి. “ఆయన నూహ్ ప్రవక్తకు ఆజ్ఞాపించిన ధర్మాన్నే నీకు కూడా నిర్ణయించాడు” అనే దివ్య వచనం ద్వారా కూడా ఈ సంగతి స్పష్టమవుతోంది (అష్ షూరా – 13).

115. అంటే నేను మిమ్మల్ని దైవమార్గం వైపుకు పిలిచి, మిమ్మల్ని నరకాగ్ని నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నందుకు మీనుంచి జీతం అడగటం లేదు. నేను చేసే ఈ పనికి మంచి ప్రతిఫలం పరలోకంలో అల్లాహ్ దగ్గర నాకు లభిస్తుంది.

116. సమస్త జనులు ఈ ఖుర్ఆన్ ద్వారా పాఠం నేర్చుకోవాలి. ఎందుకంటే ఈ ఉద్గ్రంథం మనిషిని అవిశ్వాసం మరియు బహుదైవోపాసన యొక్క అంధకారం నుంచి వెలికితీసి సన్మార్గమనే కాంతిని ప్రసాదిస్తుంది. కుడి ఎడమల అపవాదాల నుంచి, వంకరటింకర దారుల నుంచి రుజుమార్గం వైపుకు ఆహ్వానిస్తుంది. అయితే దీనిద్వారా ఉపదేశం పొందగోరే వారికి మాత్రమే అది తోడ్పడుతుంది. అంధులుగా, చెవిటివారుగా, మూగవారిగా వ్యవహరించగోరే వారికి ఎవరయినా ఏం చేయగలుగుతారు?

117. ఆయతులో **‘ఖద్రిహీ’** అని వచ్చింది. ‘ఖద్ర్’ అంటే సరిగ్గా అంచనా వేయటం అని అర్థం. ఒక వస్తువు యొక్క వాస్తవికతను తెలుసుకోవలసిన రీతిలో తెలుసుకోవటం, దాన్ని గుర్తించటం అన్న భావంలో ఈ పదం ఉపయోగించబడుతుంది.

وَّ هُدًى لِّلنَّاسِ تَجْعَلُوْنَهٗ قَرَاطِيْسَ تُبْدُوْنَهَا وَتُخْفُوْنَ كَثِيْرًا ۚ وَعُلِّمْتُمْ مَّا لَمْ تَعْلَمُوْٓا اَنْتُمْ وَلَآ اٰبَآؤُكُمْ ۭ قُلِ اللّٰهُ ۙ ثُمَّ ذَرْهُمْ

గ్రంథాన్ని ఎవరు అవతరింపజేసినట్టు? ఆ గ్రంథం ఒక జ్యోతి. మానవుల కొరకు మార్గదర్శకత్వం. మీరు దాన్ని వేర్వేరు కాగితాలుగా[118] విభజించి చూపుతున్నారు. ఎన్నో విషయాలను దాచేస్తున్నారు. మీకుగానీ, మీ పెద్దలకు గానీ

'వారు అల్లాహ్‌ను అర్థం చేసుకోవలసిన విధంగా చేసుకోలేదు' అంటే భావం మక్కాకు చెందిన ఈ అవిశ్వాసులు దైవవాణిని, దైవగ్రంథాన్ని తిరస్కరించి అల్లాహ్ విషయంలో తప్పుడు అంచనా వేశారు. ఎందుకంటే వారసలు అల్లాహ్ గురించి తెలుసుకోనేలేదు. అల్లాహ్‌కు సంబంధించిన జ్ఞానం ఏమాత్రం ఒంటపట్టలేదు. ఏమాత్రం వారికి ఈ 'జ్ఞానం' ఉన్నా ఈ సందేశాన్ని వారింత తేలిగ్గా కొట్టిపారేసేవారు కారు. ఈ అవగాహనాలేమి కారణంగానే వారు దైవప్రవక్త (స) ఆగమనం పట్ల కూడా సందిగ్ధానికి లోనయ్యారు. "ఒక మానవమాత్రునిపై దైవవాణి ఎలా అవతరిస్తుంది?" అన్న వారి సందేహమే వారి అజ్ఞానానికి మచ్చుతునక. దివ్య ఖుర్ఆన్‌లో మరోచోట సెలవీయబడింది : – "ఏమిటీ, మేము స్వయంగా వారిలో నుంచే ఒక మనిషిని ప్రభవింపజేసి, ప్రజలకు భయపెట్టు అని చెప్పటం, విశ్వసించిన వారికి వారి ప్రభువు వద్ద ఉన్నత పదవి ఉందన్న శుభవార్తను వినిపించు అని చెప్పి పంపటం ప్రజలకు వింతగా ఉందా?" (యూనుస్ – 2). వేరొకచోట ఏమనబడిందో చూడండి: "ప్రజల వద్దకు సన్మార్గం వచ్చేశాక, ఏమిటీ, దేవుడు ఒక మానవమాత్రుణ్ణి ప్రవక్తగా చేసి పంపాడా?' అని చెప్పి వారు దాన్ని విశ్వసించేందుకు నిరాకరించారు" (బనీ ఇస్రాయీల్ – 94). దీనికి సంబంధించిన మరికొంత వివరణ ఇంతకు ముందు 8వ ఆయతుకు ఇవ్వబడిన పాదసూచికలో కూడా ఉంది. దేవుడు ఒక మానవ మాత్రుణ్ణి ప్రవక్తగా నియమించి, అతని వద్దకు దైవగ్రంథం పంపటమేమిటీ? అన్నది అవిశ్వాసులకు కలిగిన పసలేని సందేహం. దానికి సమాధానంగా అల్లాహ్; ఒకవేళ అదే మీ నిరాకరణకు కారణమనుకుంటే, ఇంతకాలంగా మీరు నమ్ముతూ వస్తున్న తౌరాతు గ్రంథాన్ని మూసా – అలైహిస్సలాం–పై అవతరింపజేసినవాడెవడు? మరి మూసా మానవ మాత్రుడు కాడా?? అని ఈ సందేహాల స్వాములను అడగమని అంటున్నాడు.

118. పైన చెప్పిన వివరణ ప్రకారం ఈ మాట యూదులనుద్దేశించి చెప్పబడినది : మీరు తౌరాతు గ్రంథాన్ని ఖండఖండాలుగా విభజించారు. దాన్ని వేర్వేరు కాగితాల్లో ఉంచారు. మీకు లాభసాటిగా ఉన్నాయనుకున్నవాటిని బహిర్గతం చేస్తున్నారు. మీకు వ్యతిరేకంగా ఉన్నాయనుకున్న కాగితాలను దాచేస్తున్నారు. శిలాశిక్ష గురించి అడిగినప్పుడుగానీ,

فِي خَوْضِهِمْ يَلْعَبُونَ ﴿٩١﴾

తెలియని ఎన్నో విషయాలు (ఇందు మూలంగా) మీకు నేర్పబడ్డాయి."[119] దాన్ని అవతరింపజేసిన వాడు అల్లాహ్‌యే[120] అని చెప్పు. ఆ తర్వాత వాళ్లను వారి వ్యర్థ విషయాలలోనే ఆడుకోనివ్వు.

అంతిమదైవప్రవక్త (స) గుణగణాల గురించి చెప్పవలసివచ్చినప్పుడుగానీ మీరు సత్యాన్ని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు?

ఈ ఆయతులోని **'తజ్అలూనహూ', 'తుబ్దూనహా'** అన్న పదాలను కొంతమంది పండితులు 'యజ్అలూనహూ', 'యుబ్దూనహా' అని కూడా పఠించారన్న విషయం గమనార్హం. మొదటి రెండు పదాలకు 'మీరు చేస్తున్నారు' అన్న అర్థం వస్తుండగా, తర్వాతి రెండు పదాలకు 'వారు చేస్తున్నారు' అనే అర్థం వస్తుంది. హాఫిజ్ ఇబ్నె కసీర్ మరియు ఇమామ్ ఇబ్నె జరీర్ తబ్రీ రెండవ రకపు పఠనానికే ప్రాధాన్యత నిచ్చారు. ఎందుకంటే ఈ ఆయతు యూదులనుద్దేశించి చెప్పబడుతోంది. అదీగాక ఇది మక్కాలో అవతరించిన ఆయతు. అటువంటప్పుడు మక్కా కాలపు వాక్యాలు యూదులను నేరుగా ఏవిధంగా సంబోధిస్తాయని వారు ప్రశ్న లేవనెత్తారు. కనుక ఈ వాక్యం యూదులను ప్రత్యక్షంగా కాకుండా, పరోక్షంగా మాత్రమే సంబోధిస్తోందని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొంతమంది పండితులు ఈ ఆయతంతా ఫక్తు యూదులనుద్దేశించే అవతరించిందని నొక్కి వక్కాణించారు. ఎందుకంటే ఇందులో యూదులు తమలోని మంకుతనం, అసూయ, శత్రుత్వం మూలంగా అంతిమ దైవప్రవక్త (స)ను నిరాకరించారనీ, వారి వైరవైఖరిని ఎండగట్టడం అసలు ఈ ఆయతు ప్రధాన ఉద్దేశమనీ వారు వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఆయతుకు సంబంధించి ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు మూడు రకాల అభిప్రాయాలు వెలిబుచ్చారు : 1. ఆయతు సాంతం యూదులనుద్దేశించి అవతరించిందని అనేవారు కొందరు. 2. ఆయతు అంతా బహుదైవారాధకులకు సంబంధించినదని భావించేవారు మరి కొందరు. 3. ఆయతులోని ప్రథమ భాగం బహుదైవారాధకుల నుద్దేశించి, ద్వితీయభాగం యూదుల నుద్దేశించి చర్చిస్తోందని వాదించేవారు ఇంకొందరు. వాస్తవం దైవానికే ఎరుక.

119. ఈ మాట యూదులను దృష్టిలో పెట్టుకుని చెప్పబడింది అని అనుకునే పక్షంలో తౌరాతు ద్వారా మీకెన్నో విషయాలు తెలుపబడ్డాయి అన్న అర్థం వస్తుంది. అన్యథా ఖుర్ఆన్ ద్వారా నేర్పబడ్డాయి అన్న అర్థం వస్తుంది.

120. అవతరింపజేసిన వాడెవడు (మన్ అన్జల?) అన్న దానికి ఇది సమాధానం.

وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ مُّصَدِّقُ الَّذِيْ بَيْنَ يَدَيْهِ وَلِتُنْذِرَ
اُمَّ الْقُرٰى وَمَنْ حَوْلَهَا ۭ وَالَّذِيْنَ يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ يُؤْمِنُوْنَ بِهٖ
وَهُمْ عَلٰي صَلَاتِهِمْ يُحَافِظُوْنَ ﴿٩٢﴾

**92** ఇది కూడా మేము అవతరింపజేసిన గ్రంథమే. ఎంతో శుభప్రదమైనది, తన కంటే ముందున్న గ్రంథాలను ధృవీకరించేది. నీవు మక్కా (ఉమ్ముల్ ఖురా) వారినీ, దాని పరిసరాల వారిని హెచ్చరించటానికిగాను (దీనిని అవతరింపజేశాము). పరలోకంపై దృఢ విశ్వాసం ఉన్నవారు దీనిని విశ్వసిస్తారు; వారు తమ నమాజులను జాగ్రత్తగా కాపాడుకునే వారై ఉంటారు.

وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَي اللّٰهِ كَذِبًا اَوْ قَالَ اُوْحِيَ اِلَيَّ
وَلَمْ يُوْحَ اِلَيْهِ شَيْءٌ وَّمَنْ قَالَ سَاُنْزِلُ مِثْلَ مَآ اَنْزَلَ اللّٰهُ ۭ
وَلَوْ تَرٰٓى اِذِ الظّٰلِمُوْنَ فِيْ غَمَرٰتِ الْمَوْتِ وَالْمَلٰۗىِٕكَةُ بَاسِطُوْٓا

**93** అల్లాహ్‌పై అబద్ధాన్ని కల్పించే వాడికంటే, లేదా తనపై ఎలాంటి వహీ అవతరించకపోయినప్పటికీ 'నాపై వహీ అవతరించింది' అని చెప్పే వానికంటే లేదా అల్లాహ్ అవతరింపజేసినటువంటిదే 'నేను కూడా అవతరింపజేస్తాను' అని అనేవాడి కంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? ఈ దుర్మార్గులు[121] మరణ

121. అరబీలో **'జాలిమ్'** అని వచ్చింది. జాలిమ్ అంటే దుర్మార్గుడు అని అర్థం. దుర్మార్గానికి పాల్పడిన వారెవరయినా సరే ఈ ఆయతు భావపరిధిలోకి వస్తారు. అయితే దైవగ్రంథాన్ని త్రోసిపుచ్చేవాళ్ళు, తమను తాము దైవప్రవక్తలుగా ప్రకటించుకునే అబద్ధాలరాయుళ్ళు వీరిలో అందరికంటే ముందు పేర్కొనదగ్గవారు, పరమ దుర్మార్గులు. మృత్యువు ఒడిలో కొనఊపిరి ఘడియలు లెక్కపెట్టుకుంటున్నప్పుడు వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంటుంది. ప్రాణం తీయడానికి దైవదూతలు చేతులు వారి ముందుకు చాపుతూ ఉంటారు. "ఈ రోజు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది" అంటే ఈనాటితో ప్రపంచంలో మీకు నూకలు చెల్లాయి. ఈ రోజు మీ ప్రాణం తీయబడి, మీకు శిక్ష విధించటం మొదలవుతుందని భావం. ఆ శిక్ష మొదలయ్యే స్థలం సమాధి. సమాధి శిక్ష సత్యం అన్న దానికి ఇది ప్రబల తార్కాణం. సమాధి శిక్షే గనక లేనట్లయితే ప్రాణం తీసే దూతలు, "ఈ రోజు మీకు పరాభవంతో కూడిన శిక్ష విధించబడుతుంది" అని చెప్పటంలో అర్థమే లేదు. సమాధి అంటే 'బర్జఖ్ జీవితం' అన్నమాట. ఇహలోక జీవితం తర్వాత, పరలోక జీవితానికి ముందు మధ్యలో

أَيْدِيهِمْ أَخْرِجُوا أَنفُسَكُمُ ۖ الْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُونِ بِمَا
كُنتُمْ تَقُولُونَ عَلَى اللَّهِ غَيْرَ الْحَقِّ وَكُنتُمْ عَنْ آيَاتِهِ
تَسْتَكْبِرُونَ ﴿٩٣﴾

యాతనలో ఉన్నప్పుడు, దైవదూతలు తమ చేతులు చాచి, "సరే! ఇక మీ ప్రాణాలు (బయటికి) తీయండి. మీరు అల్లాహ్‌కు అబద్ధాలను ఆపాదించినందుకూ,[122] అల్లాహ్ ఆయతుల పట్ల గర్వాతిశయంతో విర్రవీగినందుకుగాను ఈ రోజు మీకు పరాభవంతో కూడిన శిక్ష విధించబడుతుంది" అని చెబుతుండగా (ఆ దృశ్యాన్ని) నీవు చూడగలిగితే ఎంత బావుండు!

وَلَقَدْ جِئْتُمُونَا فُرَادَىٰ كَمَا خَلَقْنَاكُمْ أَوَّلَ مَرَّةٍ وَتَرَكْتُم
مَّا خَوَّلْنَاكُمْ وَرَاءَ ظُهُورِكُمْ ۖ وَمَا نَرَىٰ مَعَكُمْ شُفَعَاءَكُمُ الَّذِينَ
زَعَمْتُمْ أَنَّهُمْ فِيكُمْ شُرَكَاءُ ۚ لَقَد تَّقَطَّعَ بَيْنَكُمْ وَضَلَّ عَنكُم
مَّا كُنتُمْ تَزْعُمُونَ ﴿٩٤﴾

**94** మేము మిమ్మల్ని మొదటిసారి పుట్టించినట్లుగానే, మీరు మా సన్నిధికి ఒంటరిగా[123] వచ్చారు. మేము మీకు ప్రసాదించిన దాన్నంతా మీ వెనుకే వదిలేసి వచ్చారు. మీ వ్యవహారాలలో మాకు భాగస్వాములని మీరు భావించిన మీ సిఫారసు దారులను కూడా ఇప్పుడు మేము మీవెంట చూడటం లేదు! నిజంగానే వారికీ – మీకూ మధ్య గల సంబంధాలన్నీ తెగి పోయాయి. మీరు నమ్ముతూ ఉన్నదంతా మీకు కనిపించకుండా పోయింది.

మరో జీవితం ఉంటుంది. దీన్నే 'బర్‌జఖ్ జీవితం' అంటారు. మరణించిన దగ్గర్నుంచి ప్రళయం వరకూ మనిషి ఇదే స్థితిలో ఉంటాడు. మనిషి ఖననం చేయబడినా, కాల్చివేయబడినా, క్రూరమృగాల వాతనపడి మరణించినా, సముద్ర కెరటాలలో చిక్కుకొని చనిపోయినా – ప్రళయం వరకూ అతను బర్‌జఖ్ జీవితంలో ఉన్నట్లే లెక్క. బర్‌జఖ్ జీవితంలోనూ మనిషి శిక్షలను ఎదుర్కొంటాడన్న విషయం ముమ్మాటికీ సత్యం. అతను ఏ స్థితిలో ఉన్నాసరే అల్లాహ్ అతన్ని శిక్షించగలడు.

122. దైవగ్రంథాల అవతరణను త్రోసిపుచ్చటం, దైవప్రవక్తలను తిరస్కరించటం, తమ వద్దకు దైవవాణి వస్తుందని కల్లబొల్లి కబుర్లు చెప్పటం – ఇవన్నీ అల్లాహ్‌కు అబద్ధాలు

**95** నిస్సందేహంగా విత్తనాన్ని, టెంకను చీల్చేవాడు అల్లాహ్‌యే.[124] ఆయన జీవమున్న దానిని జీవములేని దానిలో నుంచి తీస్తాడు.[125] జీవము లేని దానిని జీవమున్న దానిలో నుంచి తీసేవాడూ ఆయనే.[126] ఆయనే అల్లాహ్. మరలాంటప్పుడు మీరు (సత్యం నుండి) ఎటు మరలిపోతున్నారు?

إِنَّ ٱللَّهَ فَالِقُ ٱلْحَبِّ وَٱلنَّوَىٰ يُخْرِجُ ٱلْحَيَّ مِنَ ٱلْمَيِّتِ وَمُخْرِجُ ٱلْمَيِّتِ مِنَ ٱلْحَيِّ ذَٰلِكُمُ ٱللَّهُ فَأَنَّىٰ تُؤْفَكُونَ ﴿٩٥﴾

ఆపాదించటం క్రిందికే వస్తాయి. గర్వంతో విర్రవీగేవారే దైవప్రవక్తలను, దైవగ్రంథాలను తిరస్కరిస్తారు. ఇలాంటి వారికి అవమానకరమైన శిక్షపడటం ఖాయం.

123. మూలంలో **'ఫురాదా'** అనే పదం వచ్చింది. ఇది 'ఫర్‌దున్'కు బహువచనం. 'ఒక్కొక్కరే' అని దాని భావం; అంటే, మీరు సమూహంగా, జట్టుగా కలసిరారు. ఒక్కొక్కరే – వేర్వేరుగా – మా ముందు హాజరవుతారు. మీ దగ్గర మీ సిరిసంపదలు ఉండవు. మీరు పూజించే బూటకపు దైవాలు కూడా ఉండరు. అల్లాహ్‌ను కాదని మీరు కల్పించుకున్న దేవుని పార్ట్‌నర్లు ఎవరూ మీకు తోడుగా రారు. అంటే ఏ సహాయకులను, మరే ఆస్తిపాస్తులను, పదవులను చూసుకుని మీరు మిడిసిపడేవారో వాటిలో ఏ ఒక్కటీ ఆనాడు మీకు ఆసరాగా నిలబడవు.

124. దేవుని అపురూపమైన సృష్టి, అనుపమమైన ఏర్పాట్ల గురించి యిక్కడ పేర్కొనటం జరిగింది. విత్తనాన్ని, టెంకను రైతు నేలలో నాటగానే, దాన్ని అసాధారణమైన రీతిలో చీల్చి, దాన్నుంచి మొక్కలను మొలకెత్తించి, వాటి ద్వారా రకరకాల వృక్షాలను సృజిస్తాడు. నేల ఒక్కటే. దానికి సరఫరా చేయబడే నీరు కూడా ఒక్కటే. కాని ఏ విత్తనం నాటితే ఆ మొక్కే మొలకెత్తుతుంది. ఏ టెంకను నాటితే ఆ వృక్షమే పుడుతుంది. ఆ విధంగా ఆ నేలద్వారా రకరకాల ఆహార ధాన్యాలు, పండ్లు ఫలాలు, కూరగాయలు సమకూరుతాయి. అల్లాహ్‌గాక మరొకరెవరయినా ఈ పనుల్ని చేసిపెడుతున్నారా?; 'హబ్బున్' అంటే విత్తనం, గింజ; 'నవా' – ఇది నవాతున్‌కు బహువచనం. టెంకాయ అని దాని అర్థం.

125. అంటే విత్తనం, టెంక లాంటి జీవం లేని వస్తువుల నుండి ఆయన మొక్కలను మొలకెత్తిస్తాడు. అవి శాఖోపశాఖలుగా విస్తరిస్తాయి. వాటిలో జీవముంటుంది. అవి పండ్లు ఫలాలనిస్తాయి. వాటి ద్వారా ఆహారధాన్యాలు, పప్పు దినుసులు ప్రాప్తిస్తాయి. మరికొన్ని తీగలు, వృక్షాలు సువాసనను వెదజల్లుతుంటాయి. వాటికి రంగు రంగుల పూలు పూస్తాయి. వాటిని చూసి, వాటి సువాసనను పీల్చి మనిషి మధురానుభూతికి

فَالِقُ الْإِصْبَاحِ وَجَعَلَ اللَّيْلَ سَكَنًا وَالشَّمْسَ وَالْقَمَرَ حُسْبَانًا ۚ ذَٰلِكَ تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ﴿٩٦﴾

**96** ఉదయాన్ని వెలికి తీసేవాడు ఆయనే.[127] ఇంకా ఆయన రాత్రిని విశ్రాంతి సమయంగా చేశాడు.[128] సూర్య చంద్రుల లెక్కను నిర్ధారించాడు.[129] ఇదంతా సర్వాధిక్యుడు, మహాజ్ఞాని (అయిన అల్లాహ్) చేసిన నిర్ధారణ.

وَهُوَ الَّذِي جَعَلَ لَكُمُ النُّجُومَ لِتَهْتَدُوا بِهَا فِي ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ ۗ قَدْ فَصَّلْنَا الْآيَاتِ لِقَوْمٍ يَعْلَمُونَ ﴿٩٧﴾

**97** చీకట్లలోనూ, భూమిలోనూ, సముద్రం లోనూ మీరు మార్గం తెలుసుకునేందుకు గాను ఆయనే మీ కోసం నక్షత్రాలను[130] సృష్టించాడు. మేము జ్ఞానం కలవారి కోసం మా సూచనలను బాగా విడమరచి చెప్పాము.

లోనవుతాడు. అలాగే ఆయన వీర్యం నుంచి, గుడ్డు నుంచి మనుషలను, పక్షులను, పశువులను పుట్టిస్తాడు.

126. అంటే పశుపక్షాదుల నుంచి గుడ్డును తీస్తాడు. అది జీవములేని వస్తువుగా పరిగణించ బడుతుంది. విశ్వాసి– అవిశ్వాసిని కూడా సజీవులు నిర్జీవులుగా అభివర్ణించటం జరిగింది. అంటే ఆయన విశ్వాసి ఇంట అవిశ్వాసినీ, అవిశ్వాసి ఇంట విశ్వాసినీ పుట్టిస్తాడు. ఆయన లీలలను, అసాధారణ సృష్టి ప్రక్రియను ఎవరూ సవాలు చేయలేరు.

127. వెలుతురు – చీకట్ల, రేయింబవళ్ళ సృష్టికర్త కూడా ఆయనే. ఆయన రాత్రి చీకటి నుంచి ప్రభాత వెలుతురును వెలికి తీస్తాడు. దానిమూలంగా ప్రతి వస్తువూ జ్యోతిర్మయం అవుతుంది.

128. పగటి వెలుగులో మనిషి పరిశ్రమించి, చెమటోడ్చి అలసిపోతాడు. ఈ వ్యాపకాల నుంచి వేర్పడి అతను ప్రశాంతంగా నిద్రపోవటం అవసరం. అందుకే ఆయన రాత్రిపై చీకటి పొరలను దట్టంగా క్రమ్మి, దాన్ని విశ్రాంతి కోసం కేటాయించాడు.

129. సూర్యచంద్రుల కార్యపరిధి స్పష్టంగా నిర్ధారించబడింది. వాటి డ్యూటీ వేళలలో, పరిమితులలో ఎలాంటి మార్పూ పొడసూపదు. తమకు కేటాయించబడిన కక్ష్యలో అవి పరిభ్రమిస్తూ ఉంటాయి. ఈ కారణంగా చలికాలంలో పగలు చిన్నదిగా ఉండి రాత్రి సుదీర్ఘంగా ఉంటుంది. దీనికి భిన్నంగా వేసవి కాలంలో పగలు సుదీర్ఘంగా ఉంటుంది. రేయి చిన్నదిగా ఉంటుంది. మరిన్ని వివరాల కోసం యూనుస్ సూరాలోని 5వ ఆయతును, యాసీన్ సూరాలోని 40వ ఆయతును, అల్ ఆరాఫ్ సూరాలోని 54వ ఆయతును చూడండి.

130. నక్షత్రాల ఉనికికి సంబంధించి ఇక్కడ ఒక్క ప్రయోజనం మాత్రమే పేర్కొనబడింది.

**98** ఇంకా, మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించినవాడు ఆయనే. మరి ఒక స్థలం ఎక్కువ కాలం ఉండేదీ, ఇంకొక స్థలం తక్కువ కాలం[131] ఉండేదిగా నిర్ధారించ బడింది. అర్థం చేసుకోగలిగే వారి కోసం మేము మా సూచనలను స్పష్టంగా వివరించాము.

وَهُوَ الَّذِيٓ أَنشَأَكُم مِّن نَّفۡسٖ وَٰحِدَةٖ فَمُسۡتَقَرّٞ وَمُسۡتَوۡدَعٞۗ قَدۡ فَصَّلۡنَا ٱلۡأٓيَٰتِ لِقَوۡمٖ يَفۡقَهُونَ ٩٨

**99** ఇంకా – ఆకాశం నుంచి వర్షాన్ని కురిపించినవాడు ఆయనే. ఆ తరువాత దాని ద్వారా మేము అన్నిరకాల మొక్కల్ని వెలికితీశాము.[132] ఆపైన మేము పచ్చని

وَهُوَ ٱلَّذِيٓ أَنزَلَ مِنَ ٱلسَّمَآءِ مَآءٗ فَأَخۡرَجۡنَا بِهِۦ نَبَاتَ كُلِّ شَيۡءٖ فَأَخۡرَجۡنَا مِنۡهُ خَضِرٗا نُّخۡرِجُ مِنۡهُ حَبّٗا مُّتَرَاكِبٗا وَمِنَ ٱلنَّخۡلِ

ఇది కాకుండా మరో రెండు ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఖుర్ఆన్‌లో వేరేచోట వాటి ప్రస్తావన వచ్చింది. 1. ఆకాశానికి అలంకరణ. 2. షైతానులను తరిమికొట్టటానికి ఉపయోగపడే సాధనాలు (రుజూమల్లిష్షయాతీన్). అంటే షైతానులు ఆకాశాలలోకి పోవటానికి ప్రయత్నించినప్పుడు అవి అగ్ని గోళాలుగా మారి వాటిపై పడతాయి. ఈ మూడు విషయాలు మినహా ఎవరయినా ఈ నక్షత్రాల గురించి ఇతరత్రా నమ్మకాలు కలిగి ఉంటే అతను పొరబడ్డాడనీ, అల్లాహ్‌కు అబద్ధాన్ని ఆపాదించినట్లేనని కొంతమంది సలఫ్‌లు వ్యాఖ్యానించారు. దీన్నిబట్టి విదిత మయ్యేదేమిటంటే, మనదేశంలో జ్యోతిష్కులు నక్షత్రాల ఆధారంగా మనిషి భవిష్యత్తును గురించి, ప్రపంచంపై పడే వాటి ప్రభావం గురించి చెప్పేవన్నీ నిరాధారాలే, అవన్నీ షరీయతుకు విరుద్ధమైన విషయాలు. జోస్యం కూడా చేతబడిలో ఒక భాగమేనని ఒక హదీసులో చెప్పబడటం గమనార్హం : "ఎవరయితే నక్షత్రాల విద్యను ఆర్జించాడో అతను చేతబడి (జాలవిద్య) లోని ఒక భాగాన్ని నేర్చుకున్నాడు" (సహీహ్ అబూ దావూద్ నెంబరు : 3905; ఈ హదీసు 'హసన్' కోవకు చెందినదని అల్‌బానీ అభిప్రాయపడ్డారు).

131. చాలామంది ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు 'ముస్తఖిర్రున్' అంటే మాతృగర్భమనీ, 'ముస్తవ్‌దవున్' అంటే పురుషుని వెన్ను అనీ అభిప్రాయపడ్డారు (ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నె కసీర్).

132. ఈ ఆయతులో విశ్వప్రభువు యొక్క సృష్టి ప్రక్రియలోని అపురూపమైన అందాలు, అద్భుతాలు చిత్రించబడ్డాయి. వర్షాన్నే చూడండి. అది కురవగానే అప్పటివరకూ నెర్రలు కొట్టి ఉన్న నేల ఒక్కసారిగా పులకిస్తుంది. రకరకాల మొక్కలు అందులో

مِنْ طَلْعِهَا قِنْوَانٌ دَانِيَةٌ وَّجَنّٰتٍ مِّنْ اَعْنَابٍ وَّالزَّيْتُوْنَ
وَالرُّمَّانَ مُشْتَبِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ اُنْظُرُوْٓا اِلٰى ثَمَرِهٖٓ
اِذَآ اَثْمَرَ وَيَنْعِهٖ اِنَّ فِىْ ذٰلِكُمْ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٩٩﴾

కొమ్మను సృజించాము.[133] దానిద్వారా మేము ఒకదానిపై ఒకటి పేరుకుని ఉన్న గింజలు గల పంటల్ని పండిస్తాము.[134] ఖర్జూర చెట్ల నుంచి, అంటే వాటి పాళి నుండి క్రిందికి వ్రేలాడే పండ్ల గెలలను,[135] ద్రాక్ష తోటలను, జైతూనును (ఆలివ్ పండ్లను),[136] దానిమ్మ కాయలను ఉత్పన్నం చేశాము. వాటిలో కొన్ని ఒక దానిని ఇంకొకటి పోలి ఉంటాయి. మరి కొన్ని పోలి ఉండవు.[137] ప్రతి చెట్టుకు

మొలకెత్తుతాయి. చూస్తూ ఉండగానే నలువైపులా పచ్చిక బయళ్లు పరచుకుని అది ముస్తాబవుతుంది.

133. నేలలో చల్లబడిన ఒక చిన్న విత్తనం లేక టెంక క్రమక్రమంగా ఓ మహావృక్షంలా రూపు దాల్చటం, అది శాఖోపశాఖలుగా విస్తరించి నలుగురికీ నీడనివ్వటం, పువ్వులు, కాయలు, పండ్లతో అది పరిసరాల వారికి ప్రయోజనదాయకంగా మారటం, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడం – ఇదంతా ఆ పరిపాలకుని ప్రణాళికా రచనలో అంతర్భాగమే.

134. ఈ మొక్కల, మహావృక్షాల నుండి దేవుడు సృజించిన ధాన్యాలు, కాయలు, పండ్లు కూడా ఆయన అద్భుతసృష్టికి ప్రతిరూపమే. ఉదాహరణకు : గోధుమలు, వరిబుట్టలు, మొక్కజొన్న కండ్లు, గోధుమ, జొన్న వెన్నులు మొదలగు ధాన్యాలు యోచన చేసేవారికి ప్రబల నిదర్శనాలుగా ఉన్నాయి.

135. అరబీలో **'ఖిన్వానున్'** అని వచ్చింది. ఇది 'ఖిన్వున్'కు బహువచనం. గెల అని దీని అర్థం. ఖర్జూర వృక్షాల నుంచి మొదట పువ్వుల రూపంలో గెల బయటికి పొడుచుకు వస్తుంది. ఆ తరువాత దానికి చిన్న చిన్న పిందెలు మొలుస్తాయి. ఎండాకాలంలో అవి పండి కోతకు వస్తాయి. వాటిలో కొన్ని గెలలు క్రిందికి వ్రేలాడుతూ చేతికి అందుతూ ఉంటాయి. మరికొన్ని గెలలు అందవు (ఫత్హుల్ ఖదీర్).

136. అంటే మేము వర్షం ద్వారా మొలకెత్తించిన వృక్షాలలో ద్రాక్ష తీగెలు, జైతూను, దానిమ్మ వృక్షాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ మేము మీ ప్రయోజనార్థమే పుట్టించాము. అయినా మీరు ఈ సృష్టిపై యోచన చెయ్యరేమిటి?!

137. అంటే గుణాల, స్వభావాల రీత్యా కొన్ని పండ్లు పరస్పరం పోలి ఉంటాయి. అయినా

కాసినకాయ పెరిగి పెద్దదవు తున్నప్పుడు, అది పండుతున్నప్పుడు కాస్త నిశిత దృష్టితో చూడండి! నమ్మేవారి కోసం వీటిలో నిదర్శనాలున్నాయి.[138]

**100** ప్రజలు జిన్నాతులను అల్లాహ్‌కు భాగస్వాములుగా ఖరారు చేసుకున్నారు. మరి చూడబోతే వాళ్లను సృష్టించింది కూడా ఆయనే. అంతేకాదు, వీళ్లు ఎటువంటి జ్ఞానం లేకుండానే ఆయనకు కుమారులను, కుమార్తెలను కూడా కల్పించారు. వాస్తవానికి వీళ్లు చెప్పే ఈ మాటలకు ఆయన పవిత్రుడు, ఉన్నతుడు.

وَجَعَلُوا لِلَّهِ شُرَكَاءَ الْجِنَّ وَخَلَقَهُمْ وَخَرَقُوا لَهُ بَنِينَ وَبَنَاتٍ
بِغَيْرِ عِلْمٍ سُبْحَانَهُ وَتَعَالَىٰ عَمَّا يَصِفُونَ ﴿١٠٠﴾

**101** ఆకాశాలను, భూమినీ ఆవిష్కరించినవాడు ఆయనే. అల్లాహ్‌కు భార్యయే లేనపుడు ఆయనకు సంతానం ఎలా కలుగుతుంది? ఆయన ప్రతి వస్తువునూ సృష్టించాడు.[139] ఆయనకు ప్రతిదీ బాగా తెలుసు.

بَدِيعُ السَّمَاوَاتِ وَالْأَرْضِ أَنَّىٰ يَكُونُ لَهُ وَلَدٌ وَلَمْ تَكُن لَّهُ
صَاحِبَةٌ وَخَلَقَ كُلَّ شَيْءٍ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١٠١﴾

దేని ప్రత్యేకత దానిదే. వాటి రంగు వేరు, రూపు వేరు, రుచి వేరు. వాసన వేరు. కొన్ని వృక్షాల ఆకులు పరస్పరం పోలి ఉంటాయి. కాని వాటి పండ్లు మాత్రం భిన్నంగా ఉంటాయి.

138. ఇప్పటివరకూ పేర్కొనబడిన వస్తువులన్నింటిలోనూ సృష్టికర్త యొక్క అసాధారణమైన శక్తి, సామర్థ్యాలతో పాటు ఆయన వివేచనం, దాక్షిణ్యం, యుక్తి తొణకిసలాడు తున్నాయి.

139. అంటే – ఏ విధంగా ఈ వస్తువులన్నింటినీ సృష్టించటంలో దేవుడు ఒంటరివాడో, సాటిలేనివాడో అదేవిధంగా ఆరాధనల, అర్చనల విషయంలో కూడా ఆయన ఒంటరివాడు, సాటిలేనివాడు. కాబట్టి ఆరాధనల్లో ఆయనకు భాగస్వాములుగా ఇంకొకరెవరినీ చేర్చరాదు. కాని జనులు ఈ సాటిలేని అల్లాహ్‌ను వదిలి జిన్నాతులను భాగస్వాములుగా నిలబెట్టారు. వాస్తవానికి జిన్నాతులను పుట్టించినవాడు కూడా అల్లాహ్‌యే. బహుదైవారాధకులు సాధారణంగా విగ్రహాలను, రాళ్లు రప్పలను,

ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ لَا إِلَٰهَ إِلَّا هُوَ خَالِقُ كُلِّ شَيْءٍ فَاعْبُدُوهُ وَهُوَ
عَلَىٰ كُلِّ شَيْءٍ وَكِيلٌ ۝١٠٢

**102** ఆయనే అల్లాహ్. మీ ప్రభువు. ఆయన తప్ప మరొకరెవరూ ఆరాధ్యులు కారు. సమస్త వస్తువులను సృష్టించిన వాడు ఆయనే. కాబట్టి మీరు ఆయన్నే ఆరాధించండి. అన్ని విషయాల కార్య సాధకుడు ఆయనే.

لَا تُدْرِكُهُ الْأَبْصَارُ وَهُوَ يُدْرِكُ الْأَبْصَارَ وَهُوَ اللَّطِيفُ
الْخَبِيرُ ۝١٠٣

**103** ఎవరి చూపులు కూడా ఆయన్ని అందుకోజాలవు.[140] ఆయన మాత్రం అందరి చూపులను అందుకోగలడు. ఆయన సూక్ష్మదృష్టి కలవాడు. సర్వమూ తెలిసినవాడు.

సమాధులలో పూడ్చిపెట్టబడిన వ్యక్తులను పూజిస్తుంటారు. కాని ఈ వచనంలో, వారు జిన్నాతులను ఆరాధ్య దైవాలుగా చేసుకున్నారని అనబడింది! ఇక్కడ జిన్నాతులంటే భావం షైతానులు. వాటి ప్రేరణపైనే జనులు షిర్క్‌కి పాల్పడతారు. ఆ విధంగా వారు షైతాన్‌కు దాసోహమన్నారు. ఈ విషయం దివ్య ఖుర్ఆన్‌లో పెక్కుచోట్ల ప్రస్తావించబడింది. ఉదాహరణకు : అన్ నిసా సూరాలోని 117వ వచనం, మర్యమ్ సూరాలోని 44వ వచనం, యాసీన్ సూరాలోని 60వ వచనం, సబా సూరాలోని 41వ వచనం.

140. 'చూపులు ఆయన్ని అందుకోజాలవు' అన్నది ఇహలోక జీవితానికే వర్తిస్తుంది. అంటే ప్రస్తుతం మనిషి తనకుగల కంటిచూపుతో అల్లాహ్‌ను చూడలేడు. అయితే ప్రళయదినాన విశ్వాసులు అల్లాహ్‌ను చూస్తారనీ, స్వర్గంలో కూడా అల్లాహ్ దర్శన భాగ్యం వారికి ప్రాప్తిస్తుందనీ ప్రామాణికమైన మరియు ముతవాతిర్ హదీసుల ద్వారా మనకు రుజువు లభిస్తోంది. కాబట్టి ఎవరయినా ఈ ఆయతును ఆధారంగా చేసుకుని అల్లాహ్‌ను ఎవరూ – ప్రపంచంలోగానీ, పరలోకంలోగానీ – చూడలేరని అంటే అది సరైంది కాదు. 'మూతజిలా' అనే వర్గం ఈ అభిప్రాయాన్నే వ్యక్తం చేసింది. కాని నిజానికి మానవులు అల్లాహ్‌ను చూడలేకపోయేది ప్రపంచంలో మాత్రమే. ప్రపంచంలో మానవులెవరూ అల్లాహ్‌ను చూడలేరన్న విషయం అక్షరాలా సత్యం. అందుకే హజ్రత్ ఆయిషా (ర.అన్హా) గారు సయితం ఈ ఆయతును ఉదాహరిస్తూ ఇలా అన్నారు : "దైవప్రవక్త (సఅసం) – మేరాజ్ యాత్ర సందర్భంగా – అల్లాహ్‌ను దర్శించారని చెప్పినవాడు ఖచ్చితంగా అసత్యం పలికాడు" (సహీహ్ బుఖారీ : అల్ అన్ ఆమ్ సూరా వ్యాఖ్యానం). ఎందుకంటే ఈ ఆయతు చెప్పేదాన్ని బట్టి ప్రవక్త సహా ఎవరూ దైవాన్ని దర్శించే శక్తి, తాహతు కలిగిలేరు. కాకపోతే పరలోక జీవితంలో

قَدْ جَاءَكُمْ بَصَائِرُ مِنْ رَبِّكُمْ ۖ فَمَنْ أَبْصَرَ فَلِنَفْسِهِ ۖ وَمَنْ
عَمِيَ فَعَلَيْهَا ۚ وَمَا أَنَا عَلَيْكُمْ بِحَفِيظٍ ﴿١٠٤﴾

**104** “నిస్సందేహంగా మీ వద్దకు మీ ప్రభువు తరఫునుంచి సత్యాన్ని దర్శించే సూచనలు వచ్చేశాయి. కనుక దాన్ని చూసినవాడు తనకు లాభం చేకూర్చుకుంటాడు. గ్రుడ్డిగా వ్యవహరిస్తే తనకే నష్టం.[141] నేను మాత్రం మీపై రక్షకుణ్ణి కాను”[142] (అని ఓ ప్రవక్తా! చెప్పు).

وَكَذَٰلِكَ نُصَرِّفُ الْآيَاتِ وَلِيَقُولُوا دَرَسْتَ وَلِنُبَيِّنَهُ
لِقَوْمٍ يَعْلَمُونَ ﴿١٠٥﴾

**105** ఈ విధంగా మేము సూచనలను విభిన్న కోణాల నుంచి విశదీకరిస్తూ ఉంటాము– “నీవు ఎవరి వద్దనో పాఠాలు నేర్చుకున్నావు”[143] అని వారు చెప్పేటందుకు, దాన్ని విజ్ఞులకు బాగా స్పష్ట పరచే టందుకుగాను (మేమిలా చేస్తాము).

ఈ దర్శన భాగ్యం సాధ్యమవుతుంది. దివ్య ఖుర్ఆన్‌లో మరోచోట సెలవీయబడినట్లు: “ఆనాడు ఎన్నో ముఖాలు ప్రఫుల్లంగా, తాజాగా ఉంటాయి. అవి తమ ప్రభువు వంక చూస్తూ ఉంటాయి” అన్న వచనాన్నిబట్టి కూడా ఈ దర్శన భాగ్యం నిజం అని తేటతెల్లమవుతోంది.

141. అరబీలో **‘బసాయిర్’** అని వచ్చింది. ఇది ‘బసీరతున్’కు బహువచనం. మనోదృష్టిని, కాంతిని బసీరత్ అంటారు. ఖుర్ఆన్‌లో పలుచోట్ల, పదే పదే వివరించబడుతున్న ఆధారాలు, నిదర్శనాలు అని ఇక్కడ దాని భావం. ఈ నిదర్శనాలను దైవప్రవక్త(సఅసం) కూడా హదీసులలో వివరించారు. ఈ నిదర్శనాలను చూసి, సన్మార్గాన్ని పొందిన వాడు తన స్వయానికి మేలు చేసుకున్న వాడవుతాడు. అక్కర లేదనుకున్నవాడు నిలువునా మునిగిపోతాడు. వేరొకచోట ఇలా సెలవీయబడింది : “ఎవరు సన్మార్గానికి వచ్చాడో అతను తన మంచి కోసమే సన్మార్గానికి వచ్చాడు. మరెవడు అపమార్గానికి గురయ్యాడో వాడు తన కీడుకోసమే అపమార్గానికి గురయ్యాడు” (బనీ ఇస్రాయీల్ – 15).

142. **‘నేను మీ రక్షకుణ్ణి కాను’** అని ప్రవక్త (స) చెప్పటంలోని ఉద్దేశం ఏమిటంటే; తాను సందేశహరుడు మాత్రమే. స్వర్గలోక శుభవార్తను వినిపించడం, నరక శిక్ష గురించి భయపెట్టడం, సన్మార్గం ఏదో వివరించటం వరకే తన బాధ్యత. సన్మార్గంపై నడిపించేది అల్లాహ్‌యే.

143. దేవుని ఏకత్వం (తౌహీద్) గురించి, దానికి సంబంధించిన నిదర్శనాల గురించి ఉపమానాలతో సహా విభిన్న రీతులలో వివరించటం చూసి బహుదైవారాధకులు

اتَّبِعْ مَا أُوحِيَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ وَأَعْرِضْ
عَنِ الْمُشْرِكِينَ ﴿١٠٦﴾

**106** ఓ ప్రవక్తా! నీవు మాత్రం నీ ప్రభువు తరఫునుంచి నీ వద్దకు వహీ ద్వారా పంపబడుతున్న విధానాన్ని అనుసరిస్తూ ఉండు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. ముష్రిక్కులను పట్టించుకోకు.

وَلَوْ شَاءَ اللَّهُ مَا أَشْرَكُوا ۗ وَمَا جَعَلْنَاكَ عَلَيْهِمْ حَفِيظًا ۖ
وَمَا أَنتَ عَلَيْهِم بِوَكِيلٍ ﴿١٠٧﴾

**107** అల్లాహ్ గనక తలచుకుని ఉంటే వారు షిర్క్‌కు ఒడిగట్టే వారే కారు.[144] మేము నిన్ను వాళ్ళపై కావలివానిగా నియమించలేదు. నువ్వు వారి వ్యవహారాలకు బాధ్యుడవూ కావు.[145]

ఆశ్చర్యపోతారు. 'బహుశా ముహమ్మద్ (సఅసం) ఈ విషయాలను ఎవరి దగ్గరో నేర్చుకుని ఉంటాడు!' అని చెప్పుకుంటారు. ఖుర్ఆన్‌లోనే మరోచోట ఇలా వుంది : "అవిశ్వాసులు ఇలా అంటారు–'ఈ ఖుర్ఆన్ ఇతని ద్వారా చేయబడిన ఒక కల్పన. ఈ కల్పనలో ఇతరులు కూడా ఇతనికి సాయం చేశారు'. వీళ్లు ఈ విధంగా చెప్పి దుర్మార్గానికి, పెద్ద అపవాదానికి ఒడిగట్టారు. 'ఇవి పూర్వకాలం నాటి ప్రజలు అల్లిన కట్టుకథలు. వాటినే ఇతను వ్రాస్తున్నాడు' అని కూడా వాళ్ళన్నారు" (అల్ ఫుర్ఖాన్–4, 5). వాస్తవానికి వాళ్లు అనుకుంటున్నవేవీ నిజం కావు. విజ్ఞత, వివేచన గల వారికి విషయాన్ని పూసగుచ్చినట్లుగా వివరించి, వారిపట్ల గల కర్తవ్యాన్ని నిర్వర్తించటమే దీని అసలు ఉద్దేశం.

144. ఇంతకు ముందు ఈ విషయంపై వివరణ వచ్చింది. దేవుడు తలచుకోవటం వేరు, ఆయన ప్రసన్నత వేరు. దాసుడు షిర్క్‌కు ఒడిగట్టకుండా ఉన్నప్పుడు మాత్రమే ఆయన ప్రసన్నత లభిస్తుంది. ఇందులోనే అతని శ్రేయోసాఫల్యాలు ఇమిడి ఉన్నాయి. అయితే అల్లాహ్ మనిషికి ఒకింత స్వేచ్ఛనూ, ఎంపిక అధికారాన్ని కూడా ఇచ్చాడు. బలవంతంగా మనిషి మెడ వంచి, అతన్ని లొంగదీసుకోవాలన్నది ఆయన అభిమతం కానేకాదు. ఒకవేళ ఆయన అలా చేయదలచుకుంటే చిటికెలోనే ఆ పని అయిపోతుంది. ఇది బలాత్కారం క్రిందికి వస్తుంది. బలవంతంగా మనిషిని తన దారికి రప్పించుకున్న నాడు మనిషి పరీక్షించబడడు. అడ్డదారులు తొక్కే స్వేచ్ఛ, కాల్పనిక దేవుళ్ళను మొక్కే స్వాతంత్ర్యం ఉండి కూడా ఎవడు నిజదైవం వైపుకు వస్తాడో చూడాలన్నదే ఆయన అభిమతం (మరిన్ని వివరాల కోసం అల్ బఖర సూరాలోని 253వ ఆయతు, అల్ అన్ఆమ్ సూరాలోని 35వ ఆయతుకు వ్యాఖ్యానం చూడండి).

145. ఈ విషయం కూడా ఖుర్ఆన్‌లో ఎన్నోచోట్ల ప్రస్తావించబడింది. దైవప్రవక్త (స)

108 వారు అల్లాహ్‌ను వదలి వేడుకునే వారిని మీరు దూషించకండి. ఎందుకంటే దీనికి బదులుగా వారు కూడా తమ అజ్ఞానం చేత మితిమీరిపోయి అల్లాహ్‌ను దూషిస్తారు.[146] ఈ విధంగానే మేము అన్ని సమాజాలవారికీ వారి పనులు అందమైనవిగా చేశాము. తర్వాత వారంతా తమ ప్రభువు వద్దకే మరలి వెళతారు. అప్పుడు ఆయన, వారు చేస్తూ ఉన్న దేమిటో వారికి ఎరుక పరుస్తాడు.

وَلَا تَسُبُّوا الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ فَيَسُبُّوا اللّٰهَ عَدْوًاۢ بِغَيْرِ عِلْمٍ ۗ كَذٰلِكَ زَيَّنَّا لِكُلِّ اُمَّةٍ عَمَلَهُمْ ۪ ثُمَّ اِلٰى رَبِّهِمْ مَّرْجِعُهُمْ فَيُنَبِّئُهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٠٨﴾

109 వీళ్లు అల్లాహ్‌పై అతి గట్టిగా ప్రమాణం చేస్తూ,[147] తమ వద్దకు ఏదైనా సూచన గనక వస్తే[148] తప్పకుండా విశ్వసిస్తామని అన్నారు. (ఓ ప్రవక్తా!) "సూచనలన్నీ అల్లాహ్ అధీనంలో ఉన్నాయి"[149] అని వారికి చెప్పు. నీకేం తెలుసు? ఒకవేళ ఆ సూచనలు వచ్చి నప్పటికీ వీళ్లు మాత్రం విశ్వసించే వారు కారు.

وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ جَآءَتْهُمْ اٰيَةٌ لَّيُؤْمِنُنَّ بِهَا ۗ قُلْ اِنَّمَا الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ وَمَا يُشْعِرُكُمْ ۙ اَنَّهَآ اِذَا جَآءَتْ لَا يُؤْمِنُوْنَ ﴿١٠٩﴾

వారి సందేశ ప్రధానమైన బాధ్యతను నిర్దిష్టంగా చెప్పటం దీని ముఖ్యోద్దేశం. దైవసందేశాన్ని మానవాళికి చేరవేసి, వారిని సన్మార్గం వైపుకు పిలువటం వరకే ప్రవక్తల పని. అంతకు మించిన అధికారం వారికి ఉండదు. ఒకవేళ అంతిమ దైవప్రవక్త (స)కే గనక ఈ మేరకు ఏవైనా ప్రత్యేక అధికారాలు ఉండి ఉంటే ఆయన నిత్యం తనకు వెన్నుదన్నుగా నిలిచిన తన పినతండ్రి అబూ తాలిబ్‌ను ముస్లింగా మార్చుకునేవారే. ఆయన ఇస్లాం స్వీకరించాలని దైవప్రవక్త (స) ఎంతగానో కాంక్షించారు. కాని అబూ తాలిబ్‌కు ఆ సద్బుద్ధి కలగలేదు.

146. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే, ఒక చర్య వల్ల ఆశించిన ప్రయోజనం కన్నా నష్టం అధికంగా వాటిల్లుతున్నప్పుడు ఆ చర్య గైకొనకుండా ఉండటమే మంచిది. అందుకే మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు మీరు మరొకరి తల్లిదండ్రులను దూషించి మీ తల్లి దండ్రులపై కూడా దూషణాస్త్రాలు వచ్చిపడటానికి కారకులు అవకండని ప్రబోధించారు (సహీహ్ ముస్లిం : కితాబుల్ ఈమాన్). చెడును రూపుమాపే క్రమంలో,

**110** తొలిసారి ఏ విధంగానయితే వీళ్లు దీనిని విశ్వసించలేదో[150] అదే విధంగా మేము కూడా వీళ్ల హృదయాలను, వీళ్ల చూపులను తిప్పివేస్తాము. వారిని వారి తలబిరుసుతనంలోనే, దారితప్పి తిరిగేలా వదలిపెడతాము.

وَنُقَلِّبُ أَفْئِدَتَهُمْ وَأَبْصَارَهُمْ كَمَا لَمْ يُؤْمِنُوا بِهِ أَوَّلَ مَرَّةٍ وَنَذَرُهُمْ فِي طُغْيَانِهِمْ يَعْمَهُونَ ﴿١١٠﴾

దానికి దారితీసే మార్గాలను సయితం మూసివేయాలన్న ఆదేశానికి ఈ ఆయతు మూలం వంటిదని ఇమామ్ షౌకానీ అభిప్రాయపడ్డారు (ఫత్‌హుల్ ఖదీర్).

147. కేవలం ప్రమాణాలు చేయటమేకాదు, గట్టిగా ప్రమాణాలు చేస్తారు.

148. అంటే దేవుని తరఫునుంచి ఏదైనా అద్భుతాన్ని, మహిమను చూపిస్తే నిన్ను నమ్ముతాము అన్నది అవిశ్వాసుల ఉద్దేశం. దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) గార్కి ఇవ్వబడిన కర్రలాంటిది, ప్రవక్త ఈసాకు ఇవ్వబడిన మహిమల్లాంటివి, సమూద్ జాతి వారి వద్దకు పంపబడిన ఒంటె లాంటిది ఏదైనా తమకు కూడా చూపిస్తే, తాము విశ్వసించటానికి పరిస్థితి అనుకూలిస్తుంది. తమ మనసు కుదుటపడుతుంది అని వారు చెప్పదలిచారు.

149. ఇస్లాంను అవలంబించకుండా ఉండటానికి, ఇస్లాం పట్ల శత్రుత్వంతో వారు ఇలాంటి డిమాండ్లు చేస్తున్నారే తప్ప, నిజంగా విశ్వసించే ఉద్దేశ్యంతో కానేకాదు. ఎందుకంటే వారి మనసులు నిర్మలంగా లేవు. అదలా ఉంచితే అద్భుతాలు చేసి చూపటం, చమత్కారాలను ప్రదర్శించటం, సూచనలను అవతరింపజేయటం – ఇవన్నీ అల్లాహ్ అభీష్టంపై ఆధారపడి వున్నాయి. ఆయన గనక కోరితే వారి ఈ కోర్కెను తీర్చగలడు. 'సఫా' పర్వతాన్ని బంగారు పర్వతంగా గనక మారిస్తే తామంతా విశ్వసిస్తామని మక్కా అవిశ్వాసులు చెప్పినట్లు కొన్ని 'ముర్సల్' ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది. అల్లాహ్ వీళ్ల కోర్కెను మన్నించి సఫా పర్వతాన్ని బంగారు పర్వతంగా మార్చటం ఆయనకు కష్టతరం కాదు. కాని ఆ తరువాత కూడా వీళ్లు విశ్వసించకపోతే, సమూలంగా తుడిచిపెట్టబడే శిక్ష వీరిపై అవతరిస్తుంది అని జిబ్రయీల్ (అలైహిస్సలాం) చెప్పటంతో అలా చేయవద్దని మహాప్రవక్త (స) అభ్యర్థించారు (ఇబ్నె కసీర్).

150. హృదయాలను, చూపులను త్రిప్పటమంటే అర్థం; అన్ని విషయాలు తెలిసిన మీదట కూడా వీళ్లు మొదటిసారి విశ్వసించేందుకు నిరాకరించటం వల్ల వారికి దరిద్రం చుట్టుముట్టింది. సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను, మంచీచెడులను పరికించే వారి విచక్షణా జ్ఞానం క్షీణించింది. అందువల్ల ఇక మీదట కూడా వారు సత్యామృతాన్ని ఆస్వాదించే అవకాశాలు లేకుండా పోయాయి (ఇబ్నె కసీర్).

وَلَوْ أَنَّنَا نَزَّلْنَآ إِلَيْهِمُ الْمَلٰٓئِكَةَ وَكَلَّمَهُمُ الْمَوْتٰى وَ
حَشَرْنَا عَلَيْهِمْ كُلَّ شَىْءٍ قُبُلًا مَّا كَانُوْا لِيُؤْمِنُوْٓا إِلَّآ أَنْ يَّشَآءَ
اللّٰهُ وَلٰكِنَّ أَكْثَرَهُمْ يَجْهَلُوْنَ ﴿١١١﴾

**111** మేము వాళ్ళ దగ్గరికి దూతలను పంపించినా,[151] మృతులు వారితో మాట్లాడినా,[152] సమస్త వస్తువులను మేము వారి కళ్ళ ఎదుటే తెచ్చిపెట్టినా[153] వాళ్ళు విశ్వసించటమనేది కల్ల. ఒకవేళ అల్లాహ్ తలిస్తే అది వేరే విషయం. అయితే వీళ్ళలో చాలామంది అజ్ఞానపు మాటలు మాట్లాడేవారే.[154]

وَكَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِىٍّ عَدُوًّا شَيٰطِيْنَ الْإِنْسِ وَالْجِنِّ

**112** ఇదే విధంగా మేము ప్రతి ప్రవక్తకూ జిన్నులలోని షైతానులను, మనుషులలోని షైతానులను శత్రువులుగా చేశాము.[155]

151. దేవుడు దైవదూతలను ఎందుకు దింపటం లేదు? అని వారు పదే పదే ప్రశ్నిస్తున్నారు కదూ! ఒకవేళ దైవదూతలనే ప్రత్యక్షపరచినా వారు విశ్వసిస్తారా?

152. మరణించిన వారు లేచి వచ్చి ముహమ్మద్ (స) దేవుని అంతిమ ప్రవక్త అని సాక్ష్యమిచ్చినా వీళ్లు నమ్మరు.

153. వాళ్లు మాటిమాటికీ కోరుతున్న సూచనలను, మహిమలను వారి కళ్ల ముందే ప్రోగుచేసినా వారు విశ్వసిస్తారన్న భరోసా ఏమీ లేదు. దీనికి మరో భావం ఇది: ఒకవేళ భూమండలంలోని వస్తువులన్నింటినీ వారి ఎదుట తీసుకువచ్చి ప్రవక్తల పరంపర సత్యబద్ధమైన విషయమని వాటిచేత సాక్ష్యం ఇప్పించినా వాళ్లు విశ్వసిస్తారన్న గ్యారంటీ ఏమీ లేదు. ఇదే భావాన్నిచ్చే ఇంకొక వచనం కూడా ఖుర్ఆన్‌లో ఉంది : "ఎవరి విషయంలో నీ ప్రభువు మాట నిజమని రుజువు అయిపోయిందో వారిముందు అన్ని రకాల నిదర్శనాలు వచ్చినాసరే – బాధాకరమైన శిక్షను చవిచూసేవరకూ వారు విశ్వసించరు" (యూనుస్ – 96, 97).

154. వారి ఈ మంకుతనమే వారికీ–సత్యస్వీకారానికి మధ్య అడ్డుగోడగా నిలిచివుంది. ఈ మంకుతనం, అజ్ఞానం వైదొలగినట్లయితే బహుశా వారికి సత్యాసత్యాలు, ఉచితానుచితాలు అర్థం కావచ్చు. సత్యం అవగతమైనప్పుడు దైవచిత్తమయితే సన్మార్గ భాగ్యం కూడా ప్రాప్తించవచ్చు.

155. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను ఓదార్చడానికి ఇవ్వబడిన ఉపమానాలలో ఇది కూడా ఒకటి. యదార్థమేమిటంటే (ఓ ముహమ్మద్!) ఇంతకుముందు వచ్చిన ప్రవక్తలందరూ జనుల చేత ధిక్కరించబడ్డారు. బాధించబడ్డారు. అయినప్పటికీ వారు ఏవిధంగా గుండె నిబ్బరంతో, ధైర్యంతో తమ పనిని సజావుగా చేసుకు పోయారో

يُوحِي بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ زُخْرُفَ الْقَوْلِ غُرُورًا ۚ وَلَوْ شَاءَ
رَبُّكَ مَا فَعَلُوهُ ۖ فَذَرْهُمْ وَمَا يَفْتَرُونَ ﴿١١٢﴾

వారిలోని కొందరు మరి కొందరిని మోసపుచ్చటానికి ముచ్చటగొలిపే మాటలతో ప్రేరేపిస్తుంటారు.[156] నీ ప్రభువే గనక తలచుకుంటే వారెన్నటికీ అలా చేయలేరు.[157] కాబట్టి వాళ్ళను, వారి కల్పనలను వదలివెయ్యి.

وَلِتَصْغَىٰ إِلَيْهِ أَفْئِدَةُ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ
وَلِيَرْضَوْهُ وَلِيَقْتَرِفُوا مَا هُم مُّقْتَرِفُونَ ﴿١١٣﴾

**113** పరలోకాన్ని విశ్వసించని వారి మనసులు దానివైపుకు మొగ్గాలనీ, దానిని ఇష్టపడాలనీ, తాము ఒడిగట్టిన పాపాలకు వారు కూడా ఒడిగట్టాలని (వారీ మాయోపాయాలు చేస్తున్నారు).[158]

అదేవిధంగా నీవు కూడా ధర్మవిరోధులకు వ్యతిరేకంగా సహనస్థయిర్యాలను ప్రదర్శించు.

ఈ ఆయతు ద్వారా అవగతమయ్యే మరో విషయమేమిటంటే షైతాను అనుయాయులు మనుషుల్లోనే గాకుండా జిన్నుల్లో కూడా ఉంటారు. ఈ రెండు వర్గాలలోని గర్విష్టులు, తలబిరుసులు, పొగరుబోతులు షైతాను అడుగులకు మడుగులొత్తుతూ ధర్మ సంస్థాపనా మార్గంలో అడ్డంకులు సృష్టిస్తూ ఉంటారు.

156. మూలంలో **'యూహీ'** అన్న పదం ఉపయోగించబడింది. ఇది 'వహ్‌యున్' నుంచి వచ్చింది. రహస్యంగా చెప్పే మాటను 'వహ్‌యున్' అంటారు. అంటే ఈ దుర్మార్గులు మనుషులను, జిన్నులను పెడత్రోవపట్టించే ఉద్దేశంతో ఒండొకరికి కొత్త కొత్త చిట్కాలు నేర్పుతుంటారు. కొంగ్రొత్త వ్యూహాలు రచిస్తూ ఉంటారు. మాయ మాటలతో ఏమార్చే ప్రయత్నాలు చేస్తుంటారు. మీరు గమనిస్తూనే ఉంటారు: షైతాను పోకడలను వ్యాపింపజేయటంలో జనులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తారు. సమాజంలో చెడు శీఘ్రగతిన పెచ్చరిల్లుతుంది.

157. షైతాను పోకడలను అడ్డుకుని, సమాజంలో చెడుగును పెంచి పోషించే కుత్సితులకు ముకుత్రాడు బిగించే శక్తి అల్లాహ్‌కు ఉంది. అయితే ఆయన అందరికీ ఒకింత 'విడుపు'ను ఇచ్చాడు. అందరిపట్లా సడలింపుల వైఖరిని అవలంబిస్తూ ఉన్నాడు. బలవంతంగా ఒకరి స్వేచ్ఛను హరించటం ఆయన విధానం కానేకాదు. ఈ "విడుపు"లోని ఔచిత్యం, పరమార్థం ఆయనకే బాగా తెలుసు.

158. సాధారణంగా పరలోక జీవితం పట్ల విశ్వాసం, నమ్మకంలేని వారే షైతాను దుష్ప్రేరణలకు ప్రభావితులై, వాడు పన్నిన వలలో దారుణంగా చిక్కుకుంటారు. ఈనాడు ఎవరిలోనయితే తీర్పుదినం పట్ల, అక్కడ సమర్పించబడే లెక్కల పట్ల

أَفَغَيْرَ اللَّهِ أَبْتَغِي حَكَمًا وَهُوَ الَّذِي أَنزَلَ إِلَيْكُمُ الْكِتَابَ مُفَصَّلًا ۚ وَالَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَعْلَمُونَ أَنَّهُ مُنَزَّلٌ مِّن رَّبِّكَ بِالْحَقِّ ۖ فَلَا تَكُونَنَّ مِنَ الْمُمْتَرِينَ ﴿١١٤﴾

**114** ఏమిటీ, నేను అల్లాహ్‌ను కాకుండా ఇంకొక న్యాయనిర్ణేతను వెతకాలా? యదార్థానికి ఆయన ఒక సంపూర్ణ గ్రంథాన్ని మీ వద్దకు పంపి ఉన్నాడు. అందలి విషయాలు స్పష్టంగా విపులీకరించబడ్డాయి. మేము ఎవరికి గ్రంథం వొసగామో వారికి, ఈ గ్రంథం నీ ప్రభువు తరఫు నుంచి సత్య సమేతంగా వచ్చిందన్న విషయం బాగా తెలుసు. కాబట్టి (ఓ ప్రవక్తా!) నువ్వు శంకించేవారిలో చేరిపోకు.[159]

وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ صِدْقًا وَعَدْلًا ۚ لَّا مُبَدِّلَ لِكَلِمَاتِهِ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿١١٥﴾

**115** సత్యం రీత్యా, న్యాయం రీత్యా నీ ప్రభువు వాక్కు సంపూర్ణమైనది.[160] ఆయన వాక్కులను మార్చగలవాడెవడూ లేడు.[161] ఆయన ప్రతిదీ వినేవాడు, ప్రతిదీ తెలిసిన వాడు.[162]

విశ్వాసం క్షీణిస్తున్నదో వారు షైతాను మాయోపాయాలకు అతి సులువుగా గురవుతున్నారు. ఇదొక వాస్తవం.

159. ప్రవక్త (స) ను ఉద్దేశించి ఇలా చెబుతున్నప్పటికీ, నిజానికిది ఆయన అనుచర సమాజానికి చేయబడిన ఉపదేశం. తెలియజేయబడిన విషయాలను అమలుచేయకుండా పొద్దస్తమానం లేనిపోని విషయాల వెనుకబడి కూపీలు లాగుతూ విలువైన కాలాన్ని పాడు చేసుకునే సందేహాల స్వాములకు, అనుమానాల అయ్యలకు ఇది హెచ్చరిక లాంటిది.

160. సమాచారం, సంఘటనల విషయంలో అల్లాహ్ వాక్కు సత్యవంతమైనదిగానూ, ఆదేశాలు, నిర్దేశిక నియమాల విషయాల్లో ఆయన వాక్కు సమత్వంతో, సమతూకంతో కూడుకున్నదిగానూ ఉంటుంది. ఆయన ఏ ఆజ్ఞను, మరే చట్టాన్ని ప్రజా బాహుళ్యంలో ప్రవేశపెట్టినా న్యాయం ధర్మాలను పూర్తిగా దృష్టియందుంచుకుని మరీ ప్రవేశపెట్టాడు. మానవ శ్రేయస్సుకు దోహదపడే అంశాలనే ఆయన ఆదేశించాడు. లోకవాసుల యెడల హానికరంగా మారే విషయాలను వారించాడు. కాకపోతే మానవుడు తన అవివేకం వల్లనో, షైతాను వలలో చిక్కుకున్నందు వల్లనో ఈ యదార్థాన్ని గుర్తించలేక పోతున్నాడు.

وَإِن تُطِعْ أَكْثَرَ مَن فِي الْأَرْضِ يُضِلُّوكَ عَن سَبِيلِ اللَّهِ ۚ إِن يَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَإِنْ هُمْ إِلَّا يَخْرُصُونَ ﴿١١٦﴾

**116** (ఓ ప్రవక్తా!) భూమిపై నివసించే అధిక సంఖ్యాకులు చెప్పినట్లుగా నీవు మసలుకున్నావంటే వారు నిన్ను అల్లాహ్ మార్గం నుంచి అపమార్గం పట్టిస్తారు. వారు వట్టి ఊహలను అనుసరిస్తారు. కేవలం అంచనాలతో మాట్లాడతారు.[163]

إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ مَن يَضِلُّ عَن سَبِيلِهِ ۖ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴿١١٧﴾

**117** తన దారిలో నుంచి పెడదారి తీసే వారెవరో నీ ప్రభువుకు బాగా తెలుసు. తన మార్గంపై నడిచేవారెవరో కూడా ఆయనకు బాగా తెలుసు.

161. దైవాదేశాలను మార్చగల వాడెవడూ లేడు. ఎందుకంటే ఆయన్ని మించిన శక్తిశాలి జగతిలో ఎవడూ లేడు.

162. అంటే దాసుల మాటలను వినేవాడు, వాళ్ళ ఒక్కొక్క కదలికను కనిపెట్టుకుని ఉన్నవాడు, వాళ్ళ గుండెల్లోని గుట్టును సయితం ఎరిగినవాడు ఆయన. దీనిప్రకారమే ఆయన వారికి ప్రతిఫలం ప్రసాదిస్తాడు.

163. ఖుర్ఆన్ చాటిచెప్పిన ఈ సత్యం అన్ని కాలాల్లోనూ, అన్ని యుగాల్లోనూ నిజమైనట్లు మనం కనుగొంటాం. వేరొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "(ఓ ప్రవక్తా!) నీవు ఎంతగా కోరినా వీరిలో చాలామంది విశ్వసించరు" (యూసుఫ్ – 103). దీన్నిబట్టి బోధపడేదేమిటంటే సత్యంపై, సన్మార్గంపై నడిచే వారు సర్వదా కొద్దిమందే ఉంటారు. కాబట్టి సత్యాసత్యాలను ఎన్నడూ అధిక – అల్పసంఖ్యల ఆధారంగా చూడకూడదు. సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను పరికించటానికి నిత్యం దేవుడు ప్రసాదించిన ప్రమాణ నికషాన్ని, గీటురాయిని ఆశ్రయించాలి. ఏదేని ఒక దృక్పథాన్ని ఒక పెద్ద జన సమూహం అనుసరిస్తున్నందున అది ఖచ్చితంగా సత్యం అయి ఉంటుందనో, లేక ఒక సిద్ధాంతాన్ని అవలంబించేవారు కొద్దిమందే ఉన్నందున అది బహుశా సత్యంతో కూడుకున్నది కాదనో అనుకోవటం పొరబాటు. ఇంకా చెప్పాలంటే దివ్య ఖుర్ఆన్‌లోని వివరణా తీరునుబట్టి సత్యాన్ని ప్రేమించి, సన్మార్గాన నడుచుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంటుంది. హదీసు ద్వారా కూడా ఈ విషయానికి సమర్ధన లభిస్తోంది. అంతిమ దైవప్రవక్త (సఅసం) ఈ విధంగా ప్రవచించారు: "నా అనుచర సమాజం (ఉమ్మత్) 73 వర్గాలుగా చీలిపోతుంది. వాటిలో ఒక్కగానొక్క వర్గం మాత్రమే స్వర్గానికి పోతుంది. మిగిలినవన్నీ నరకానికి పోతాయి" స్వర్గంలో ప్రవేశించే ఆ వర్గం ఎలా ఉంటుందో చెబుతూ ఆయన (స) ఇలా అన్నారు : "ఆ వర్గం నన్నూ, నా

**118** కనుక అల్లాహ్ ఆదేశాలపై మీకు గనక విశ్వాసముంటే అల్లాహ్ పేరు స్మరించబడిన జంతువు మాంసాన్ని తినండి.[164]

فَكُلُوا مِمَّا ذُكِرَ اسْمُ اللَّهِ عَلَيْهِ إِن كُنتُم بِآيَاتِهِ مُؤْمِنِينَ ﴿١١٨﴾

**119** అల్లాహ్ పేరు ఉచ్చరించబడిన జంతువు మాంసాన్ని మీరు తినక పోవటానికి అసలు కారణం ఏమిటీ? అల్లాహ్ మీ కొరకు నిషేధించిన జంతువుల వివరాలను[165] ముందుగానే స్పష్ట

وَمَا لَكُمْ أَلَّا تَأْكُلُوا مِمَّا ذُكِرَ اسْمُ اللَّهِ عَلَيْهِ وَقَدْ فَصَّلَ
لَكُم مَّا حَرَّمَ عَلَيْكُمْ إِلَّا مَا اضْطُرِرْتُمْ إِلَيْهِ ۗ وَإِنَّ كَثِيرًا

ప్రియసహచరుల విధానాన్ని అవలంబిస్తుంది" (అబూ దావూద్ : కితాబుస్సున్నహ్– షర్హుస్సున్నహ్ అధ్యాయం. హదీసు నెంబరు – 4596, తిర్మిజీ : కితాబుల్ ఈమాన్).

164. జంతువును వేటాడుతున్నప్పుడుగానీ, దానిని జిబహ్ చేస్తున్నప్పుడుగానీ అల్లాహ్ నామం గనక ఉచ్చరించటం జరిగి ఉంటే ఆ జంతువును నిస్సంకోచంగా తినండి. అయితే ఆ జంతువులు ధర్మసమ్మతంగా ఖరారు చేయబడినవై ఉండాలి. దీన్నిబట్టి విదితమయ్యేదేమంటే షరీయతుపరంగా ధర్మసమ్మతమైన అట్టి జంతువులను జిబహ్ చేసే సమయంలో ఉద్దేశపూర్వకంగా అల్లాహ్ పేరు (బిస్మిల్లాహ్) స్మరించకపోతే వాటిని తినటం సమ్మతం కాదు. అయితే జిబహ్ చేసే సమయంలో ముస్లిం వ్యక్తి అల్లాహ్ పేరు ఉచ్చరించాడా లేదా? అన్న సంశయం ఏర్పడితే అప్పుడేం చేయాలి? అలాంటి పరిస్థితి ఏర్పడితే అల్లాహ్ పేరు ఉచ్చరించి దానిని తినవచ్చు. హదీసు ప్రకారం హజ్రత్ ఆయిషా (ర.అన్హా) దైవప్రవక్త (సఅసం)ను ఈ విధంగా అడిగారు: "జనులు మా వద్దకు మాంసాన్ని (కానుకగా) తీసుకువస్తుంటారు (వారు ఇప్పుడిప్పుడే ఇస్లాం స్వీకరించిన పల్లెటూరి వాళ్లు. ఇస్లాం గురించి, దాని బోధనల గురించి వారికి పూర్తిగా అవగాహన లేదు. కాబట్టి) వాళ్లు అల్లాహ్ నామాన్ని ఉచ్చరిస్తున్నారో లేదో మాకు తెలీదు." దానికాయన (స), "మీరు అల్లాహ్ పేరు ఉచ్చరించి తినండి" అని ప్రబోధించారు (సహీహ్ బుఖారీ – జబీహతుల్ ఆరాబి అధ్యాయం. హదీసు నెం.5507). అంటే సందిగ్ధానికి లోనైన సమయంలో ఈ 'రాయితీ' ఉంది. ఏ జంతువునైనా 'బిస్మిల్లాహ్' అని పలికి తినవచ్చన్నది దీని మతలబు ఎంతమాత్రం కాదు. ముస్లింల మండీలలో, ముస్లింల దుకాణాలలో అమ్మబడే మాంసం హలాల్ మాంసం అయి ఉంటుందన్న భావం దీనిద్వారా స్ఫురిస్తోంది. ఒకవేళ ఈ మాంసం పట్ల కూడా సందేహం కలిగితే, తినేటప్పుడు 'బిస్మిల్లాహ్' పలికి తినాలి.

165. వాటి వివరాలు ఈ సూరాలోనే రాబోతున్నాయి. ఇదిగాక ఇతర సూరాలలో, హదీసుల లోనూ నిషిద్ధ జంతువుల వివరాలు వచ్చాయి. ఆ నిర్ణీత హరామ్ జంతువులు

పరిచాడు కదా! గత్యంతరంలేని పరిస్థితుల్లో అవి కూడా (ప్రాణరక్షణ కోసం నిషిద్ధ జంతువులు సయితం) మీకోసం ధర్మసమ్మతం అవుతాయి. వాస్తవమేమి టంటే చాలామంది ఏ ప్రమాణమూ లేకుండానే – తమ కోరికల ఆధారంగా – జనులను పెడత్రోవ పట్టిస్తూ ఉంటారు. నిశ్చయంగా నియమాలను ఉల్లంఘించే వారిని నీ ప్రభువు బాగా ఎరుగు.

لَيُضِلُّونَ بِأَهْوَائِهِم بِغَيْرِ عِلْمٍ ۗ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ
بِالْمُعْتَدِينَ ﴿١١٩﴾

**120** మీరు బహిరంగ పాపాలనూ, గోప్య మైన పాపాలను కూడా విడనాడండి. పాపాలకు ఒడిగట్టే వారికి అతి త్వరలోనే వారు చేసుకున్న దానికి శిక్ష పడి తీరుతుంది.

وَذَرُوا ظَاهِرَ الْإِثْمِ وَبَاطِنَهُ ۚ إِنَّ الَّذِينَ يَكْسِبُونَ الْإِثْمَ
سَيُجْزَوْنَ بِمَا كَانُوا يَقْتَرِفُونَ ﴿١٢٠﴾

**121** అల్లాహ్ పేరు స్మరించబడని జంతువులను తినకండి. ఎందుకంటే ఇది ఆజ్ఞోల్లంఘన క్రిందికి వస్తుంది.[166] మీతో వాదులాడటానికి షైతానులు తమ మిత్రులను ఉసిగొల్పుతుంటారు.[167] ఒకవేళ మీరు గనక వారిని అనుసరిం చారంటే మీరు కూడా అల్లాహ్‌కు సహవర్తుల్ని కల్పించినవారు (ముష్రిక్కులు) అయిపోతారు (జాగ్రత్త!).

وَلَا تَأْكُلُوا مِمَّا لَمْ يُذْكَرِ اسْمُ اللَّهِ عَلَيْهِ وَإِنَّهُ لَفِسْقٌ ۗ وَإِنَّ
الشَّيَاطِينَ لَيُوحُونَ إِلَىٰ أَوْلِيَائِهِمْ لِيُجَادِلُوكُمْ ۖ وَإِنْ
أَطَعْتُمُوهُمْ إِنَّكُمْ لَمُشْرِكُونَ ﴿١٢١﴾

---

మినహా మిగిలినవన్నీ హలాల్ (ధర్మసమ్మతం)గా పరిగణించబడతాయి. ఇదిలావుండగా నిషిద్ధ (హరామ్) జంతువులు కూడా అత్యవసర పరిస్థితిలో – ప్రాణం కాపాడుకోవ టానికి – ధర్మ సమ్మతమవుతాయి.

166. అంటే ధర్మసమ్మతమైన ఏ జంతువునైనా జిబహ్ చేస్తున్నప్పుడు లేదా వేటాడుతున్నప్పుడు ఉద్దేశ్యపూర్వకంగా అల్లాహ్ పేరు పఠించకపోతే అది అధర్మంగా, దైవాజ్ఞను ధిక్కరించటంగా పరిగణించబడుతుంది. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కూడా ఇదే విధంగా వివరించారు. ఆయన (రజి) ఇలా అన్నారు: "మరచిపోయినవాడు

أَوَمَن كَانَ مَيْتًا فَأَحْيَيْنَٰهُ وَجَعَلْنَا لَهُۥ نُورًا يَمْشِى بِهِۦ فِى ٱلنَّاسِ كَمَن مَّثَلُهُۥ فِى ٱلظُّلُمَٰتِ لَيْسَ بِخَارِجٍ مِّنْهَا ۚ كَذَٰلِكَ زُيِّنَ لِلْكَٰفِرِينَ مَا كَانُوا۟ يَعْمَلُونَ ﴿١٢٢﴾

**122** మృతుడుగా ఉన్న ఒక వ్యక్తికి మేము జీవితం ప్రసాదించి, అతనికి జ్యోతి నొసగగా, దానిని పుచ్చుకుని అతను జనుల మధ్య సంచరిస్తున్నాడు. ఇలాంటి వ్యక్తి, కటిక చీకట్లలో కూరుకుపోయి వాటి నుండి ఏమాత్రం బయటపడలేని వ్యక్తి లాంటివాడా?[168] ఇదే విధంగా సత్య తిరస్కారులకు వారి పనులు వారికెంతో అందమైనవిగా తోస్తాయి.

పాపాత్ముడుగా పరిగణించబడడు." ఇమామ్ బుఖారీ అభిమతం కూడా ఇదే. హనఫీ పండితుల దృక్పథం కూడా ఇదే. కాని ఇమామ్ షాఫయి అభిప్రాయం తద్భిన్నంగా ఉంది. రెండు పరిస్థితుల్లోనూ – అతడు అల్లాహ్ పేరును ఉచ్చరించటం మరచిపోయినా, లేక ఉద్దేశ్యపూర్వకంగా ఉచ్చరించకపోయినా – ముస్లిం చేత జిబహ్ చేయబడిన జంతువు ధర్మసమ్మతమేనని ఇమామ్ షాఫయి అభిప్రాయపడ్డారు.

167. షైతాన్ తన అనుంగు అనుచరుల ద్వారా, స్నేహితుల ద్వారా వ్యాపింపజేసిన దుష్ప్రచారం ఇది: "ఈ ముస్లింలు దేవుడు స్వయంగా జిబహ్ చేసిన (అంటే మృత) జంతువులను హరామ్ (నిషిద్ధం)గా ప్రకటించి, తాము జిబహ్ చేసిన వాటిని హలాల్ (ధర్మసమ్మతం)గా ఖరారు చేస్తున్నారు. ఇలా చేస్తూ పైగా తాము అల్లాహ్‌ను నమ్మేవాళ్ళం అని చెప్పుకుంటున్నారు." దీనికి జవాబుగా అల్లాహ్ ఏమన్నాడంటే; మీరు ఆ మాయలమారి షైతాన్ మరియు అతని సహచరుల దుష్ప్రేరణలకు లోనుకాకండి. జిబహ్ చేయకుండానే చచ్చిపోయిన జంతువులపై అల్లాహ్ పేరు ఉచ్చరింపబడక పోవటం వల్ల వాటిని తినటం హలాల్ (ధర్మసమ్మతం) కాజాలదు (అయితే సముద్రంలోని మృత జంతువులను మాత్రం తినవచ్చు).

168. ఈ ఆయతులో అల్లాహ్ అవిశ్వాసిని మృతుని (నిర్జీవి)గానూ, విశ్వాసిని బ్రతికిఉన్నవాని (సజీవి)గానూ అభివర్ణించాడు. ఎందుకంటే అవిశ్వాసి ఎల్లప్పుడూ అవిశ్వాసమనే అంధకార లోయల్లో తచ్చాడుతూ, వాటినుండి బయటపడలేకుండా ఉంటాడు. తత్ఫలితంగా అతడు వినాశానికి, పరాభవానికి గురవుతాడు. కాగా; విశ్వాసి హృదయానికి అల్లాహ్ ఈమాన్ (విశ్వాసం) ద్వారా జీవం పోస్తాడు. తద్వారా అతనికి జీవన మార్గాలు స్పష్టంగా కనిపిస్తాయి. తనకు సాఫల్య భాగ్యం లభించే బాటలో అతడు నడచిపోతాడు. ఈ విషయమే క్రింది ఆయతులలో కూడా చెప్పబడింది : "అల్లాహ్ విశ్వసించిన వారికి సంరక్షకుడు. ఆయన వారిని చీకట్లలో నుంచి వెలుగు లోనికి

وَكَذٰلِكَ جَعَلْنَا فِىْ كُلِّ قَرْيَةٍ اَكٰبِرَ مُجْرِمِيْهَا لِيَمْكُرُوْا فِيْهَا ؕ وَمَا يَمْكُرُوْنَ اِلَّا بِاَنْفُسِهِمْ وَمَا يَشْعُرُوْنَ ۝١٢٣

**123** ఇదే విధంగా మేము ప్రతి పట్టణం లోనూ అక్కడి సర్దారులనే అపరాధాలకు ఒడిగట్టేవారుగా చేశాము – అక్కడ వారు తమ పన్నాగాలు పన్నటానికి![169] వాస్తవానికి వారు తమను తామే వంచించుకుంటున్నారు. కాని వారికి ఆ సంగతి తెలియటం లేదు.[170]

وَاِذَا جَآءَتْهُمْ اٰيَةٌ قَالُوْا لَنْ نُّؤْمِنَ حَتّٰى نُؤْتٰى مِثْلَ

**124** వారి వద్దకు ఏదైనా సూచన వచ్చినప్పుడు, "దైవప్రవక్తలకు ఇవ్వబడినదే మాకూ ఇవ్వబడనంతవరకూ[171] మేము

తీసుకువస్తాడు. కాగా; అవిశ్వాసుల స్నేహితులు షైతానులు. వాళ్లు అవిశ్వాసులను వెలుగులో నుంచి చీకట్లలోనికి తీసుకుపోతారు" (అల్ బఖర – 257). "ఈ రెండు వర్గాల వారి ఉపమానం ఇది : ఒకడు గుడ్డివాడు, చెవిటివాడు. మరొకడు కళ్లున్నవాడు, వినగలిగేవాడు. వారిద్దరూ సమానులౌతారా?" (హూద్ – 24).

"అంధుడు, చూడగలిగేవాడూ సమానులు కాలేరు. అంధకారాలూ–కాంతి ఒకటి కాలేవు. చల్లదనాన్నిచ్చే నీడ – మలమలా మాడ్చే ఎండా ఒకే విధంగా ఉండవు. బ్రతికి ఉన్నవారూ – చనిపోయినవారూ సమానులు కాలేరు" (ఫాతిర్ :19–22).

169. ఆయతులో **'అకాబిర'** అని ఉంది. ఇది 'అక్బర్'కు బహువచనం. అంటే 'పెద్దవారు' అని అర్థం. ఇక్కడ పెద్దవారంటే అవిశ్వాసుల, అవిధేయుల సర్దారులు అని భావం. ఎల్లప్పుడూ వీళ్ళే ప్రవక్తల, సత్యసందేశకుల మార్గంలో ప్రధాన అవరోధంగా ఉంటారు. సామాన్య జనులు కేవలం ఈ 'అయ్యవార్ల' వెనక ఉంటారు. అందుకే ఇక్కడ జనసామాన్యాన్ని గురించి ప్రస్తావించకుండా ఈ అయ్యవార్లనే ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది. అదీగాక ఇలాంటి వాళ్లు సాధారణంగా అధికార మదాంధులు, ఆస్తీ అంతస్తులు కలిగివుండే బడాయికోరులు అయి ఉంటారు. సమాజంలో తమ 'ప్రత్యేక ప్రతిపత్తి' సమసిపోయేలా చేసే ఏ సత్యధర్మ ఉద్యమం మొదలైనా దాన్ని ఆదిలోనే అణచివేయటానికి పడరానిపాట్లు పడతారు. దుష్టపన్నాగాలు పన్నుతారు. (ఈ అంశమే సబా సూరాలోని 31–33 ఆయతులలో, జుఖ్రుఫ్ సూరాలోని 23వ వచనంలో, నూహ్ సూరాలోని 22వ వాక్యంలో కూడా చర్చించబడింది).

170. అంటే వారి కుటిల నీతి యొక్క చెడు పర్యవసానం, వారి అనుంగు అనుచరుల పాపం కూడా వాళ్ళ నెత్తిమీదే పడుతుంది. (మరిన్ని వివరాలకై అన్కబూత్ సూరాలోని 13వ ఆయతును, అన్ నహ్ల్ సూరాలోని 25వ ఆయతును కూడా చూడండి).

مَآ اُوْتِىَ رُسُلُ اللّٰهِ ؔ اَللّٰهُ اَعْلَمُ حَيْثُ يَجْعَلُ رِسَالَتَهٗ ؕ
سَيُصِيْبُ الَّذِيْنَ اَجْرَمُوْا صَغَارٌ عِنْدَ اللّٰهِ وَعَذَابٌ
شَدِيْدٌۢ بِمَا كَانُوْا يَمْكُرُوْنَ ﴿۱۲۴﴾

విశ్వసించేదిలేదు" అని వారు అంటారు. తన దౌత్యాన్ని ఎవరికి అందజేయాలో[172] అల్లాహ్‌కే బాగా తెలుసు. అతి త్వరలోనే అపరాధులు అల్లాహ్ వద్దకు చేరుకుని పరాభవాన్నీ, తమ దుష్టపన్నాగాలకు గాను కఠినాతి కఠినమైన శిక్షను అనుభవిస్తారు.

فَمَنْ يُّرِدِ اللّٰهُ اَنْ يَّهْدِيَهٗ يَشْرَحْ صَدْرَهٗ لِلْاِسْلَامِ ۚ
وَمَنْ يُّرِدْ اَنْ يُّضِلَّهٗ يَجْعَلْ صَدْرَهٗ ضَيِّقًا حَرَجًا كَاَنَّمَا
يَصَّعَّدُ فِى السَّمَآءِ ؕ كَذٰلِكَ يَجْعَلُ اللّٰهُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ
لَا يُؤْمِنُوْنَ ﴿۱۲۵﴾

**125** కనుక అల్లాహ్, తాను సన్మార్గ భాగ్యం ప్రసాదించదలచిన వ్యక్తి హృదయాన్ని ఇస్లాం కొరకు విప్పుతాడు. అలాగే తాను అపమార్గాన వదిలేయదలచిన వ్యక్తి హృదయాన్ని ఆకాశానికెక్కేవానిలాగా[173] కుంచింపజేస్తాడు. ఈ విధంగా అల్లాహ్ విశ్వసించని వారికి మాలిన్యాన్ని అంటగడతాడు.[174]

وَهٰذَا صِرَاطُ رَبِّكَ مُسْتَقِيْمًا ؕ قَدْ فَصَّلْنَا الْاٰيٰتِ لِقَوْمٍ
يَّذَّكَّرُوْنَ ﴿۱۲۶﴾

**126** ఇదే నీ ప్రభువు యొక్క రుజుమార్గం. ఉపదేశాన్ని స్వీకరించేవారి కోసం మేము ఈ ఆయతులను స్పష్టంగా విడమరచి చెప్పాము.

171. అంటే తమ వద్దకు కూడా జిబ్రయీల్ వంటి దైవదూతలు రావాలి, తమకు దైవప్రవక్తా పదవితో సత్కరించాలి అన్నది వారి మాటల్లోని అంతరార్థం.

172. ప్రవక్తగా ఎవరిని ఎన్నుకోవాలో, ఈ గురుతర బాధ్యతను నిర్వర్తించే యోగ్యత ఎవరిలో ఉందో అల్లాహ్‌కు బాగా తెలుసు. ఎందుకంటే ఆయన వివేకసంపన్నుడు. అందుకే ఆయన మక్కాలోని అధికార మదాంధులకు బదులు అబ్దుల్లాహ్ ఆమినా దంపతులకు కలిగిన పుత్రరత్నాన్ని, మొదటి నుంచే అనాధలకు అభాగ్యులకు, అగత్యపరులకు పెన్నిధిలా నిలిచిన నిరాడంబర జీవిని ప్రవక్తగా నియమించాడు.

173. అంటే మనిషి ఎంతగా బలాన్ని కూడగట్టుకొని ప్రయత్నించినా ఆకాశాలపైకి ఎలా ఎక్కలేడో అలాగే మనసులు కుంచించుకుపోయిన వ్యక్తులలో ఏకదైవారాధన (తౌహీద్) విశ్వాసం (ఈమాన్) జొరబడలేవు. ఒకవేళ అల్లాహ్ వారి హృదయ కవాటాలను తెరిస్తే అది వేరే విషయం.

174. అంటే దేవుడు వారి మనసులను కుంచింపజేసినట్లే, వారిని తిరస్కార భావపు రొచ్చులో

**127** వారి కొరకు వారి ప్రభువు వద్ద శాంతి నిలయం ఉంది. వారి మంచి పనుల మూలంగా[175] అల్లాహ్ వారికి రక్షకునిగా నిలుస్తాడు.

لَهُمْ دَارُ السَّلٰمِ عِنْدَ رَبِّهِمْ وَهُوَ وَلِيُّهُمْ بِمَا كَانُوْا
يَعْمَلُوْنَ ۝١٢٧

**128** అల్లాహ్ వారందరినీ సమీకరించే రోజు, "ఓ జిన్నాతు వర్గీయులారా! మీరు మనుషుల్లోని చాలామందిని మీవారుగా చేసుకున్నారు"[176] అని అంటాడు. అప్పుడు వారితో సంబంధాలు పెట్టుకుని ఉన్న మనుషులు ఇలా అంటారు: "మా ప్రభూ! మేము ఒండొకరి ద్వారా లబ్ధి పొందిన సంగతి నిజమే.[177] ఎట్టకేలకు నీవు మా

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيْعًا ۚ يٰمَعْشَرَ الْجِنِّ قَدِ اسْتَكْثَرْتُمْ
مِّنَ الْإِنْسِ ۚ وَقَالَ أَوْلِيٰٓؤُهُمْ مِّنَ الْإِنْسِ رَبَّنَا اسْتَمْتَعَ

---

కూరుకుపోయేలా చేస్తాడు. ఆయతులో 'రిజ్స్' అనే పదం ప్రయోగించబడింది. రిజ్స్ అంటే మాలిన్యం, అశుద్ధత, శిక్ష, షైతాన్ పీడన అన్న అర్థాలు వస్తాయి.

175. అంటే ప్రాపంచిక జీవితంలో తిరస్కారం, మార్గభ్రష్టత, అపమార్గాల నుంచి తమను కాపాడుకుని రుజుమార్గంపై పయనించిన విశ్వాసులకు పరలోక జీవితంలో అల్లాహ్ శాంతి నిలయాన్ని కేటాయిస్తాడు. వారిపట్ల అల్లాహ్ ప్రసన్నుడవుతాడు. వారిని అమితంగా ఇష్టపడతాడు. వారికి అండగా నిలుస్తాడు.

176. అంటే మానవుల్లోని ఒక పెద్ద వర్గాన్ని మీరు సన్మార్గం నుంచి తప్పించి మీ అనుయాయులుగా చేసుకున్నారు. ఈ విషయమే అల్లాహ్ యాసీన్ సూరాలో కూడా ప్రస్తావించాడు. ఆయన ఇలా సెలవిచ్చాడు: "ఓ ఆదం సంతతివారలారా! షైతానును పూజించవద్దనీ, వాడు మీకు బహిరంగ శత్రువనీ, మీరు నా దాస్యం మాత్రమే చేయాలనీ, ఇదే సరైన మార్గమనీ నేను మీకు తాకీదు చేయలేదా? ఈ షైతాను మీలోని ఒక పెద్ద వర్గాన్ని పెడత్రోవ పట్టించాడు. అయినా మీరు గ్రహించలేక పోయారా?" (యాసీన్ : 60 – 62).

177. ఇంతకీ జిన్నులు–మానవులు ఒండొకరి ద్వారా పొందిన లబ్ధి ఏమిటీ? దీనికి రెండు భావార్థాలు చెప్పబడ్డాయి. ఒకటి : జిన్నులు మానవుల ద్వారా లబ్ధి పొందడమంటే వారు మానవుల్ని తమ అనుయాయులుగా చేసుకున్నారు. వారిద్వారా తమ ఉద్దేశ్యాలను నెరవేర్చుకున్నారు. మానవులు జిన్నుల ద్వారా లబ్ధిపొందడమంటే అర్థం– షైతానులు చెడు పనులను మనుషులకు అందమైనవిగా, మనోహరమైనవిగా అనిపించేలా చేశారు. తత్ఫలితంగా మనుషులు వాటివైపుకు వ్యామోహితులై, ఆ రసాస్వాదనలో

కోసం నిర్ధారించిన గడువుకు[178] మేము చేరుకున్నాము." అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు : "ఇక నరకమే మీ అందరి నివాస స్థలం. అందులోనే మీరు కలకాలం పడి ఉంటారు. అయితే అల్లాహ్ ఏదయినా తలిస్తే అది వేరే విషయం"[179] నిస్సందేహంగా నీ ప్రభువు వివేక సంపన్నుడు, జ్ఞానవంతుడు.

بَعْضُنَا بِبَعْضٍ وَّبَلَغْنَآ اَجَلَنَا الَّذِیْٓ اَجَّلْتَ لَنَا ؕ قَالَ النَّارُ مَثْوٰىكُمْ خٰلِدِیْنَ فِیْهَآ اِلَّا مَا شَآءَ اللّٰهُ ؕ اِنَّ رَبَّكَ حَكِیْمٌ عَلِیْمٌ ﴿۱۲۸﴾

**129** ఈ విధంగా కొందరు దుర్మార్గులను (కాఫిర్లను) మేము – వారు చేసుకున్న కర్మల కారణంగా – మరి కొందరికి సన్నిహితులుగా చేస్తాము.[180]

وَكَذٰلِكَ نُوَلِّیْ بَعْضَ الظّٰلِمِیْنَ بَعْضًۢا بِمَا كَانُوْا یَكْسِبُوْنَ ﴿۱۲۹﴾

చిక్కుకుపోయారు. రెండో అర్థం : షైతానుల, జిన్నాతుల ద్వారా 'జోస్యం' రూపంలో వ్యాపింపజేయబడే విషయాలను మనుషులు నిజమని ధృవీకరిస్తూ, వాటిని అనుసరించసాగారు. ఈ విధంగా జిన్నాతులు మనుషులను అవివేకుల్ని చేసి, వారిని తమ స్వార్థప్రయోజనాల కోసం వాడుకున్నారు. ఇక మనుషులు జిన్నాతుల ద్వారా పొందిన లబ్ధి ఏమిటంటే జిన్నాతులు చెప్పే కల్లబొల్లి కబుర్లను విని మానవులు కొందరు ఆనందంతో పరవశించి పోయేవారు. మరికొందరు జ్యోతిష్యులు, సోదిచెప్పేవారు ఈ మాటలను తమ ప్రాపంచిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకునేవారు.

178. అంటే ప్రాపంచిక జీవితంలో మేము నిరాకరిస్తూ ఉండే తీర్పుదినం ఎట్టకేలకు రానేవచ్చింది. దానికి సమాధానంగా అల్లాహ్, "మరైతే నరకాగ్నికి ఆహుతి అవండి. అదే మీకు తగిన స్థానం" అని అంటాడు.

179. అవిశ్వాసులను శాశ్వితమైన నరక శిక్షకు గురిచేయాలన్నదే దేవుని ప్రణాళిక. దివ్య ఖుర్ఆన్లో మాటిమాటికీ ఆయన ఈ పరిణామాన్ని ప్రస్తావిస్తున్నాడు. ఈ విషయంలో ఎవరూ సందిగ్ధానికి లోను కానవసరం లేదు. ఆయన తిరుగులేని అధికారం కలవాడు. ఆయన ఏ సమయంలోనయినా, ఏ అపరాధినయినా నరకం నుంచి బయటికి తీయదలిస్తే, తీయగలడు కూడా. ఆయన్ని ఈ నిర్ణయం గైకొనకుండా అడ్డగించే వారు కూడా ఎవరూ లేరు (ఐసరుత్తఫాసీర్).

180. అంటే నరకంలో వారు పరస్పరం దగ్గరగా ఉంటారని అర్థమవుతోంది. దీనికి మరో భావం ఏమిటంటే; ఏ విధంగానయితే జిన్నుల్ని–మానవుల్ని ఒండొకరి స్నేహితులుగా,

يَمَعْشَرَ الْجِنِّ وَالْإِنْسِ أَلَمْ يَأْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ
يَقُصُّونَ عَلَيْكُمْ آيَاتِي وَيُنْذِرُونَكُمْ لِقَاءَ يَوْمِكُمْ
هَذَا قَالُوا شَهِدْنَا عَلَى أَنْفُسِنَا وَغَرَّتْهُمُ الْحَيَوةُ
الدُّنْيَا وَشَهِدُوا عَلَى أَنْفُسِهِمْ أَنَّهُمْ كَانُوا كَافِرِينَ ﴿١٣٠﴾

**130** ఓ జిన్నాతు మరియు మానవ వర్గీయులారా! ఏమిటీ, నా ఆదేశాలను మీకు విడమరచి చెప్పే, ఈనాటి ఈ దినం గురించి మిమ్మల్ని హెచ్చరించే ప్రవక్తలు స్వయంగా మీనుండే మీ వద్దకు రాలేదా?[181] (అని అల్లాహ్ తరఫున ప్రశ్నించబడినప్పుడు), "అవును వచ్చారు. మాకు వ్యతిరేకంగా స్వయంగా మేమే సాక్ష్యమిస్తున్నాం" అని అంటారు. ప్రాపంచిక జీవితం వారిని మోసానికి గురి చేసింది. తాము తిరస్కారులయ్యామన్న సంగతిని గురించి వారు స్వయంగా సాక్ష్యమిస్తారు.[182]

సహాయకులుగా చేశామో అదేవిధంగా దుర్మార్గుల పట్ల వ్యవహారం చేస్తాము. అంటే ఒక దుర్మార్గుణ్ణి మరో దుర్మార్గునికి అప్పగిస్తాము. దుర్మార్గుల్లో ఒకడు ఇంకొకడిపై ప్రతీకారం తీర్చుకుంటూ ఉంటాడు.

181. దైవదౌత్యం (రిసాలత్), ప్రవక్తా పదవి (నబువ్వత్) విషయంలో జిన్నాతులు మానవులకు లోబడి ఉన్నారు. జిన్నాతులలో వేరుగా దైవప్రవక్తలు రాలేదు. అయితే దైవప్రవక్తల సందేశాన్ని తమ వర్గానికి అందజేసి, వారిని మేల్కొలిపే వారు జిన్నాతులలో ఉంటారు. అయితే మనుజ జాతికన్నా ముందు నుంచే జిన్నుల ఉనికి ఉండటం వల్ల వారి మార్గదర్శకత్వం కోసం కూడా వారిలో నుంచి ప్రవక్త ఉద్భవించి ఉండవచ్చు, అటుపిమ్మట ఆదం (అలైహిస్సలాం) ప్రభవించిన తరువాత జిన్నులు మానవ ప్రవక్తలకు లోబడి మసలుకుని ఉంటారన్న భావన కూడా ఉంది. మొత్తమ్మీద అంతిమ దైవప్రవక్త (సఅసం) గారి సందేశం మానవులు, జిన్నులందరినీ ఉద్దేశించిందన్న విషయంలో మటుకు సందేహానికి ఆస్కారం లేదు.

182. హష్ర్ మైదానంలో అవిశ్వాసులు పెక్కు ప్లేటులు ఫిరాయిస్తారు. ఒక్కోసారి తాము ముష్రిక్కులం కామని అంటారు (అల్ అన్ఆమ్-23). ఒక్కోసారి వారు తమ అపరాధాన్ని ఒప్పుకోవటం వినా మార్గాంతరం ఉండదు. ఈ ఆయతులో కూడా వారు తమ తప్పును ఒప్పుకుంటారని చెప్పబడింది.

**131** ఎందుకంటే, నీ ప్రభువు ఏ సీమను కూడా అక్కడి ప్రజలు (సత్యాసత్యాలు) తెలుసుకోకుండా ఉన్న స్థితిలో – వారి తిరస్కారవైఖరి మూలంగా నాశనం చేయడు.[183]

ذٰلِكَ اَنْ لَّمْ يَكُنْ رَّبُّكَ مُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ وَّاَهْلُهَا غٰفِلُوْنَ ﴿١٣١﴾

**132** ప్రతి ఒక్కరికీ వారి ఆచరణలను బట్టి అంతస్తులు లభిస్తాయి. నీ ప్రభువు వారి పనుల విషయంలో అజాగ్రత్తగా లేడు.[184]

وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوْا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿١٣٢﴾

**133** ఇంకా నీ ప్రభువు ఏ అక్కరా లేనివాడు, కనికరించేవాడు.[185] ఆయన గనక తలచుకుంటే మీ అందరినీ తుదముట్టించి, మిమ్మల్ని వేరొక వంశం నుంచి పుట్టించినట్లే, మీ స్థానంలో తాను కోరినవారిని వసింపజేస్తాడు.[186]

وَرَبُّكَ الْغَنِىُّ ذُو الرَّحْمَةِ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَيَسْتَخْلِفْ مِنْۢ بَعْدِكُمْ مَّا يَشَآءُ كَمَآ اَنْشَاَكُمْ مِّنْ ذُرِّيَّةِ قَوْمٍ اٰخَرِيْنَ ﴿١٣٣﴾

183. అంటే – దేవుడు వివిధ జాతుల వద్దకు తన ప్రవక్తలను పంపి, ధర్మాధర్మాలను స్పష్టంగా బోధించనంతవరకూ ఆ జాతులపై తన శిక్షను అవతరింపజేయడు. ఈ విషయమే సూరె ఫాతిర్‌లోని 24వ ఆయతులో, సూరె అన్ నహ్ల్‌లోని 26వ ఆయతులో, సూరె బనీ ఇస్రాయీల్‌లోని 15వ ఆయతులో, సూరె ముల్క్‌లోని 8, 9 ఆయతులలో కూడా అల్లాహ్ విశదీకరించాడు.

184. మానవులకు, జిన్నులకు వారి ఆచరణలను బట్టి తరగతులు, కేటగిరీలు నిర్ధారించబడతాయి. దీనిద్వారా అవగతమయ్యే ఇంకొక విషయమేమిటంటే మానవుల్లాగానే జిన్నాతులు కూడా స్వర్గ నరకాలలో ప్రవేశిస్తారు.

185. అల్లాహ్ నిరపేక్షాపరుడు (గనీ). ఏ అక్కరా లేనివాడు. ఆయన తన దాసులైన మానవులపైగానీ, జిన్నాతులపైగానీ ఆధారపడి లేడు. వారిలో ఎవరయినా ఆయన దాస్యం చేయకపోయినంత మాత్రాన, ఎవరయినా ఆయన్ని విశ్వసించకపోయినంత మాత్రాన ఆయనకు కలిగే నష్టం ఏమీలేదు. అయితే ఆయన దయామయుడు. తన గుణగణాల ననుసరించి ఆయన సాధారణంగా దయాదాక్షిణ్యాలతో మెలగుతాడు. ఆయనలోని నిరపేక్షాగుణం దాసులను కనికరించటంలో ప్రతిబంధకంగా ఉండబోదు.

186. దేవుని అసాధారణమైన శక్తిసామర్థ్యాల గురించి, మహోన్నతమైన, అపరిమితమైన ఆయన సామర్థ్యాన్ని గురించి ఇందులో వివరించబడింది. ఏ విధంగానయితే ఆయన

**134** మీకు వాగ్దానం చెయ్యబడుతున్నది ముమ్మాటికీ వచ్చితీర్తుంది. మీరు (అల్లాహ్‌ను) అశక్తుణ్ణి చేయలేరు.[187]

إِنَّ مَا تُوعَدُونَ لَآتٍ ۖ وَمَا أَنتُم بِمُعْجِزِينَ ﴿١٣٤﴾

**135** ఓ ప్రవక్తా! వారికి ఇలా చెప్పు : "ఓ నా జాతి ప్రజలారా! మీ పని మీరు చేయండి. నా కర్తవ్యాన్ని నేను నెరవేరుస్తూ ఉంటాను.[188] ఈ లోకంలో మేలైన పరిణామం ఎవరికి చెందుతుందో త్వరలోనే మీకు తెలిసిపోతుంది. అన్యాయానికి పాల్పడేవారు నిశ్చయంగా ఎన్నటికీ సాఫల్యం పొందలేరు."[189]

قُلْ يَٰقَوْمِ ٱعْمَلُوا۟ عَلَىٰ مَكَانَتِكُمْ إِنِّى عَامِلٌ ۖ فَسَوْفَ تَعْلَمُونَ مَن تَكُونُ لَهُۥ عَٰقِبَةُ ٱلدَّارِ ۗ إِنَّهُۥ لَا يُفْلِحُ ٱلظَّٰلِمُونَ ﴿١٣٥﴾

పూర్వం అనేక జాతులను – తప్పు అక్షరాన్ని చెరిపేసినట్లే – చెరిపేసి వాటి స్థానంలో కొత్త జాతులను తీసుకువచ్చాడో అదేవిధంగా ఇప్పుడు మిమ్మల్ని సమూలంగా నిర్మూలించి మీ స్థానంలో ఇంకొక జాతిని తీసుకు రాగలడు. వారు మీలాంటి గర్విష్టులై ఉండరు. (మరిన్ని వివరాల కోసం అన్ నిసా సూరాలోని 133వ ఆయతును, ఇబ్రాహీమ్ సూరాలోని 20వ ఆయతును, ఫాతిర్ సూరాలోని 15 – 17 ఆయతులను, ముహమ్మద్ (స) సూరాలోని 38వ ఆయతును చూడండి).

187. వాగ్దానం చేయబడుతున్నది ఏమిటీ అంటే అదే 'ప్రళయదినం.' మీరు దేవుణ్ణి అశక్తుణ్ణి చేయలేరు అంటే, ఆయన మిమ్మల్ని మలిసారి లేపటం తథ్యం. ఈ పని చెయ్యకుండా మీలో ఎవరూ ఆయన్ని ఆపలేరు. మీరు మట్టిలో కలిసి, కుళ్ళి కృశించిపోయినా, గాలిలో, నీటిలో మీరు కొట్టుకుపోయినా ఆయన మిమ్మల్ని యథారూపంలో బ్రతికించి నిలబెడతాడు.

188. 'మీరు చేస్తున్న పని మంచిదే, దాన్ని కొనసాగించండి' అని దీని మతలబు ఎంతమాత్రం కాదు. నిజానికి ఇది తీవ్రమయిన హెచ్చరిక. హూద్ సూరాలో కూడా ఈ విధంగా వార్నింగ్ ఇవ్వటం జరిగింది: (ఓ ప్రవక్తా!) విశ్వసించటానికి నిరాకరించిన వారితో ఇలా అను – "మీరు మీ పద్ధతి ప్రకారం పనిచేస్తూ ఉండండి, మేము మా పద్ధతి ప్రకారం పనిచేస్తూ ఉంటాము. (పర్యవసానం కోసం) మీరూ నిరీక్షించండి, నేనూ నిరీక్షిస్తాను" (హూద్ : 121, 122).

189. అనతి కాలంలోనే అల్లాహ్ వారికి సత్యమేదో, అసత్యమేదో రుజువు చేశాడు. హిజ్రీ 8వ సంవత్సరంలో మక్కా విజయం వరించగానే పరిస్థితులు ఒక్కసారిగా మారి పోయాయి. ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఇస్లాం స్వీకరించసాగారు. చూస్తూ

وَجَعَلُوا لِلَّهِ مِمَّا ذَرَأَ مِنَ الْحَرْثِ وَالْأَنْعَامِ نَصِيبًا
فَقَالُوا هَٰذَا لِلَّهِ بِزَعْمِهِمْ وَهَٰذَا لِشُرَكَائِنَا ۖ
فَمَا كَانَ لِشُرَكَائِهِمْ فَلَا يَصِلُ إِلَى اللَّهِ ۖ وَمَا كَانَ
لِلَّهِ فَهُوَ يَصِلُ إِلَىٰ شُرَكَائِهِمْ ۗ سَاءَ مَا يَحْكُمُونَ ﴿١٣٦﴾

**136** అల్లాహ్ సృష్టించిన పంట పొలాలలో నుంచి, పశువులలో నుంచి వీళ్లు కొంత భాగాన్ని అల్లాహ్ కోసం నిర్ధారించారు. పైపెచ్చు "ఇది అల్లాహ్ భాగం, ఇది మేము నిలబెట్టిన సహవర్తుల భాగం" అని స్వయంగా తామే తీర్మానించుకొని చెబుతారు.[190] సహవర్తుల కోసం నిర్ధారించిన భాగం అల్లాహ్‌కు ఎలాగూ చేరదు.[191] కాని అల్లాహ్ కోసం నిర్ధారించినది మాత్రం వారు నిలబెట్టిన సహవర్తులకు ఇట్టే చేరిపోతుంది.[192] వారి ఈ తీర్పు ఎంత ఘోరమైనది!?

చూస్తూ ఉండగానే యావత్తు అరేబియా ద్వీపం ఇస్లాం ఒడిలోకి వచ్చేసింది. రోజు రోజుకూ ఇస్లాం పరిధి విస్తరించసాగింది.

190. ఈ ఆయతులో ముష్రిక్కులు తమంతట తాముగా కల్పించుకునే విశ్వాసాలు ఎంత విచిత్రంగా ఉంటాయో వివరించటం జరిగింది. అల్లాహ్ ప్రసాదించిన పంటపొలాల లోనుంచీ, పశువులలో నుంచి వారు ఒక వాటాను నిజదైవం కోసం, మరో వాటాను తమ దేవీదేవతల కోసం, స్వాములవారి కోసం కేటాయిస్తారు. దేవుని వాటాను అగత్యపరుల కోసం, అతిథిమర్యాద కోసం, బంధువుల హక్కులు నెరవేర్చటం కోసం వెచ్చిస్తారు. దేవతల వాటాను ఆలయ పూజారుల కోసం, నిర్వాహకుల కోసం, సాంస్కృతిక ఉత్సవాల కోసం వెచ్చిస్తారు. కాని దేవతల కోసం నిర్ధారించిన భాగంలో ఆశించిన మేరకు పంటలు పండకపోతే అప్పుడు అల్లాహ్ వాటాలోని ఉత్పత్తులను తమ దేవతల పద్దులోకి తరలిస్తారు. తద్భిన్నంగా దేవతల వాటాలోని ఉత్పత్తులను మాత్రం అల్లాహ్ వాటాలోనికి ఎన్నటికీ తరలించరు. అదేమంటే "అల్లాహ్ అక్కర లేనివాడు కదా!" అంటూ సర్దిచెప్పుకుంటారు.

191. అంటే అల్లాహ్ భాగంలో లోటు ఏర్పడితే దేవతల భాగంలోని ఒక్క పైసా కూడా ఇటు రానివ్వరు.

192. అయితే దేవతల భాగంలో లోటు బడ్జెట్ ఉంటే మాత్రం అల్లాహ్ భాగంలో నుంచి తీసుకుని సంబరాలు జరుపుకుంటారు. అంటే వారి మనసులలో అల్లాహ్ కన్నా దేవీదేవతల భక్తి, భయం అధికంగా ఉన్నాయన్నమాట! నేటి ముష్రిక్కులను చూసినా పరిస్థితి ఇదేకదా!

**137** మరి ఇలాగే చాలామంది ముష్రిక్కుల దృష్టిలో వారి సహవర్తులు, వారిని నాశనం చేయడానికీ, వారి మత ధర్మాన్ని వారికి సందేహాస్పదంగా[193] చేయటానికి వారి సంతాన హత్యను వారికి మంచిదిగా తోచినట్లు చేశారు.[194] అల్లాహ్ తలచుకుని ఉంటే వారలా చేసి ఉండేవారు కాదు.[195] కనుక నీవు వారినీ, వారు కల్పించే కల్పనలనూ వదిలెయ్యి.

وَكَذٰلِكَ زَيَّنَ لِكَثِيْرٍ مِّنَ الْمُشْرِكِيْنَ قَتْلَ اَوْلَادِهِمْ شُرَكَآؤُهُمْ لِيُرْدُوْهُمْ وَلِيَلْبِسُوْا عَلَيْهِمْ دِيْنَهُمْ ۭ وَلَوْ شَآءَ اللّٰهُ مَا فَعَلُوْهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُوْنَ ﴿١٣٧﴾

**138** "ఈ కొన్ని పశువులు, పంట పొలాలు అందరికీ సమ్మతం కావు. మేము కోరిన వారు తప్ప ఇతరులెవరూ వాటిని తినటం సమ్మతం కాదు"[196] అని వారు తమంతట తాముగా – కల్పించుకొని – చెబుతారు. కొన్ని పశువులపై స్వారీ చేయటం, వాటి ద్వారా బరువు

وَقَالُوْا هٰذِهٖٓ اَنْعَامٌ وَّحَرْثٌ حِجْرٌ ڰ لَّا يَطْعَمُهَآ اِلَّا مَنْ نَّشَآءُ بِزَعْمِهِمْ وَاَنْعَامٌ حُرِّمَتْ ظُهُوْرُهَا وَاَنْعَامٌ

193. అంటే వారి ధర్మంలో బహుదైవోపాసనా భావాలను జొప్పించి అలా చేయాలన్నది వారి వ్యూహం.

194. ఆనాడు వారు తమకు పుట్టిన ఆడ పిల్లలను సజీవంగా పాతిపెట్టడం, తమ దేవతల మెప్పుకోసం సంతానాన్ని బలి ఇవ్వటం వంటి దురాచారాలను ఈ వాక్యం సూచిస్తోంది.

195. అంటే అల్లాహ్ గనక కోరుకుంటే వాళ్లు ఈ దురాగతాలకు పాల్పడకుండా ఆపేవాడే. ఆయన గనక ప్రజలకు గల ఈ స్వేచ్ఛాధికారాన్ని జప్తు చేసుకుంటే వారు ఆ పనులను చేయగలిగేవారే కాదు. కాని ఆయన అలా చేస్తే "ఈ ప్రపంచం మానవునికి పరీక్షా స్థలం" అన్న మాటకు అర్థమే ఉండదు. పైగా ఇది బలాత్కారం క్రిందికి వస్తుంది. మరి ప్రకృతి ధర్మంలో బలాత్కారానికి తావులేదు. అందుకే అల్లాహ్ మనిషికి ఒకింత "వదులు" ఇచ్చి పరీక్షిస్తున్నాడు.

196. అజ్ఞాన కాలంలోని ప్రజల మూఢత్వానికి సంబంధించిన మూడు నిదర్శనాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి. ఈ ఆయతులో పేర్కొనబడినది మొదటి మూఢాచారం. ఫలానా పశువులను, ఫలానా పంటపొలాలను ఉపయోగించటం అధర్మం అని వారు తమకు తాముగా నిర్ణయించుకునేవారు. తాము అనుమతించినవారు మాత్రం వాటిని

لَا يَذْكُرُونَ اسْمَ اللَّهِ عَلَيْهَا افْتِرَاءً عَلَيْهِ سَيَجْزِيهِم بِمَا كَانُوا يَفْتَرُونَ ﴿١٣٨﴾

లాగించటం నిషేధించబడింది (అని అంటారు).[197] మరికొన్ని పశువులపై (జిబహ్ చేసే సమయంలో) వారు అల్లాహ్ పేరు ఉచ్చరించరు. అల్లాహ్‌కు అబద్ధాన్ని అంటగట్టటానికిగాను (వారు ఇలా చేస్తారు).[198] వారు కల్పించే ఈ అబద్ధాలకుగాను త్వరలోనే అల్లాహ్ వారికి దాని ప్రతిఫలం ఇస్తాడు.

وَقَالُوا مَا فِي بُطُونِ هَٰذِهِ الْأَنْعَامِ خَالِصَةٌ لِّذُكُورِنَا وَمُحَرَّمٌ عَلَىٰ أَزْوَاجِنَا وَإِن يَكُن مَّيْتَةً فَهُمْ فِيهِ شُرَكَاءُ سَيَجْزِيهِمْ وَصْفَهُمْ إِنَّهُ حَكِيمٌ عَلِيمٌ ﴿١٣٩﴾

**139** “ఈ పశువుల గర్భాలలో ఉన్నది కేవలం మా పురుషుల కోసమే. మా స్త్రీల కోసం అది నిషిద్ధం. ఒకవేళ అది చచ్చినదైతే అందరికీ అందులో భాగం ఉంటుంది”[199] అని కూడా వారంటారు. వారి ఈ తప్పుడు మాటలకుగాను అల్లాహ్ త్వరలోనే వారిని దండిస్తాడు.[200] నిశ్చయంగా ఆయన మహా వివేకి, మహాజ్ఞాని.

తినవచ్చునని చెప్పేవారు. ఈ అనుమతి విగ్రహాల పూజారులకు, ముజావర్లకు లభించేది.

197. వివిధ రకాల జంతువులను వారు తమ దేవతల పేర అచ్చువేసి వదిలేసేవారు. అలాంటి పశువులను వాహనాలుగా ఉపయోగించటాన్ని, వాటిపై బరువు వేయటాన్ని నిషేధించారు. ఇది వారి అజ్ఞానానికి రెండో నిదర్శనం. బహీరా, సాయిబా మొదలగు పశువులు అలాంటివే. (మరిన్ని వివరాలకై అల్ మాయిద సూరా 164వ పాదసూచిక చదవండి).

198. ఇది వారి అజ్ఞానానికి మూడో నిదర్శనం. దైవప్రసాదితమయిన పశువులను వారు జిబహ్ చేసే సమయంలో అల్లాహ్ పేరు ఉచ్చరించే బదులు, తమ దేవీదేవతల పేరు ఉచ్చరించేవారు. ఆ పశువులపై కూర్చొని వారు హజ్ యాత్రకు వెళ్ళేవారు కారని మరి కొంతమంది అభిప్రాయపడ్డారు. అయితే మొత్తానికి ఈ పద్ధతులన్నీ వారు స్వయంగా కల్పించుకున్నవే అయి ఉండేవి. కాని వారు స్వయంగా అల్లాహ్‌యే వాటిని నిర్ధారించాడని అబద్ధాలు చెప్పేవారు. అల్లాహ్ ఆదేశం మేరకే తాము ఆ పనులు చేస్తున్నామన్న భావనను ప్రజలలో కలిగించటానికి ప్రయత్నించేవారు.

199. ఇది మరో మూఢనమ్మకం. వారు తమ దేవీదేవతల పేర అచ్చువేసిన పశువులలో

**140** మూర్ఖత్వం కొద్దీ, ఏ ఆధారమూ లేకుండానే తమ సంతానాన్ని హత్యచేసిన వారూ, అల్లాహ్ ఉపాధిగా ప్రసాదించిన వస్తువులను అల్లాహ్‌కు అబద్ధాలను అంటగడుతూ నిషేధించుకున్నవారూ ముమ్మాటికీ నష్టానికి గురయ్యారు. నిశ్చయంగా వారు మార్గ విహీనతకు లోనయ్యారు. వారు సన్మార్గాన లేరు.

قَدْ خَسِرَ الَّذِيْنَ قَتَلُوْٓا اَوْلَادَهُمْ سَفَهًاۢ بِغَيْرِ عِلْمٍ وَّحَرَّمُوْا مَا رَزَقَهُمُ اللّٰهُ افْتِرَآءً عَلَى اللّٰهِ ؕ قَدْ ضَلُّوْا وَمَا كَانُوْا مُهْتَدِيْنَ ﴿١٤٠﴾

**141** ఆయనే పందిళ్ళపై ఎక్కించబడే తోటలను, పందిళ్ళపై ఎక్కించబడని తోటలను, ఖర్జూర చెట్లను, పంటపొలాలను సృజించాడు. వాటి ద్వారా రకరకాల ఆహార వస్తువులు[201] లభ్యమవుతాయి.

وَهُوَ الَّذِيْٓ اَنْشَاَ جَنّٰتٍ مَّعْرُوْشٰتٍ وَّغَيْرَ مَعْرُوْشٰتٍ وَّالنَّخْلَ وَالزَّرْعَ مُخْتَلِفًا اُكُلُهٗ وَالزَّيْتُوْنَ وَالرُّمَّانَ مُتَشَابِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ ؕ

కొన్నింటి గురించి ఇలా అనేవారు: "ఈ పశువులిచ్చే పాలుగానీ, వాటి గర్భాలలో పెరుగుతున్న దూడగానీ సజీవంగా ఉంటే అది మా మగవాళ్ళకే ప్రత్యేకం. అది మా ఆడవాళ్ళకు నిషిద్ధం. ఒకవేళ ఆ దూడ చచ్చినదైతే అప్పుడు అందరూ దాన్ని పంచుకోవచ్చు."

200. ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడేవారిని, వక్రభాష్యాలు చెప్పేవారినీ, తమ స్వప్రయోజనాల కోసం లేని విషయాన్ని అల్లాహ్‌కు ఆపాదించేవారిని అల్లాహ్ త్వరలోనే పట్టుకుంటాడనీ, తన నిర్ణయాధికారాలను ప్రవేశపెట్టడంలో ఆయన మహా వివేకి అనీ, తన దాసులు చేసే ప్రతి పనిని ఆయన కనిపెట్టుకుని ఉన్నాడని ఈ ఆయతులో చెప్పబడింది.

201. అరబీలో **'మారుషాత్'** అన్న పదం ఉంది. ఇది 'అర్ష్' అనే మూలపదం నుంచి వచ్చింది. అర్ష్ అంటే ఎత్తుకు లేపటం అని అర్థం. ఇక్కడ మారుషాత్ అంటే తీగవలె ఉండి నిటారుగా నిలబడలేని మొక్కలు. ఈ తీగలు పందిళ్ళపైకి, కప్పులపైకి ఎక్కించబడతాయి. ఉదాహరణకు: ద్రాక్షతోటలు, కాకరకాయ, పొట్లకాయ మొక్కలు, మల్లెతీగలు మొదలగునవి. మరికొన్ని తీగెలు పందిళ్ళపైకి ఎక్కించబడవు. ఖుర్ఆన్ వీటిని 'గైరు మారూషాత్'గా పేర్కొన్నది. ఉదాహరణకు : పుచ్చకాయ, కర్బూజా, దోసకాయ వంటివి. లేక తీగలుగా ఉండకుండా గట్టి కాండం కలిగిన చెట్లను కూడా 'గైరు మారూషాత్'గా పేర్కొనవచ్చు. ఈ తీగెల ద్వారా ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలు, ఇంకా ఖర్జూరపండ్లు, ఆహార ధాన్యాల రంగు వేరు, రుచివేరు. పోషక

كُلُوا مِنْ ثَمَرِهِ إِذَا أَثْمَرَ وَآتُوا حَقَّهُ يَوْمَ
حَصَادِهِ وَلَا تُسْرِفُوا إِنَّهُ لَا يُحِبُّ الْمُسْرِفِينَ ﴿١٤١﴾

జైతూను (ఆలివ్), దానిమ్మ వృక్షాలను కూడా సృజించాడు. వాటిలో కొన్ని పరస్పరం పోలి ఉంటాయి. మరికొన్ని పోలి ఉండవు.[202] వాటన్నింటి పండ్లు పండినప్పుడు వాటిని తినండి. పంటకోసే రోజున తప్పనిసరిగా చెల్లించవలసిన దాని హక్కును చెల్లించండి.[203] మితిమీరకండి.[204] మితిమీరే వారిని అల్లాహ్ ఎట్టిపరిస్థితిలోనూ ఇష్టపడడు.[205]

విలువలు వేరుగా ఉంటాయి. కాని వాటన్నింటినీ పుట్టించిన వాడు మాత్రం ఒక్కడే – ఆయనే అల్లాహ్.

202. ఇదే సూరాలోని 99వ ఆయతుకు వివరణ చూడండి.

203. అంటే పొలాలలో కోత కోసినప్పుడు, చెట్ల పండ్లు కోసినప్పుడు పేదల హక్కును చెల్లించాలి. దీనిని కొంతమంది పండితులు స్వచ్ఛంద దానధర్మం (నఫిల్ సదఖా)గా పేర్కొన్నారు. మరికొంతమంది దీనిని తప్పకుండా చేయవలసిన దానం (వాజిబ్ సదఖా)గా పేర్కొన్నారు. దీనినే 'ఉష్ర్' అని పిలుస్తారు. ఉష్ర్ అంటే పదోవంతు అని అర్థం. వర్షాల ద్వారా సాగు అయ్యే నేలనుంచి వచ్చిన పంటలో 10వ భాగం, అదే బావుల ద్వారా, విద్యుత్తు పంపుసెట్ల ద్వారా సాగు అయ్యే నేలనుంచి వచ్చిన పంటలో నయితే ఉష్ర్‌లో సగభాగం అంటే మొత్తం పంటలో 20వ వంతు చెల్లించవలసి ఉంటుంది.

204. అంటే, దానధర్మాలలో కూడా హద్దు మీరకూడదు. విచ్చలవిడిగా దానాలు చేయటం వల్ల మీరు స్వయంగా ఇతరుల ముందు చేయి చాపవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ 'హద్దు మీరటం' అనే హెచ్చరిక జకాత్ సొమ్మును వసూలుచేసే అధికారుల్ని దృష్టిలో పెట్టుకుని చేయబడిందని కొంతమంది వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు. ఆయతు పూర్వాపరాల దృష్ట్యా అన్నపానీయాల విషయంలో మితిమీరరాదన్నది అసలు దీని ఉద్దేశమని ఇమామ్ ఇబ్నె కసీర్ అభిప్రాయపడ్డారు. ఎందుకంటే మితిమీరిన తిండివల్ల మెదడు మొద్దుబారుతుంది. శారీరక రోగాలు వస్తాయి. బరువు పెరుగుతుంది. 'హద్దు మీరకూడదు' అన్న తాకీదు ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకునే చేయబడి ఉండవచ్చు. దివ్య ఖుర్ఆన్‌లో ఇతర చోట్ల కూడా దేవుడు తిండి విషయంలో మితిమీరరాదని ఉపదేశించాడు. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే భోజనాదుల విషయంలో కూడా మనిషి హద్దుల్లో ఉండాలి. లేకపోతే ఇది కూడా అతిక్రమణ క్రిందికే వస్తుంది. కాని నేటి ముస్లిములు ఈ "అతి"ని తమ పరువు ప్రతిష్ఠలతో ముడిపడిన అంశంగా భావించి, వృధా ఖర్చు ఎక్కువ చేస్తున్నారు.

**142** పశువులలో ఎత్తుగా ఉండే వాటిని, పొట్టిగా ఉండేవాటినీ[206] పుట్టించినవాడు కూడా ఆయనే. అల్లాహ్ మీకు ఇచ్చిన దానిని తినండి.[207] కాని షైతాను అడుగు జాడల్లో నడవకండి.[208] నిశ్చయంగా వాడు మీ బహిరంగ శత్రువు.

وَمِنَ الْأَنْعَامِ حَمُولَةً وَّفَرْشًا ۚ كُلُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ وَلَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ ۚ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ﴿١٤٢﴾

**143** (ఇవి ఆయన సృష్టించిన) ఎనిమిది ఆడమగలు.[209] అంటే గొఱ్ఱెలలో రెండు రకాలు, మేకలలో రెండు రకాలు.[210]

ثَمَانِيَةَ أَزْوَاجٍ ۖ مِّنَ الضَّأْنِ اثْنَيْنِ وَمِنَ الْمَعْزِ اثْنَيْنِ ۗ

205. అందుకే "అతి" ఏ విషయంలో కూడా వాంఛనీయం కాదు. దానధర్మాలలోనయినా, విందు భోజనాలలోనయినా, పండుగలు పబ్బాలలోనయినా– మధ్యేమార్గం ఉత్తమం.

206. ఆయతులో **'హమూలతన్'** అని ఉంది. అంటే బరువు మోసే పశువులు అని అర్థం. ఉదాహరణకు : ఒంటె, ఎద్దు, గాడిద, కంచెర గాడిద ఇత్యాదివి. **'ఫర్‌షన్'** అంటే నేలకు అతుక్కుని ఉన్నవి. గొఱ్ఱెలు, మేకలు వంటి పశువులు. వాటి పాలు, మాంసం ఆహారంగా పనికివస్తాయి.

207. అంటే పొలాల ద్వారా, తోటల ద్వారా, పశువుల ద్వారా – ఆహారం రూపంలో – మీకు ప్రసాదించిన దానిని భుజించండి అని భావం.

208. ముష్రిక్కులు షైతాన్ అడుగుజాడలలో నడుచుకుంటూ దేవుడు ధర్మసమ్మతం చేసిన ఎన్నో వస్తువులను తమ కోసం నిషేధించుకున్నారు. అలాగే దేవుడు నిషిద్ధంగా ఖరారు చేసిన వస్తువుల్ని తమ కొరకు ధర్మసమ్మతం చేసుకున్నారు. షైతాన్‌ను అనుసరించటమంటే ఇదే!

209. అరబీలో **'అజ్‌వాజ్'** అని ఉంది. ఇది **'జౌజున్'**కు బహువచనం. జౌజున్ అంటే అర్థం జత. ఒకే కోవకు చెందిన ఆలుమగలను కలిపి 'జత'గా వ్యవహరిస్తారు. అయితే ఒక్కోసారి 'జత'లోని ఆడమగ ఇద్దరినీ కూడా ప్రత్యేకంగా జత అని చెబుతారు. ఎందుకంటే వాటిలోని ప్రతి ఒక్కటి రెండోదానికి జతగా ఉంటుంది. ఖుర్‌ఆన్‌లోని ఈ ఆయతులో కూడా 'అజ్‌వాజ్' అన్న పదం ఆడ మగ అన్న అర్థంలోనే ఉపయోగించబడింది. అంతేగాని ఇక్కడ అజ్‌వాజ్ అంటే జతలు అని భావం కాదు. అలా అనుకుంటే ఎనిమిది ఆడ మగలకు బదులు 16 ఆడ మగలు అయిపోతాయి. కాని ఈ సంఖ్య సరైనది కాదని ఆయతులోని తర్వాతి భాగమే స్పష్టం చేస్తున్నది.

210. రెండు రకాలంటే ఆడ, మగ అని అర్థం. గొర్రె జాతిలో ఆడ మగ, మేక జాతిలో ఆడ మగ, (కొండజాతి గొర్రె, పొట్టేలు కూడా గొర్రె క్రిందికే వస్తాయి).

قُلْ ءَآلذَّكَرَيْنِ حَرَّمَ أَمِ الْأُنثَيَيْنِ أَمَّا اشْتَمَلَتْ عَلَيْهِ
أَرْحَامُ الْأُنثَيَيْنِ ۖ نَبِّئُونِي بِعِلْمٍ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٤٣﴾

"అల్లాహ్ నిషేధించినది ఆ రెండు మగ పశువులనా లేక రెండు ఆడపశువులనా లేక ఆ రెండు ఆడపశువుల గర్భాలలో ఉన్నవాటినా?[211] మీరు సత్యవంతులే అయితే ప్రమాణబద్ధంగా నాకు తెలియ జేయండి"[212] అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు.

وَمِنَ الْإِبِلِ اثْنَيْنِ وَمِنَ الْبَقَرِ اثْنَيْنِ ۗ قُلْ ءَآلذَّكَرَيْنِ
حَرَّمَ أَمِ الْأُنثَيَيْنِ أَمَّا اشْتَمَلَتْ عَلَيْهِ أَرْحَامُ الْأُنثَيَيْنِ ۖ
أَمْ كُنتُمْ شُهَدَاءَ إِذْ وَصَّاكُمُ اللَّهُ بِهَٰذَا ۚ فَمَنْ أَظْلَمُ مِمَّنِ
افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا لِّيُضِلَّ النَّاسَ بِغَيْرِ عِلْمٍ ۗ إِنَّ اللَّهَ

**144** అలాగే ఒంటెలలో రెండు రకాలు,[213] ఆవులలో రెండు రకాలను (ఆయన పుట్టించాడు). మరి వీటిలో అల్లాహ్ నిషేధించినది రెండు పోతు లనా? లేక రెండు పడ్డలనా? లేక ఆ రెండు పడ్డల కడుపులలో ఉన్న దూడలను నిషేధించాడా? అని (ఓ ప్రవక్తా!) వాళ్ళను అడుగు. ఈ మేరకు అల్లాహ్ మీకు ఆదేశించినప్పుడు మీరక్కడ ఉన్నారా?[214]

211. బహుదైవారాధకులు తమంతట తాముగా ధర్మ సమ్మతములైన కొన్ని జంతువులను నిషిద్ధంగా ఖరారుచేసేవారు. ఆ నేపథ్యంలో అల్లాహ్ వారిని ప్రశ్నిస్తున్నాడు – ఏమిటీ, అల్లాహ్ వాటిలోని మగ పశువులను నిషేధించాడా? లేక ఆడపశువులను నిషేధించాడా? లేక ఆ ఆడపశువుల గర్భాలలో పెరుగుతున్న పిల్లజంతువులను నిషేధించాడా? అని. కాని యదార్థానికి అల్లాహ్ వాటిలో దేనినీ హరామ్ (నిషిద్ధం) గావించలేదు.

212. బహీరా, సాయిబా, వసీలా, హామ్ మొదలగు జంతువులను మీరు 'హరామ్'గా ఖరారు చేయటం వెనుక ఏదన్నా ఆధారం, ప్రమాణం ఉంటే నాకు చూపండి. అలాంటిదేమీ మీ దగ్గర లేనిపక్షంలో మీ మాటల్లో ఏమాత్రం పసలేదని అనవలసి వస్తుంది. (పైన పేర్కొనబడిన జంతువుల వివరాల కోసం అల్ మాయిద సూరా 164వ పాదసూచిక చదవండి).

213. అంటే ఒంటెలలోని ఆడ మగ రకాలు. ఈ రెండేసి రకాలను కూడా కలుపుకుంటే మొత్తం 8 రకాలు అవుతాయి.

214. అంటే, ధర్మాధర్మాలను అల్లాహ్ నిర్ధారిస్తున్న సమయంలో మీరు అక్కడ హాజరై ఉన్నారా? లేరు కదా? మరలాంటప్పుడు మీ అంతట మీరుగా కొన్ని వస్తువులను

لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿١٤٤﴾

ఏ ఆధారమూ లేకుండానే – ప్రజల్ని అపమార్గం పట్టించే ఉద్దేశంతో– అల్లాహ్‌కు అబద్ధాన్ని ఆపాదించే వానికన్నా పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు?[215] ఇలాంటి దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు.

قُلْ لَّآ اَجِدُ فِىْ مَآ اُوْحِىَ اِلَىَّ مُحَرَّمًا عَلٰى طَاعِمٍ يَّطْعَمُهٗٓ اِلَّآ اَنْ يَّكُوْنَ مَيْتَةً اَوْ دَمًا مَّسْفُوْحًا اَوْ لَحْمَ خِنْزِيْرٍ فَاِنَّهٗ رِجْسٌ اَوْ فِسْقًا اُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَّلَا عَادٍ فَاِنَّ رَبَّكَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٤٥﴾

**145** ఓ ప్రవక్తా! వారికి చెప్పు : (వహీ ద్వారా) నా వద్దకు వచ్చిన ఆజ్ఞలలో చచ్చిన జంతువు, ప్రవహించే రక్తం, పందిమాంసం – అది పరమ అశుద్ధం గనక! – ఇంకా దైవేతరుల పేర కోయ బడిన జంతువు[216] తప్ప మరేదీ తినేవాడి కోసం నిషేధించబడినట్లు నాకు కనిపిం చదు. అయితే గత్యంతరం లేని పరిస్థితిలో – రుచికోసం కాకుండా, హద్దు మీర కుండా ఉంటే (వాటిని తింటే అట్టి స్థితిలో) నీ ప్రభువు క్షమించేవాడూ, కరుణించేవాడు.

ఎందుకు నిషిద్ధంగా నిర్ధారించుకున్నారు? ఇది ధర్మావలంబనలో కల్పించబడిన 'అభూత కల్పన' కాదా? ఈ మేరకు మీకు అధికారం ఎవరిచ్చారు?

215. దేవుడు నిర్ధారించిన ధర్మంలో అయోమయ స్థితిని సృష్టించేవాడు అందరికన్నా పెద్ద దుర్మార్గుడనబడతాడు. అంతిమ దైవప్రవక్త (సఅసం) ఈ విధంగా తెలియజేశారని హదీసులో ఉంది: నేను 'అమ్ర్ బిన్ లుహై'ని నరకంలో తన ప్రేగులు తానే లాగుతుండగా చూశాను. ఎందుకంటే అతడు అందరికన్నా ముందు విగ్రహాల పేర వసీలా, హామ్ తదితర జంతువులను వదిలిపెట్టే పోకడకు నాంది పలికాడు" (సహీహ్ బుఖారీ : తఫ్సీర్ సూరతుల్ మాయిద ; సహీహ్ ముస్లిం : కితాబుల్ జన్నతి). ఈ హదీసుకు వివరణగా ఇమామ్ ఇబ్నె కసీర్ ఇలా అంటున్నారు : అమ్ర్ బిన్ లుహై ఖుజాఅ తెగ సర్దారులలో ఒకడు. జుర్హుమ్ తెగ వారి తరువాత ఇతను కాబా గృహ నిర్వాహకునిగా నియమితుడయ్యాడు. ఇబ్రాహీమ్ ధర్మంలో అందరికన్నా ముందు మార్పుకు పాల్పడి, హిజాజ్ క్షేత్రంలో విగ్రహాన్ని నెలకొల్పి, విగ్రహారాధన కోసం ప్రజల్ని పురికొల్పినవాడు ఇతనే (ఇబ్నె కసీర్). మొత్తమ్మీద ఈ ఆయతు ద్వారా మనకు అవగతమయ్యేదేమిటంటే అల్లాహ్ ఈ ఎనిమిది రకాల పశువులను సృష్టించి

**146** యూదులకు మేము గోళ్ళు గల జంతువులన్నింటినీ నిషేధించాము.[217] ఇంకా వారికి, ఆవు మరియు మేకలలో వాటి వీపులకు తగిలి వున్న కొవ్వునీ, ప్రేగులపై ఉన్నదానినీ, ఎముకలతో కలిసి ఉన్న దానిని తప్ప – మిగిలిన క్రొవ్వును కూడా నిషేధించాము.[218] వారి తలబిరుసుతనం మూలంగా మేము వారికి ఈ శిక్ష విధించాము.[219] ముమ్మాటికీ మేము చెప్పేది నిజం.[220]

وَعَلَى الَّذِيْنَ هَادُوْا حَرَّمْنَا كُلَّ ذِيْ ظُفُرٍۚ وَمِنَ الْبَقَرِ
وَالْغَنَمِ حَرَّمْنَا عَلَيْهِمْ شُحُوْمَهُمَآ اِلَّا مَا حَمَلَتْ
ظُهُوْرُهُمَآ اَوِ الْحَوَايَآ اَوْ مَا اخْتَلَطَ بِعَظْمٍؕ
ذٰلِكَ جَزَيْنٰهُمْ بِبَغْيِهِمْ ۖ وَاِنَّا لَصٰدِقُوْنَ ﴿١٤٦﴾

---

మనుజ జాతికి ఎంతో మేలు చేశాడు. మరి అటువంటప్పుడు మనుషులు వాటిలో కొన్ని పశువులను తమ కోసం నిషిద్ధంగా ఖరారు చేసుకోవటం దేవుని మహోపకారాన్ని త్రోసిపుచ్చటమే. పైగా ఇది షిర్క్ క్రిందికి కూడా వస్తుంది.

216. ఈ ఆయతులో నిషిద్ధం (హరామ్) గావించబడిన నాలుగు వస్తువుల వివరాలు అల్ బఖరా సూరాలోని 173వ వచనంలో ఇంతకు ముందే వచ్చాయి. మరోసారి వాటిని పునరావృతం చేయటం జరిగింది. ఈ నాలుగు వస్తువులే గాకుండా మరికొన్ని జంతువులు కూడా షరీయతులో నిషేధించబడి ఉండగా ఈ నాల్గింటిని మాత్రమే ప్రస్తావించటంలోని మర్మం ఏమిటీ? అన్న ప్రశ్న యిక్కడ ఉత్పన్నం కావచ్చు. అసలు విషయం ఏమిటంటే వెనుకటి ఆయతుల్లో బహుదైవారాధకుల మూఢ నమ్మకాలు, ఆచార దురాచారాలు ఖండించబడుతూ వచ్చాయి. వాటిలో కొన్ని జంతువుల ప్రస్తావన కూడా వచ్చింది. అవి వాస్తవానికి ధర్మ సమ్మతం (హలాల్) అయి ఉన్నప్పటికీ వాళ్ళు తమ మూర్ఖత్వంతో – కావాలని – వాటిని నిషిద్ధం (హరామ్) చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మహాప్రవక్త (సఅసం) హలాల్ వస్తువులను గురించి నొక్కి చెబుతూ ఫలానా ఫలానా వస్తువులు మాత్రమే హరామ్ గావించబడినట్లు విశదీకరించారు. అంటే చచ్చిన జంతువులు, జిబహ్ చేసే సమయంలో స్రవించే పశువుల రక్తం, పరమ అశుద్ధం అయిన పంది మాంసం, అల్లాహ్ పేరుగాక ఇతరత్రా భాగస్వాముల పేర్లు ఉచ్చరించి జిబహ్ చేయబడిన పశువుల మాంసం తప్ప మీరు అజ్ఞానంతో హరామ్ చేసుకుంటున్న వాటిని అల్లాహ్ హలాల్ (ధర్మసమ్మతం) గావించాడు. ఒకవేళ అవి గనక 'హరామ్' అయివుంటే వాటిని అల్లాహ్ తప్పకుండా నాకు పంపిన 'వహీ'లో ప్రస్తావించి ఉండేవాడు.

ఈ ఆయతుపై వ్యాఖ్యానిస్తూ ఇమామ్ షౌకానీ ఇలా అన్నారు : ఒకవేళ ఈ ఆయతు

| | |
|---|---|
| **147** ఆ తరువాత కూడా వాళ్ళు నిన్ను ధిక్కరిస్తే, "మీ ప్రభువు విస్తృతమైన కారుణ్యం కలవాడు.[221] అయితే ఆయన శిక్ష అపరాధ జనులపై నుంచి తొలగి పోదు"[222] అని వారికి చెప్పెయ్యి. | فَإِن كَذَّبُوكَ فَقُل رَّبُّكُمْ ذُو رَحْمَةٍ وَاسِعَةٍ وَلَا يُرَدُّ بَأْسُهُ عَنِ الْقَوْمِ الْمُجْرِمِينَ ﴿١٤٧﴾ |

మక్కాలో అవతరించిన ఆయతు అయి ఉండకపోతే ధర్మంలో నిషిద్ధమైనవి ఈ నాలుగు వస్తువులు మాత్రమే అన్న విషయం స్వీకారయోగ్యం అయి ఉండేది. కాని ఖుర్ఆన్‌లోని అల్ మాయిద సూరాలో కూడా మరికొన్ని నిషిద్ధ వస్తువుల ప్రస్తావన వచ్చింది. అంతిమ దైవప్రవక్త (స) కూడా కొన్ని నిషిద్ధ వస్తువులను వివరించారు. అందువల్ల అవి కూడా ఈ నిషిద్ధాలలో చేర్చబడతాయి. అదీగాక ఆయన (స) పశువుల, క్రూర జంతువుల ధర్మాధర్మాలను (హలాల్ – హరామ్‌లను) తెలసుకోవడానికి రెండు మూల సూత్రాలను చెప్పారు (అల్ మాయిద సూరా 2వ పాదసూచికలో ఆ వివరాలు వచ్చాయి). పంది మాంసంతో పాటే, దైవేతరుల పేరున మొక్కుకోబడిన జంతువులు 'హరామ్' అని స్పష్టం చేయటం గమనార్హం. ఒకవేళ అలాంటి జంతువులను జిబహ్ చేసే సమయంలో 'బిస్మిల్లాహ్' చెప్పినప్పటికీ – యదార్థానికి అవి దైవేతరుల మెప్పు పొందే సంకల్పంతో వాటి ఆస్థానాల, దర్గాల వద్ద జిబహ్ చేయటం వల్ల – నిస్సందే హంగా అవి హరామ్‌గానే పరిగణించబడతాయి. దేవుని విధేయతా పరిధిని దాటిపోతే అది **ఫిస్క్** క్రిందికి వస్తుంది. అల్లాహ్ పేరుమీదనే జంతువులను జిబహ్ చేయాలనీ, కేవలం ఆయన సామీప్యం పొందే ఉద్దేశ్యంతోనే ఆయన పేరున మొక్కుకో వాలనీ, అన్యధా అది **ఫిస్క్** (ఘోరమైన పాపం) మరియు షిర్క్ (బహుదైవోపాసన) అవుతుందని పరమ ప్రభువు స్పష్టం చేశాడు.

217. గోళ్లు గల జంతువులు అంటే ఇక్కడ భావం వ్రేళ్లు చీలకుండా అతుక్కుపోయి వున్నవి అని. ఉదాహరణకు : ఒంటె, నిప్పుకోడి, బాతు మొదలగునవి. ఈ రకమయిన పక్షులు, పశువులన్నీ యూదుల దురాగతాల కారణంగా వారికి నిషేధించబడ్డాయి.

218. అంటే మేకల (లేక గొఱ్ఱెల), ఆవుల వీపుకు అంటుకుని ఉన్న క్రొవ్వు, వాటి ప్రేగులకు, ఎముకలకు చుట్టుకుని వున్న క్రొవ్వు మటుకు ధర్మసమ్మతం గావించబడింది. మిగిలిన క్రొవ్వు అంతా వారి కొరకు నిషిద్ధం.

219. యూదుల అవిధేయతకు శిక్షగా మేము వారిపై ఇలాంటి ఆంక్షల్ని విధించాము. అంతకుమించి వారు చెప్పే మాటల్లో వాస్తవం లేదు. తమ పూర్వీకులైన హజ్రత్ యాఖూబ్ (అలైహిస్సలాం) ఈ వస్తువులను తమ కోసం నిషేధించినందు వల్ల,

**148** “దేవుడు తలచుకొని ఉంటే మేముగానీ, మా తాతముత్తాతలుగానీ షిర్క్‌కు పాల్పడేవారం కాము; ఏ వస్తువునూ నిషిద్ధంగా ఖరారు చేసే వారం కూడా కాము”[223] అని ముష్రిక్కులు అంటారు. వీరికి పూర్వం గతించిన వారు కూడా ఇలాగే ధిక్కారవైఖరిని అవలంబించారు. కడకు వారు మా శిక్షను చవిచూశారు.[224] (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: “మీ దగ్గర ఏదైనా ప్రమాణం ఉంటే, దాన్ని మా ముందు సమర్పించండి.[225] మీరు కేవలం ఊహలను అనుసరిస్తారు. అంచనాలతో మాట్లాడతారు.”

سَيَقُولُ الَّذِينَ أَشْرَكُوا لَوْ شَاءَ اللَّهُ مَا أَشْرَكْنَا وَلَا
آبَاؤُنَا وَلَا حَرَّمْنَا مِن شَيْءٍ ۚ كَذَٰلِكَ كَذَّبَ الَّذِينَ
مِن قَبْلِهِمْ حَتَّىٰ ذَاقُوا بَأْسَنَا ۗ قُلْ هَلْ عِندَكُم
مِّنْ عِلْمٍ فَتُخْرِجُوهُ لَنَا ۖ إِن تَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَإِنْ
أَنتُمْ إِلَّا تَخْرُصُونَ ﴿١٤٨﴾

తాము కూడా ఆయన అనుయాయులుగా వాటిని నిషిద్ధంగా భావిస్తున్నామని వారు చెప్పేవన్నీ కల్లబొల్లి కబుర్లు మాత్రమే.

220. అంటే యూదులు చెప్పేది పచ్చి అబద్ధం.

221. అంటే, వారు దైవప్రవక్తను ‘అసత్యవాది’ అంటూ ఆరోపించి, ఆయన్ని (స) తిరస్కరించినప్పటికీ వారిని శిక్షించటంలో దేవుడు ఏమాత్రం తొందరపడడు. ఎందుకంటే ఆయనలోని కరుణ అటువంటిది. అపరాధులకు ఆయన ఆఖరి క్షణం వరకూ తప్పును సరిదిద్దుకునే అవకాశం ఇస్తాడు.

222. దేవుడు వ్యక్తులకయినా, సమూహాలకైనా గడువు ఇచ్చాడంటే దాని భావం ఆయన వారిని శిక్షించకుండా వదలిపెట్టేశాడని ఎంతమాత్రం కాదు. ఆయన గనక ఎవరినయినా శిక్షించాలని నిర్ణయించుకున్నాడంటే ఇక వారికి మూడినట్లే. ఆయన నిర్ణయాన్ని తప్పించే, వాయిదా వేయించే శక్తి ఎవరికీ లేదు.

223. ఈ విధంగా అపార్థానికి గురి కావలసిన అవసరం లేదు. దైవప్రణాళిక వేరు – దైవప్రీతి వేరు. ఈ రెంటినీ ఒకే అర్థంలో తీసుకున్నప్పుడు మనిషి సందిగ్ధానికి లోనవుతాడు. దేవుడు తలచుకోలేదు గనక మేము షిర్క్‌కు పాల్పడ్డామని చెప్పి ముష్రిక్కులు తప్పును దేవునిపై నెట్టడానికి ప్రయత్నిస్తారు. కాని దేవుడు మనిషికి ఇవ్వబడిన ‘స్వేచ్ఛ’ను హరించి, బలవంతంగా అతని మెడను వంచి తన దారికి తేదలచటం లేదు. తనకు నచ్చిన మార్గాన్ని ఎంపిక చేసుకునే నిర్ణయాధికారం ఉండి

قُلْ فَلِلّٰهِ الْحُجَّةُ الْبَالِغَةُ ۚ فَلَوْ شَآءَ لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ ﴿١٤٩﴾

**149** ఇంకా వారికి ఇలా చెప్పు: "పరిపూర్ణ మైన వాదన అల్లాహ్‌దే. ఆయనే గనక తలచుకుంటే మీ అందరినీ సన్మార్గంపై నడిపించేవాడే."

قُلْ هَلُمَّ شُهَدَآءَكُمُ الَّذِيْنَ يَشْهَدُوْنَ اَنَّ اللّٰهَ
حَرَّمَ هٰذَا ۚ فَاِنْ شَهِدُوْا فَلَا تَشْهَدْ مَعَهُمْ ۚ وَلَا تَتَّبِعْ
اَهْوَآءَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَالَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ
بِالْاٰخِرَةِ وَهُمْ بِرَبِّهِمْ يَعْدِلُوْنَ ﴿١٥٠﴾

**150** "అల్లాహ్ ఈ వస్తువుల్ని నిషేధిం చాడు అని సాక్ష్యమిచ్చే మీ సాక్షులను[226] తీసుకురండి" అని వారిని అడుగు. మరి వారు గనక అలా సాక్ష్యమిస్తే నీవు మాత్రం వారితోపాటు సాక్ష్యం ఇవ్వకు.[227] వారి మిథ్యా భావాలను అనుసరించకు. మా ఆయతులను ధిక్కరించేవారి, పరలోకాన్ని విశ్వసించనివారి, ఇంకా ఇతరులను తమ ప్రభువుకు సమానులుగా నిలబెట్టేవారి కోరికలను అనుస రించకు.[228]

కూడా సరైన మార్గాన్ని – సన్మార్గాన్ని – మనిషి ఎన్నుకుంటాడా లేదా? అని పరమ ప్రభువు పరీక్షిస్తున్నాడు. ఈ ప్రపంచం ఒక పరీక్షా స్థలం అని ఇంతకుముందు కూడా చెప్పుకోవటం జరిగింది.

224. ఒకవేళ తాము ఒడిగడుతూ ఉన్న ఈ షిర్క్ (బహుదైవోపాసన) దైవేచ్ఛే అయి ఉంటే, మరి వీరిపై దేవుని ఆపద ఎందుకు విరుచుకుపడినట్లు? దైవప్రణాళిక (పరీక్ష) వేరు – దైవ ప్రసన్నత వేరు అన్న విషయానికి ఈ దైవశిక్ష ఒక నిదర్శనం.

225. అంటే ; "మేము చేసే పనులన్నింటికీ దేవుని ఆమోదముద్ర ఉంది" అన్నదే మీ వాదన అయితే దానికి ఏదన్నా ఆధారం (రుజువు) ఉందా? ఉంటే నాకు చూపండి అని దీని భావం. వారి దగ్గర ఏ ప్రమాణమూ లేదు. పైగా వారు మూఢ నమ్మకాల అంధకార లోయల్లో తచ్చాడుతున్నారు.

226. అంటే – ముష్రిక్కులు తమంతట తాముగా కొన్ని జంతువుల్ని నిషేధించుకుని వాటిని అల్లాహ్ నిషేధించాడని బుకాయించేవారు.

227. ఎందుకంటే వారి సాక్ష్యాలు నమ్మశక్యం కావు. అబద్ధాలు చెప్పటంలో, లేనిమాటల్ని ఇతరులకు ఆపాదించటంలో వారు నిష్ణాతులు.

228. అంటే – వారు నిజదైవానికి ఇవ్వవలసినంత గౌరవాన్ని, దైవేతరులకు కూడా ఇచ్చి ఆరాధనలో వారిని చేర్చుకునేవారు.

**151** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : “రండి, మీ ప్రభువు మీపై నిషేధించిన వస్తువులు ఏవో మీకు చదివి వినిపిస్తాను.[229] అవేమంటే; అల్లాహ్‌కు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి.[230] తల్లిదండ్రుల యెడల ఉత్తమరీతిలో మెలగండి.[231]

قُلْ تَعَالَوْا أَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ أَلَّا تُشْرِكُوا بِهِ
شَيْئًا وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا ۖ وَلَا تَقْتُلُوا أَوْلَادَكُم مِّنْ

229. నిజానికి దేవుడు నిషేధించినవి మీరు భావిస్తున్న వస్తువులు కావు. దేవుడు నిషేధించినవైతే ఈ ఆయతులో పేర్కొనబడిన పనులే. మీరు వీటి విషయంలో ఆయనకు భయపడుతూ జీవించండి. ఎందుకంటే మిమ్మల్ని పుట్టించినవాడూ, మిమ్మల్ని పోషిస్తున్నవాడూ, సమస్త విషయాలను కనిపెట్టుకుని ఉన్నవాడూ ఆయనే. కాబట్టి దేన్ని నిషేధించాలో, మరి దేనిని ధర్మసమ్మతంగా ఖరారు చేయాలో ఆయనకు మాత్రమే బాగా తెలుసు. అందుకే మీ ప్రభువు నిషేధించిన అసలు విషయాలేమిటో నేను మీకు చదివి వినిపిస్తున్నాను. మీరు వీటికి కట్టుబడి ఉంటేచాలు. అంతేగాని, మీ అంతట మీరుగా ధర్మాధర్మాలను నిర్ణయించుకుని, మీ స్వయానికి అన్యాయం చేసుకోకండి.

230. అల్లాహ్ శక్తిమంతుడు అన్న సంగతి మీకు తెలిసిన మీదట, ఆయన దైవత్వంలో ఇంకొక వస్తువును భాగస్వామ్యంగా చేయకూడదు. ఇది షిర్క్ క్రిందికి వస్తుంది. షిర్క్ అతి పెద్ద అన్యాయం, దురాగతం. దీనికి క్షమాభిక్ష అనేది లేనే లేదు. షిర్క్‌కు పాల్పడే వానికోసం స్వర్గం నిషేధించబడింది. నరకయాతన అతని నొసటిరాత అయిపోతుంది. ఈ విషయాలు దివ్య ఖుర్ఆన్‌లో పదే పదే పునరావృతం అయ్యాయి. దేవుని అంతిమ ప్రవక్త (సఅసం) కూడా అనేక హదీసుల్లో ఈ విషయాలను ఉదాహరణలతో సహా విడమరచి చెప్పారు. అయినప్పటికీ ప్రజలు షైతాను మాయాజాలంలో పడి ‘షిర్క్’కు ఒడిగడుతూనే ఉన్నారు.

అరబీ మూలంలో ‘అన్ లా తుష్‌రికూ’ –కు ముందు ‘అవ్‌సాకుమ్’ అనే పదం మార్జితముగా ఉన్నట్లు భావించవలసి ఉంటుంది. అప్పుడు ‘మీరు షిర్క్ చేయరాదని అల్లాహ్ గట్టిగా తాకీదు చేశాడు’ అన్న భావం వస్తుంది.

231. ఖుర్ఆన్‌లో అనేకచోట్ల అల్లాహ్ తౌహీద్ (దేవుని ఏకత్వం) మరియు ఇతాఅత్ (విధేయత) గురించి తాకీదు చేసినప్పుడల్లా తల్లిదండ్రుల పట్ల సత్ప్రవర్తన గురించి నొక్కి చెప్పటం గమనార్హం. దీన్నిబట్టి మనకు బోధపడేదేమిటంటే ప్రభువు విధేయత తర్వాత తల్లిదండ్రుల విధేయత కూడా చాలా ముఖ్యమే. ఎవరయినా సరే తల్లిదండ్రుల పట్ల బాధ్యతా నిర్వహణలో విఫలమైతే, వారు ప్రభువు ఆజ్ఞల్ని పాలించటంలో కూడా పూర్తిగా సఫలీకృతులవుతారన్న ఆశలేదు.

పేదరికపు భయంతో మీ సంతానాన్ని హతమార్చకండి. మేము మీకూ ఆహారం ఇస్తున్నాము, వారికీ ఇస్తాము.[232] సిగ్గు మాలిన పనులు – అవి బాహాటంగా జరిగేవైనా, గుట్టుగా జరిగేవైనా – వాటి దరిదాపులక్కూడా వెళ్ళకండి. సత్య (న్యాయ) బద్ధంగా తప్ప అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణినీ హతమార్చకండి.[233] మీరు ఆలోచించి పనిచేస్తారని, అల్లాహ్ మీకీ విషయాలను గురించి గట్టిగా తాకీదు చేశాడు.

إِمْلَاقٍ ۖ نَّحْنُ نَرْزُقُكُمْ وَإِيَّاهُمْ ۖ وَلَا تَقْرَبُوا الْفَوَاحِشَ مَا
ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ ۖ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللَّهُ إِلَّا
بِالْحَقِّ ۚ ذَٰلِكُمْ وَصَّاكُم بِهِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿١٥١﴾

**152** “తండ్రిలేని బిడ్డ, యుక్తవయస్సుకు చేరుకునే వరకూ–ఉత్తమ రీతిలో తప్ప[234] – అతని ఆస్తి దరిదాపులకు కూడా వెళ్ళకండి. కొలతలు తూనికలలో పూర్తిగా, న్యాయంగా వ్యవహరించండి.[235] మేము ఏ

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ أَحْسَنُ حَتَّىٰ
يَبْلُغَ أَشُدَّهُ ۖ وَأَوْفُوا الْكَيْلَ وَالْمِيزَانَ بِالْقِسْطِ ۖ لَا نُكَلِّفُ

232. ఒకప్పుడు అజ్ఞానకాలంలో క్రూరాతి క్రూరంగా సాగిన ఈ సంతాన హత్యాకాండ నేడు కుటుంబ నియంత్రణ, భ్రూణహత్యల రూపంలో యావత్తు ప్రపంచంలో నిరాఘాటంగా కొనసాగుతోంది. అల్లాహ్ మనల్ని దాన్నుంచి రక్షించుగాక!

233. అంటే ప్రతీకార న్యాయం (ఖిసాస్) రీత్యా హంతకుణ్ణి వధించటం ధర్మసమ్మతమే. క్షమాభిక్ష పెడితే అది వేరే విషయం. కాని హతుని వారసులు గనక క్షమాభిక్ష పెట్టనిపక్షంలో హంతకునికి మరణదండన విధించటం అవసరం అవుతుంది. ఎందుకంటే, “ప్రతీకార న్యాయంలో మీ మనుగడ ఉంది” (అల్ బఖర – 179).

234. తండ్రిలేని బిడ్డ సంరక్షణా బాధ్యతను ఒకసారి మీరు ఒప్పుకున్న తర్వాత ఆ బాధ్యతను సజావుగా నిర్వర్తించటం, ఆ అనాథ శ్రేయాన్ని అభిలషిస్తూ ఉండటం మీ కర్తవ్యం. మరి ‘శ్రేయోభిలాష’ కోరేదేమిటీ? అంటే వారసత్వ హక్కుగా ఆ అనాథకు లభించిన నగదునుగానీ, పొలాలనుగానీ, ఇంటి స్థలాలనుగానీ స్వాహా చేయకుండా, అతను యుక్త వయస్సుకు చేరుకునేదాకా కాపాడాలి. సాధ్యమైనంతవరకు అనాథ ఆస్తిపాస్తులను అభివృద్ధి చేయడానికి కృషిచేయాలి. ఎందుకంటే ఆ పసివాడు తన ఆస్తిపాస్తుల్ని కాపాడుకునే స్థితిలో లేడు. తనను నిలదీసి అడిగేవారెవరూ లేరుకదా అని ఈ ఆస్తిపాస్తుల్ని కబళించకూడదు. ఎందుకంటే అందరికన్నా పెద్ద సంరక్షకుడైన అల్లాహ్

ప్రాణిపైన కూడా శక్తికి మించిన భారం మోపము.[236] పలికితే న్యాయమే పలకండి. న్యాయసమ్మతంగా మాట్లాడండి – వ్యవహారం మీ బంధువుకు సంబంధించినదైనా సరే! అల్లాహ్‌తో చేసిన బాసను నెరవేర్చండి. మీరు సదా జ్ఞాపక ముంచుకునేందుకుగాను అల్లాహ్ మీకిలా తాకీదు చేశాడు.

نَفْسًا إِلَّا وُسْعَهَا ۖ وَإِذَا قُلْتُمْ فَاعْدِلُوا وَلَوْ كَانَ ذَا قُرْبَىٰ ۖ
وَبِعَهْدِ اللَّهِ أَوْفُوا ۚ ذَٰلِكُمْ وَصَّاكُمْ بِهِ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿١٥٢﴾

**153** ఇదే[237] నా రుజుమార్గం. కనుక మీరు దీనినే అనుసరించండి.[238] ఇతరత్రా మార్గాలను అనుసరించకండి. అవి మిమ్మల్ని అల్లాహ్ మార్గం నుండి వేరు పరుస్తాయి. మీరు భయభక్తుల వైఖరిని అవలంబించేటందుకుగాను అల్లాహ్ మీకు ఈ విధంగా తాకీదు చేశాడు.

وَأَنَّ هَٰذَا صِرَاطِي مُسْتَقِيمًا فَاتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا السُّبُلَ
فَتَفَرَّقَ بِكُمْ عَنْ سَبِيلِهِ ۚ ذَٰلِكُمْ وَصَّاكُمْ بِهِ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٥٣﴾

ప్రతి దానిపై నిఘావేసి ఉన్నాడు. కాబట్టి అనాథ సొమ్ముకు పర్యవేక్షకులుగా ఉన్నవారు అనుక్షణం ఆయనకు భయపడుతూ ఉండాలి.

235. కొలతలు తూనికలలో మోసం చేయటం, పుచ్చుకునే సమయంలో లెక్క ప్రకారం పూర్తిగా పుచ్చుకుని, ఇచ్చేటప్పుడు తక్కువగా కొలచి ఇవ్వటం, తూకంలో ద్రోహానికి పాల్పడటం కడు నీచమైన పని. నైతిక దివాలాకోరుతనానికి ఇది ప్రతిబింబం. దైవప్రవక్త హ్రజత్ షుఐబ్ (అలైహిస్సలాం) జాతివారు వినాశానికి గురికావటానికి గల కారణాల్లో ఇది కూడా ఒకటి అన్న సంగతి విస్మరించరానిది.

236. అంటే మేము చేసిన ఈ ఆజ్ఞలు ఆచరణ యోగ్యం కానటువంటివి కావు. కష్టసాధ్యమైనవి కూడా కావు. ఒకవేళ అవి మీ పాలిట కష్టతరం అయి ఉంటే మేము వాటిని గురించి ఆజ్ఞాపించి ఉండేవారమే కాము. ఎందుకంటే మా దాసులను కష్టాలపాలు చెయ్యాలన్నది మా ఉద్దేశం కాదు. కాబట్టి మీరు ప్రాపంచిక జీవితంలో గౌరవోన్నతుల్ని, పరలోక జీవితంలో సాఫల్యాన్ని పొందగోరితే మా ఆదేశాలను విధిగా పాటించవలసి ఉంటుంది.

237. 'ఇదే' నా రుజుమార్గం అని అనబడింది. ఇంతకీ ఏమిటీ ఆ "ఇది"? అంటే అది ఖుర్ఆన్ కావచ్చు లేదా ఇస్లాం ధర్మం కావచ్చు లేదా ఈ ఆజ్ఞలు కూడా కావచ్చు. తౌహీద్ (ఏకదైవారాధన), మఆద్ (పరలోకం), రిసాలత్ (దైవదౌత్యం) – ఈ మూడే

**154** తరువాత మేము ఉత్తమంగా ఆచరించేవారిపై అనుగ్రహం పరిపూర్తి కావటానికి, ఆజ్ఞలన్నీ స్పష్టంగా వివరించటానికి, మార్గదర్శకత్వం లభించటానికీ, కరుణించబడటానికి,[239] వారు తమ ప్రభువును కలుసుకునే విషయమై దృఢ విశ్వాసం కలిగి ఉండటానికి గాను మూసాకు గ్రంథాన్ని వొసగాము.

ثُمَّ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ تَمَامًا عَلَى الَّذِيْٓ اَحْسَنَ وَتَفْصِيْلًا
لِّكُلِّ شَيْءٍ وَّهُدًى وَّرَحْمَةً لَّعَلَّهُمْ بِلِقَآءِ رَبِّهِمْ يُؤْمِنُوْنَ ﴿١٥٤﴾

అవి. ఇస్లాం ధర్మం ఈ మూడు మూలాంశాల వైపే పరిభ్రమిస్తూ ఉంటుంది. కాబట్టి దాన్ని ఏ భావంలో తీసుకున్నా సారాంశం మాత్రం ఒక్కటే.

238. 'రుజుమార్గం' అన్నది ఒక్కటే. దాన్ని దైవమార్గం అనండీ, ఖుర్ఆన్ మార్గం అనండి, దైవప్రవక్త (స) మార్గం అనండి – ఎలా అనుకున్నా అది మాత్రం ఒకే మార్గం, సరళమార్గం, సాఫల్య మార్గం – అదే రుజుమార్గం. ఆ మార్గాలు అనేకం కావు. కనుక ఒకే మార్గంపై నడవాలి. అనేక మార్గాలపై నడవకూడదు. ఇదే ముస్లిం సమాజ ఐక్యతకు, ఏకత్వానికి ఆయుఃపట్టు. ఈ దారిలో నుంచి పెడదారులు తీసినందువల్ల ముస్లిం సమాజం వర్గాలుగా, ముఠాలుగా చీలి, చెల్లాచెదురయి పోయింది. మరి చూడబోతే "ఇతర మార్గాలపై పోకండి, అవి మిమ్మల్ని దైవమార్గం నుంచి వేరుపరుస్తాయి" అని ముస్లిం సమాజానికి ముందే తాకీదు చేయటం జరిగింది. వేరొకచోట దేవుడు ఏమని ఆదేశించాడంటే; "మీరు ధర్మాన్ని స్థాపించండి. అందులో చీలికను తేకండి" (సూరె షూరా). అంటే విభేదానికి, చీలికకు ధర్మంలో ఎంతమాత్రం అనుమతి లేదు. ఈ విషయాన్నే మహాప్రవక్త (సఅసం) చాలా స్పష్టంగా – నేలపై తన చేత్తో ఒక గీతగీసి "ఇది దేవుని రుజుమార్గం" అని పలికారు. ఆ గీతకు ఇరుప్రక్కలా మరి కొన్ని గీతలు గీసి "ఇవి (వంకరటింకర) దారులు. వీటిపై షైతాన్ పొంచి ఉన్నాడు. వాడు ఈ దారులపైకి మనుషుల్ని పిలుస్తూ ఉన్నాడు" అని అప్రమత్తం చేశారు. తరువాత ఆయన (స) "ఇదే నా రుజుమార్గం..." అన్న వచనాన్ని పారాయణం చేశారు (ముస్నదె అహ్మద్ – సంపుటి: 1; పేజీ–435, 465). అహ్మద్ షాకిర్ ఈ హదీసును ప్రామాణికమైనదిగా ఖరారు చేశారు. ఆయన కుడి ప్రక్కన రెండు గీతల్ని, ఎడమ ప్రక్కన రెండు గీతల్ని– మొత్తం నాలుగు గీతల్ని గీసి వాటిని షైతాను త్రోవలుగా వర్ణించారని ఇబ్నె మాజాలోని ఒక ఉల్లేఖనంలో మరింత స్పష్టంగా ఉంది.

239. ఇది ఖుర్ఆన్ బోధనా శైలికి ఒక నిదర్శనం. ఖుర్ఆన్ ప్రస్తావన వచ్చినప్పుడు చాలా చోట్ల తౌరాతు గ్రంథ ప్రస్తావనను తీసుకు రావటం జరిగింది. అలాగే తౌరాతును

**155** మరియు ఇది (ఈ ఖుర్ఆన్) మేము అవతరింపజేసిన ఒక శుభప్రదమైన గ్రంథం.[240] కాబట్టి మీరు దీనిని అనుసరించండి. భయభక్తులతో మెలగండి. తద్వారా మీరు కరుణించబడే అవకాశం ఉంది.

وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ فَاتَّبِعُوْهُ وَاتَّقُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿١٥٥﴾

**156** "మాకు పూర్వముండిన రెండు వర్గాలపై మాత్రం గ్రంథం[241] అవతరింపజేయబడింది. వారు ఏమి చదివేవారో, మరేమి చదివించేవారో అసలు మాకేమీ తెలియదు"[242] అని మీరు అనకుండా ఉండటానికీ,

اَنْ تَقُوْلُوْٓا اِنَّمَآ اُنْزِلَ الْكِتٰبُ عَلٰى طَآئِفَتَيْنِ مِنْ قَبْلِنَا ۠ وَاِنْ كُنَّا عَنْ دِرَاسَتِهِمْ لَغٰفِلِيْنَ ﴿١٥٦﴾

**157** "ఒకవేళ మాకే గనక గ్రంథం వొసగబడి ఉంటే మేము వారికన్నా ఎక్కువ రుజువర్తనులం అయ్యేవాళ్ళం" అని అనకుండా ఉండటానికిగాను (మేము ఖుర్ఆన్ గ్రంథాన్ని మీ వద్దకు పంపాము). ఇప్పుడు మీవద్దకు మీ ప్రభువు తరఫునుంచి ఒక స్పష్టమైన గ్రంథం, మార్గదర్శక సాధనం మరియు

اَوْ تَقُوْلُوْا لَوْ اَنَّآ اُنْزِلَ عَلَيْنَا الْكِتٰبُ لَكُنَّآ اَهْدٰى مِنْهُمْ ۚ فَقَدْ جَآءَكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ وَهُدًى وَّرَحْمَةٌ ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنْ كَذَّبَ بِاٰيٰتِ اللّٰهِ وَصَدَفَ عَنْهَا ۗ سَنَجْزِي

ప్రస్తావించినపుడు ఖుర్ఆన్ కూడా ప్రస్తావించబడింది. ఇలాంటి ఎన్నో ఉదాహరణలను హాఫిజ్ ఇబ్నె కసీర్ నకలు చేశారు. ఒకప్పుడు తౌరాతు గ్రంథం కూడా ఒక సమగ్రమైన గ్రంథంగా ఉండేదనీ, ధర్మావలంబనకు సంబంధించిన సర్వవిషయాలూ అందులో ఉండేవనీ, ఆ విధంగా అది ప్రజలకు మార్గదర్శక గ్రంథంగా, కారుణ్యప్రదంగా అలరారేదనీ దివ్య ఖుర్ఆన్ యొక్క వివరణా తీరునుబట్టి బోధపడుతోంది.

240. 'ఈ గ్రంథం' అంటే దివ్య ఖుర్ఆన్ అని భావం. అందులో ఇహపరాల శ్రేయో సాఫల్యాలు, శుభాలు ఇమిడి ఉన్నాయి.

241. అంటే, యూదులకు, క్రైస్తవులకు గ్రంథాలు వొసగబడినట్లుగా మాకు వొసగబడలేదు అనే మాట మీనుండి రాకుండా ఉండటానికిగాను మేము దివ్య ఖుర్ఆన్ను అవతరింపజేశాము.

242. అది మా భాషలో లేదు, ఎలా చదివేది? ఎలా చదివించేది? అని మీరు సాకులు

الَّذِينَ يَصْدِفُونَ عَنْ آيَاتِنَا سُوءَ الْعَذَابِ بِمَا كَانُوا يَصْدِفُونَ ﴿١٥٧﴾

కారుణ్యం వచ్చేసింది.[243] అయినప్పటికీ అల్లాహ్ ఆయతులను అసత్యాలని కొట్టిపారేసి, వాటినుంచి (ప్రజలను) ఆపే వాడికన్నా[244] పరమ దుర్మార్గుడు ఇంకెవ డుంటాడు? మేము త్వరలోనే మా ఆయ తుల నుండి ఆపేవారిని, వారి ఆపుదల కారణంగా ఘోరంగా శిక్షిస్తాము.

هَلْ يَنظُرُونَ إِلَّا أَن تَأْتِيَهُمُ الْمَلَائِكَةُ أَوْ يَأْتِيَ رَبُّكَ أَوْ يَأْتِيَ بَعْضُ آيَاتِ رَبِّكَ يَوْمَ يَأْتِي بَعْضُ آيَاتِ رَبِّكَ لَا يَنفَعُ نَفْسًا

**158** ఏమిటీ, తమ వద్దకు దైవదూతలు రావాలనీ, లేక నీ ప్రభువే స్వయంగా ప్రత్యక్షమవ్వాలనీ లేక నీ ప్రభువు వద్ద నుంచి ఏదైనా (గొప్ప) నిదర్శనం రావాలని వీళ్లు వేచి ఉన్నారా?[245] నీ ప్రభువు వద్ద

చెప్పకుండా ఉండటానికి మీరు మాట్లాడేభాష – అరబీ భాష – లోనే ఈ గ్రంథాన్ని అవతరింపజేశాము.

243. ఇక మీరు సాకులు చెప్పి, తప్పించుకునే అవకాశం ఎంతమాత్రం లేదు.

244. అంటే శుభాల సరోవరం, సంపూర్ణ మార్గదర్శకత్వం గల గ్రంథం వచ్చేసిన తరువాత కూడా సన్మార్గాన్ని (ఇస్లాంను) అవలంబించి, దైవకారుణ్యాన్ని పొందలేకపోయినవాడు, పైగా దీనిని ధిక్కరించి దీనిపట్ల వైముఖ్య ధోరణి కనబరచినవాడు ముమ్మాటికీ దుర్మార్గుడే. ఆయతులో **'యస్దిఫూన్'** అని అనబడింది. దీనికి ఒక అర్థం విముఖత. మరో అర్థం ఇతరులను కూడా సత్యం వైపుకు పోకుండా అడ్డుకోవటం.

245. దివ్య ఖుర్ఆన్ను అవతరింపజేయటం ద్వారానూ, ముహమ్మద్ (స)ను అంతిమ ప్రవక్తగా పంపటం ద్వారానూ మేము సందేశాన్ని అందజేసే ఏర్పాటును సంపూర్ణం గావించాము. ఇప్పటికీ వీళ్లు మార్గ విహీనతను విడనాడకపోతే ఎవరయినా చేసేదే ముందీ? దైవదూతలు వచ్చి ప్రాణం తీసినపుడు విశ్వసిద్దామనో, ప్రభువు దిగివచ్చి నప్పుడు – అంటే ప్రళయం సంభవించినపుడు విశ్వసిద్దామనో వీళ్లు వేచి ఉన్నారా? ప్రళయానికి ముందు దేవుడు ఉనికిలోకి తెచ్చే సూచనలను కళ్లారా చూసుకొనో లేక దేవుని ముందు హాజరుపరచబడినప్పుడో విశ్వసిద్దామని వీరు ఎదురు చూస్తున్నారా? ఒకవేళ చివరి ఘడియల్లో వారికి జ్ఞానోదయం అయినా, అది వారికి ఎలాంటి ప్రయోజనాన్నీ చేకూర్చదు. వాళ్లు పెద్ద సూచన కోసం నిరీక్షించి తమ దూరదృష్టిని ప్రదర్శిస్తున్నామని అనుకుంటున్నారేమో! ఇది వారి దూరదృష్టి కాదు, అవివేకానికి ప్రబల తార్కాణం. దేవుని నిదర్శనాలు, అద్భుతాలు కళ్లముందు కనిపిస్తున్నప్పుడు విశ్వసించటం ఏమాత్రం గొప్పతనం కాదు. కరడుగట్టిన అవిశ్వాసులు, పాపాత్ములు

يَّاۤ إِيمَانُهَا لَمْ تَكُنْ ءَامَنَتْ مِن قَبْلُ أَوْ كَسَبَتْ فِىٓ إِيمَانِهَا خَيْرًا ۗ قُلِ انتَظِرُوٓا۟ إِنَّا مُنتَظِرُونَ ﴿١٥٨﴾

నుంచి ఏదయినా గొప్ప సూచన వచ్చేసిన రోజున, ముందు నుంచీ విశ్వసించకుండా ఆ రోజునే విశ్వసించినవాని విశ్వాసం,[246] లేక విశ్వసించి కూడా ఏ సత్కార్యమూ[247] చేయనివాని విశ్వాసం అతనికి ఏ విధం గానూ ఉపయోగపడదు. కనుక "మీరూ నిరీక్షించండి, మేము కూడా నిరీక్షిస్తూ ఉంటాము"[248] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

إِنَّ ٱلَّذِينَ فَرَّقُوا۟ دِينَهُمْ وَكَانُوا۟ شِيَعًا لَّسْتَ مِنْهُمْ فِى شَىْءٍ ۚ إِنَّمَآ أَمْرُهُمْ إِلَى ٱللَّهِ ثُمَّ يُنَبِّئُهُم بِمَا كَانُوا۟ يَفْعَلُونَ ﴿١٥٩﴾

**159** ఎవరు తమ ధర్మాన్ని ముక్క చెక్కలుగా చేసి, వర్గాలుగా ముఠాలుగా విడిపోయారో[249] వాళ్ళతో నీకే సంబం ధమూ లేదు. వాళ్ళ వ్యవహారం దైవాధీ నమై ఉంది. తర్వాత వాళ్లు చేసిందేమిటో ఆయన వారికి తెలియజేస్తాడు.

కూడా అలాంటి పరిస్థితిలో పశ్చాత్తాపం చెందుతారు. కాని వారి పశ్చాత్తాపం స్వీకరించబడదు. సహీహ్ హదీసులో ఉంది : "(తూర్పున ఉదయించే) సూర్యుడు పడమటి దిక్కున ఉదయించనంతవరకూ ప్రళయం సంభవించదు. సూర్యుడు పడమటి దిశలో ఉదయించటం చూసి ప్రజలంతా (అల్లాహ్‌ను) విశ్వసిస్తారు" అని మహనీయ ముహమ్మద్ (స) తెలిపారు. తరువాత ఆయన (స) ఈ ఆయతును పారాయణం చేశారు : "ముందు నుంచీ విశ్వసించకుండా ఆ రోజున విశ్వసించేవాని విశ్వాసం అతనికేవిధంగానూ పనికి రాదు" (సహీహ్ బుఖారీ : తఫ్సీర్ అల్ అన్ఆమ్ సూరా).

246. అంటే దైవతిరస్కారి యొక్క 'విశ్వాసం' అతనికేవిధంగానూ ప్రయోజనం చేకూర్చదు.

247. దీనిభావం ఏమిటంటే పాపాత్ముడైన విశ్వాసి (మోమిన్) ఆ రోజు తన పాపాలపై సిగ్గుతో కుంచించుకుపోయినప్పటికీ ఆ ఘడియలో అది స్వీకారయోగ్యమవదు. ప్రాణం పోయేముందు చేసే దానధర్మాలుగానీ, పుణ్య కార్యాలుగానీ సాఫల్యానికి ఉపయోగపడ వని హదీసుల ద్వారా కూడా రూఢీ అవుతోంది.

248. అల్లాహ్‌ను విశ్వసించకుండా తలబిరుసుతనం చూపేవారికీ, విశ్వసించినా సత్కార్యాలు చేయకుండా అజాగ్రత్తగా ఉండేవారికీ ఇది ఒక హెచ్చరిక. దివ్య ఖుర్ఆన్‌లో ఈ విషయం ముహమ్మద్ సూరాలోని 18వ ఆయతులో, మోమిన్ సూరాలోని 85వ ఆయతులో కూడా వివరించబడింది.

249. భిన్న వర్గాలుగా చీలిపోయిన వారు యూదులు, క్రైస్తవులనీ కొందరు, ముష్రిక్కులని

مَنْ جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ عَشْرُ أَمْثَالِهَا ۖ وَمَنْ جَاءَ بِالسَّيِّئَةِ
فَلَا يُجْزَىٰ إِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦٠﴾

**160** సత్కార్యం చేసినవాని సత్కార్యానికి పదిరెట్లు లభిస్తాయి.[250] దుష్కార్యానికి ఒడిగట్టిన వాని దుష్కార్యానికి దానికి సరిపడా శిక్ష మాత్రమే విధించబడుతుంది.[251] వారికి ఎలాంటి అన్యాయం జరగదు.

قُلْ إِنَّنِي هَدَانِي رَبِّي إِلَىٰ صِرَاطٍ مُسْتَقِيمٍ دِينًا قِيَمًا مِلَّةَ
إِبْرَاهِيمَ حَنِيفًا ۚ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٦١﴾

**161** (ఓ ప్రవక్తా!) ఈ విధంగా చెప్పు : "నా ప్రభువు నాకు రుజుమార్గం చూపించాడు. అదొక స్థిరమైన ధర్మం. ఎలాంటి వక్రతా లేనిది, అల్లాహ్ వైపు ఏకాగ్రతతో మరలిన ఇబ్రాహీమ్ విధానం అది. ఆయన ముష్రిక్కులలోని వాడు కాడు."

కొందరూ అభిప్రాయపడ్డారు. ముష్రిక్కులలో కొందరు దేవీ దేవతల్ని, మరికొందరు దైవదూతలను, ఇంకొందరు నక్షత్రాలను, విగ్రహాలను పూజిస్తారు. అయితే ఈ ఆయతు భావం చాలా విస్తృతమయింది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) మార్గాన్ని విడనాడి ఇతర ధర్మాలను, ఇతరత్రా పద్ధతులను అవలంబించే వారందరికీ ఇది వర్తిస్తుంది. అరబీలో **'షియఅన్'** అని ఉంది. వర్గాలు, గ్రూపులు, ముఠాలు అని దీని అర్థం. ఒకప్పుడు ధర్మావలంబన విషయంలో ఒకే త్రాటిపై ఉండి, ఆ తరువాత తమ గురువుల, మత పెద్దల మాటలకు పెద్ద పీటవేసి, వారి పాదచిహ్నాలలో నడుస్తూ మూల ధర్మాన్ని వదిలిన వారందరికీ ఈ పదం వర్తిస్తుంది (ఫత్‌హుల్ ఖదీర్).

250. తనను విశ్వసించి, మంచిపనులు చేసే దాసుల పట్ల అల్లాహ్ చేసే దాక్షిణ్య వ్యవహారానికి, ఆయన ఔదార్యానికి ఇది ఒక నిదర్శనం. ఒక సత్కార్యానికి ఆయన పదింతల పుణ్యం ప్రసాదిస్తున్నాడు. ఇది ఆయన వొసగే కనీస పుణ్యఫలం. కొన్ని పుణ్యకార్యాలకు ఆయన ప్రసాదించే పుణ్యఫలం ఎన్నోరెట్లు ఉంటుందని, ఆయన లెక్క లేనంతగా వొసగుతాడని ఖుర్ఆన్ హదీసుల ద్వారా రూఢీ అవుతోంది. అది వేలాది రెట్లు కూడా కావచ్చు.

251. దాసుడు తప్పుచేసి, ఆ తప్పుపై, పశ్చాత్తాపం కూడా చెందకుండా ఉంటే లేదా అతని పుణ్యకార్యాలు అతని పాపాలను మరుగుపరచలేనంత తక్కువగా ఉంటే లేదా ఆ దాసుని దుష్కర్మలు క్షంతవ్యం కానంత తీవ్రంగా ఉంటే అట్టి పరిస్థితిలో అతన్ని శిక్షించటం అనివార్యం అవుతుంది. ఇది దైవసాంప్రదాయం. కాని దేవుడు అతను చేసిన ఒక్కొక్క పాపకార్యానికి దానికి సమానమైన శిక్ష మాత్రమే విధిస్తాడు గాని

قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿١٦٢﴾

**162** ఇంకా ఈ విధంగా ప్రకటించు : "నిస్సందేహంగా నా నమాజు, నా సకల ఆరాధనలు, నా జీవనం, నా మరణం – ఇవన్నీ సర్వ లోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే.

لَا شَرِيكَ لَهُ ۖ وَبِذَٰلِكَ أُمِرْتُ وَأَنَا أَوَّلُ الْمُسْلِمِينَ ﴿١٦٣﴾

**163** ఆయనకు భాగస్వాములెవరూ లేరు. దీనిగురించే నాకు ఆజ్ఞాపించబడింది. ఆజ్ఞాపాలన చేసే వారిలో నేను మొదటి వాణ్ణి ."[252]

అంతకుమించి శిక్షించడు. ఎందుకంటే దైవాగ్రహంపై దైవానుగ్రహం ఎల్లప్పుడూ పై చేయిగా ఉంటుంది.

252. "దీని గురించి మాత్రమే నాకు ఆజ్ఞాపించబడింది. ఆజ్ఞాపాలన చేసేవారిలో నేను తొలివాడను" అని దేవుడు తన అంతిమ ప్రవక్త (స) ద్వారా ప్రకటన గావించాడు. ఒకే అల్లాహ్‌ను ఆరాధించాలన్న దానికి (తౌహీదె ఉలూహియ్యత్‌కు) సంబంధించి దైవప్రవక్తలందరూ ఇచ్చిన సందేశం కూడా ఇదే.

వేరొకచోట దేవుడు ఇలా సెలవిచ్చాడు : "(ఓ ప్రవక్తా!) మేము నీకు పూర్వం ఎందరు ప్రవక్తలను పంపినా వారికి వహీ ద్వారా 'నేను తప్ప మరో దేవుడు లేడు. కాబట్టి మీరు నన్నే ఆరాధించండి' అనే విషయాన్ని మాత్రమే తెలియజేశాము" (అల్ అంబియా–25). హజ్రత్ నూహ్ అలైహిస్సలాం కూడా అదే అన్నారు: "నేను మాత్రం ముస్లిం అయి ఉండాలని నాకు ఆదేశించబడింది" (యూనుస్ – 72). అలాగే దేవుడు తన ప్రవక్త అయిన హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం నుద్దేశించి, "విధేయుడవు అయిపో" అని ఆజ్ఞాపించినంతనే "నేను సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు విధేయుణ్ణి అయిపోయాను" అని బదులిచ్చారు (అల్ బఖర – 131). అదేవిధంగా హజ్రత్ ఇబ్రాహీం, హజ్రత్ యాఖూబ్ (అలైహిస్సలాం)లు "మీరు ముస్లిములు (దైవవిధే యులు)గా తప్ప మరణించకండి" అని తమ సంతానానికి తాకీదు చేశారు. "ఓ అల్లాహ్! నేను ఇస్లాం ధర్మంపై ఉన్న స్థితిలోనే మరణమొసగు" అని దైవప్రవక్త హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) అల్లాహ్‌ను వేడుకున్నారు (యూసుఫ్ – 101). "ఒకవేళ మీరు ముసల్మానులే అయితే మీరు అల్లాహ్‌నే నమ్మండి" అని దైవప్రవక్త హజ్రత్ మూసా అలైహిస్సలాం తన జాతి వారికి ఉపదేశించారు (యూనుస్–84). "మేము ముస్లింలము అయ్యాము అన్న విషయానికి నీవే సాక్షివి" అని దైవప్రవక్త ఈసా (ఏసుక్రీస్తు) అనుచరులైన హవారీలు ప్రతిస్పందించారు. ఈ విధంగా

قُلْ أَغَيْرَ اللَّهِ أَبْغِي رَبًّا وَهُوَ رَبُّ كُلِّ شَيْءٍ ۚ وَلَا تَكْسِبُ كُلُّ نَفْسٍ
إِلَّا عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۚ ثُمَّ إِلَىٰ رَبِّكُم مَّرْجِعُكُمْ
فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿١٦٤﴾

**164** (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: "ఏమిటీ, నేను అల్లాహ్‌ను కాదని వేరొక ప్రభువును వెతుక్కోవాలా?! వాస్తవానికి ప్రతిదానికీ ప్రభువు ఆయనే.[253] ఎవరు చేసిన పనులకు వారే బాధ్యులు. బరువును మోసేవాడెవడూ ఇంకొకడి బరువును మోయడు.[254] ఆ తర్వాత మీరంతా మీ ప్రభువు వద్దకే పోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు ఏ ఏ విషయాలలో విభేదించుకున్నారో వాటి వాస్తవాలను తెలియ జేస్తాడు.[255]

وَهُوَ الَّذِي جَعَلَكُمْ خَلَائِفَ الْأَرْضِ وَرَفَعَ بَعْضَكُمْ فَوْقَ بَعْضٍ
دَرَجَاتٍ لِّيَبْلُوَكُمْ فِي مَا آتَاكُمْ ۗ إِنَّ رَبَّكَ سَرِيعُ الْعِقَابِ وَإِنَّهُ
لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٦٥﴾

**165** ఆయనే మిమ్మల్ని భూమండలంలో ఖలీఫాలుగా చేశాడు.[256] మీకు ప్రసాదించిన వాటిలో[257] మిమ్మల్ని పరీక్షించే నిమిత్తం కొందరికి మరికొందరిపై ఉన్నత స్థానాలను ప్రసాదించాడు. నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించటంలో వేగవంతుడు. అలాగే ఆయన అపారంగా క్షమించేవాడు, కరుణించేవాడు కూడాను.

---

దైవప్రవక్తలందరూ, వారి అనుయాయులు కూడా ఏకదైవారాధన (తౌహీదె ఉలూహియ్యత్)ను బోధించే ఇస్లాం ధర్మాన్నే అవలంబించారు. కాకపోతే ఆయా కాలాల, పరిస్థితుల దృష్ట్యా షరీయతు ఆదేశాలలో కొంత వైవిధ్యం ఉండేది. మౌలికంగా ప్రవక్తలందరూ ఉపదేశించిన ధర్మం ఒక్కటే. అదే ఇస్లాం.

253. ఇక్కడ 'ప్రభువు' అంటే భావం అల్లాహ్‌యే. బహుదైవారాధకులు, అవిశ్వాసులు తిరస్కరిస్తున్న నిజదైవం అన్నమాట! బహుదైవారాధకులు దేవుని పోషకత్వాన్ని, పర్యవేక్షణను ఒప్పుకునేవారు. అంతవరకూ చిక్కులేదు కాని వారు ఆయన దైవత్వంలో మాత్రం ఇంకొకరికి భాగస్వామ్యం కల్పించేవారు.

254. న్యాయం విషయంలో అల్లాహ్ సాటిలేని మేటి. ఆయన అందరి పట్లా న్యాయంగా వ్యవహరిస్తాడు. ఒకరి పాపభారం ఇంకొకరి నెత్తిమీద మోపటం జరగదు. ఎవరు చేసుకున్న పనులకు వారే బాధ్యులు.

255. ప్రవక్తలందరూ ఇచ్చిన సందేశం ఒక్కటే. అదే ఏకదైవారాధన. ఒకవేళ మీరు గనక ఈ 'దేవుని ఏకత్వం' (తౌహీద్) విషయంలో ఏకీభవించకుండా వాదులాడుకుంటే ఎవరయినా చేసేదేముందీ?! మీ పద్ధతిని మీరు పాటించండి. మా పనిని మేము చేస్తూపోతాము. తీర్పుదినాన సర్వోన్నతుడైన న్యాయాధిపతి సమక్షంలో మీకూ – మాకూ మధ్య న్యాయ నిర్ణయం చేయబడుతుంది.

256. అంటే మీకు అధికారాలు ఇచ్చాడు. లేదా ఒకరి తర్వాత ఇంకొకరిని వారసునిగా (ఖలీఫా)గా చేశాడు.

257. అంటే కలిమిలేములు, కష్టసుఖాలు, ఆరోగ్యం, అనారోగ్యం, విద్యా వివేకాలు, ప్రగతీ వికాసాలు – ఇత్యాదివన్నీ మనిషికి పరీక్షవంటివి. ఏ స్థితిలోనయినా మనిషి ధర్మమార్గంలో నడవాలన్నదే దేవుని అభిమతం.